
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

3-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 244, పేజీలు : 10+4 వెల : 6.50


రాజస్థాన్, కేరళ, గుజరాత్‌లో మహిళల ఆయుర్దాయం ఎక్కువ 5లో

కొంపముంచిన గూగుల్ మ్యాప్: ఇద్దరు డాక్టర్లు మృతి

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్



## 'కొవిడ్' వ్యాక్సిన్‌ల పరిశోధనలో విశిష్ట కృషి చేసిన హంగరీ, అమెరికా సైంటిస్టులకు ప్రపంచ పురస్కారం

## కాటలిన్ కరికో, డ్రూవెయిస్‌మన్‌కు నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 2:** వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌ను ఈ యేడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం -2023 వరించింది. న్యూక్లియోసైడ్ బేస్ మాడిఫికేషన్లలో వీరు చేసిన ఆవిష్కరణలు కొవిడ్-19ను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినందుకు గాను వీరికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రకటించారు. ఈ మేరకు స్వీడన్‌లోని స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం సోమవారం ప్రక టిం చింది. హంగేరికి చెందిన కాటలిన్ కరికో, అమెరికాకు చెంది ≫2



సోమవారం గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద మహాత్మునికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ

## మాజీ మంత్రి బండారు అరెస్టు

### ముఖ్యమంత్రిని దూషించిన కేసు

**అనకాపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని గుంటూరు పోలీసులు అరెస్టు చేసారు. గాంధీ జయంతి రోజున ఉదయం నుంచి విశాఖపట్నంలో గల పరవాడలో బండారు సత్యనారాయణమూర్తి ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సిఎం వైఎస్‌జగన్మోహనరెడ్డి, మంత్రి రోజాను అసభ్య పదజాలంతో దూషించారనే కేసులో గుంటూరు పోలీసులు బండారును అరెస్టు చేసి రెండు కేసులు నమోదు చేసారు. ఉదయం ఆయన ఇంటికి పోలీసులు చేరుకున్నారనే సమాచారం రాగానే టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని పోలీసులను నిలువరించారు. ఈక్రమంలో ఉదయం నుంచి ఉద్రిక్తలు నెలకొన్నాయి. అంతకుముందు మాజీ ≫2

# ప్రతి కార్మికునికి బీమా



## కార్మిక భద్రతా చర్యలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు

## ప్రమాదాల్లో మరణించిన వారికి రూ.50లక్షలు ఇచ్చేట్లుగా పారిశ్రామిక భద్రతా చట్టం: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు2 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు పూర్తి స్థాయి భద్రతను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కార్యచరణలోకి తీసుకుని వచ్చిన కార్మిక భద్రత చట్టం అమలు చేయని ఇండస్ట్రీస్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయించింది. అనేక సంస్కరణలతో అమలు చేస్తున్న సేఫ్టీ విధానాలను అనుసరించని పరిశ్రమలను సీజ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయాలను అమలు చేస్తోంది. ఇందుకు వీలుగా ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ప్రతి కార్మికునికి విధిగా బీమా సౌకర్యం కల్పించే దిశలో ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పరి శ్రమలో సేఫ్టీ మేథడ్స్‌ను అమలు చేస్తోంది. ఇప్పటికే అన్ని పరి శ్రమలో కచ్చితంగా కార్మిక భద్రతా చర్యలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత వ్ం కీలకాదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత వ్ యంత్రాంగం ఈ చర్యలను చేపట్టింది. ఏపీ సమాచార, ప్రజాసంబంధాల విభాగం నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి కార్మిక సంక్షేమంపై సీఎం జగన్ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. కార్మిక, పారిశ్రామిక విభాగాలకు చెందిన అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ సందర్భంలో ఆయన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణను కార్మిక శాఖ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను జిల్లా కలెక్టర్లు, కార్మిక శాఖలో ఉన్నతాధికారులు రాబట్టుకోవాలన్నారు. అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు. ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు. ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్ మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువ తకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్ప థంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలోఉంచుకుని రూపొందించాలన్నారు. ఇటీవల వివిధ పరిశ్రమల్లో చోటు చేసుకున్న ≫2



సోమవారం న్యూఢిల్లీలో నిరాహారదీక్షలో లోకేష్‌కు సంఘీభావం తెలిపిన ఎంపి రఘురామకృష్ణరాజు, పలువురు ప్రముఖులు

చంద్రబాబు అరెస్టుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో

# నిరసన దీక్షలు

## న్యూఢిల్లీలో 'సత్యమేవ జయతే' దీక్ష ప్రారంభించిన లోకేష్

## సంఘీభావం ప్రకటించిన ప్రముఖులు

## రాజమండ్రిలో భువనేశ్వరి, హైదరాబాద్‌లో బాలకృష్ణ సతీమణి

## వైఎస్సార్సీ ఎంపి రఘురామ కృష్ణంరాజు సంఘీభావం, దీక్షలో పాల్గొన్న ముఖ్యనేతలు

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు నిరాహార దీక్షలు నిర్వహించారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలోను, బాలకృష్ణ సతీమణి వసుంధర, ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి, చలసాని చాముండేశ్వరి, నారా రోహిత్ తల్లి ఇందిర, తారకరత్న సతీమణి అలేఖ్యరెడ్డి, కుమార్తె నిష్క, నందమూరి ≫2



రాజమహేంద్రవరంలో నిరసన దీక్షలో పాల్గొన్న నారా భువనేశ్వరి

# గాంధీ స్ఫూర్తితో కదులుతున్న 'జనసేన'



సోమవారం బందరులో మౌనదీక్షలో పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహార్

## ప్రభుత్వ అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

## బందరులో పవన్ కల్యాణ్ మౌనదీక్ష

**విజయవాడ, అక్టోబరు2, ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతి, సహనాలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చుననే మహాత్మగాంధీ స్ఫూర్తితోనే జనసేన ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకులు పవన్ కల్యాణ్ అన్నారు. తమ పార్టీ పోరాటం ఎప్పుడు వ్యక్తులపై కాదన్నారు. అరాచక విధానాలు, నిరంకుశ వ్యవస్థపై నేరుగా గాంధేయ మార్గంలో పోరాటం చేస్తున్నామన్నారు. వ్యక్తిగతంగా జగన్ అంటే నాకు ద్వేషం లేదు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై అవినీతిపై తాము యుద్ధం చేస్తున్నామన్నారు. జగనే సరిగ్గా ఉంటే, రాష్ట్రంలో అభివృద్ధి సజావుగా జరిగితే తాను రోడ్ల మీద వచ్చేవాడిని కానని స్పష్టం చేసారు. కృష్ణా జిల్లాలో పవన్ కల్యాణ్ వారాహి విజయయాత్ర కొనసాగుతుంది. రెండవ రోజు ఈ యాత్రలో భాగంగా మచిలీపట్టణం సువర్ణ కల్యాణ మండపంలో గాంధీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండుగంటల పాటు పవన్ మౌనదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ మచిలీపట్టణం జనసేన ఆధ్వర్యంలో జరుగుతున్న మహాత్ముని జయంతిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పోరాటాల, పౌరుషాల పురిటి గడ్డలో తనకు ఈ ఉత్సవాల్లో పాల్గొనే ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్ళీ బందరులో గాంధీజయంతిని జరుపుకుందామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ, అవినీతికి అడ్డుకట్ట వేయాలన్నారు. జగన్‌పై నాకెందుకు వ్యక్తిగత శత్రుత్వం ఉంటుందన్నారు. ఆయన అనుసరిస్తున్న విధానాలను నిలదీస్తున్నానన్నారు. రాజకీయాల్లో అభిప్రాయ బేదాలు ఉండటం సహజమన్నారు. జగన్ మాదిరిగా కేసులు పెట్టి, జైళ్ళకు పంపే ఆలోచన సరికాదన్నారు. జగన్ ఆలోచనా, పాలన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నా అన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని జగన్ ప్రభుత్వం చంపేసిందన్నారు.. రాజకీయాల్లో బురద పడుతుందని తెలుసునన్నారు. తాను వాటిని తట్టుకునే దిశలోనే ఆలోచన చేస్తానన్నారు. అటువంటి పరిస్థితులు ఇబ్బంది కలిగించినా, ముందుకు సాగుతానన్నారు. భారతీయ సనాతన ధర్మం చాలా గొప్పది, అన్ని ధర్మాలను, అన్ని మతాలను గుండెల్లో పెట్టుకుంది ఈ నెల అన్నారు. రఘుపతి రాఘవ రాజారామ్, ఈశ్వర్ అల్లా తేరేనామ్ అన్న జాతిపిత గీతంలో మన సంస్కృతి, నమ్మకం, మన ధర్మం స్పష్టంగా ఉన్నాయన్నారు. అన్ని ధర్మాలను కలిపేది సనాతన ధర్మం అన్నారు. శ్రీరాముని పాటను మహాత్మాగాంధీ మార్చి ఈశ్వర్ అల్లాతేరేనామ్ ≫2

## చంద్రబాబు అరెస్టుకు నిరసన

## హైదరాబాద్‌లో ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, గారపాటి శ్రీనివాస్, చలసాని చాముండేశ్వరి, నారా రోహిత్ తల్లి ఇందిర, తారకరత్న సతీమణి అలేఖ్యరెడ్డి, నందమూరి జయశ్రీ, సుధ, శిల్ప, దీక్షిత, రాహుల్, తారకరత్న కుమార్తె నిష్క తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో పాటు ఇతర ముఖ్యనేతలు, కార్యకర్తలు దీక్షకు కూర్చున్నారు. సాయంత్రం 5 గంటల వరకు టిడిపి నేతల దీక్ష కొనసాగనుంది. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్‌లో ≫2

# మహాత్ముని స్ఫూర్తితో పల్లెల సమగ్రాభివృద్ధి

## గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేస్తున్నాం, శాస్త్రీజీ ఆశించినరీతిలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నాం: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబర్2, ప్రభాతవార్త ప్రతినిధి :** జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో సమగ్ర గ్రామీణాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. గ్రామాల్లో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటులోకకి తీసుకుని వచ్చామన్నారు. పల్లెలో ప్రతి సౌకర్యం ఇప్పుడు అందుబాటులోకి వచ్చిందన్నారు. విద్యా, వైద్యరంగాల్లో పల్లెలుకు మంచి సదుపాయాలు కల్పించామన్నారు. ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులైనా శాంతియుతంగా, సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారని వ్యాఖ్యానించారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశమిచ్చారన్నారు. మాటలకన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాలనా న్నరు. జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్ యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యస్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. దేశ, జాతీయ ఆర్థిక పరిపుష్టికి వ్యవసాయరంగం దోహదం చేస్తుందన్నారు. ఆ వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే రైతు క్షేమంగా ఉండాలని దివంగత ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రి ఆశించారన్నారు, ఆయనను ఆదర్శంగా తీసుకుని వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయరంగంలో సంస్కరణలకు నాంది పలికాయన్నారు. ఆయన ఇచ్చిన నినాదం జైకిసాన్, జై జవాన్ చెవుల్లో మారుగాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తీసుకు వచ్చామని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గ్రామసచివాలయ వ్యవస్థ, గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ అనుప్యా పాలనా మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి అక్టోబర్ 2, గాంధీజయంతికి నాలుగేళ్ళు పూర్తయిందన్నారు. ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు. సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యాలయాల్లో. అర్జీలు అందించిన 72గంటల్లో పూర్తయ్యే 10 సేవలను మొదట ఈ సచివాలయాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సచివాలయాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన క్రమంలో అవినీతికి ఆస్కారం లేకుండా ఈ కార్యాలయాల ద్వారా సేవలు అందుతాయని విషయాన్ని అది .కారులు నిరూపిస్తున్నారు. ప్రతి గ్రామంలో, వార్డుల్లో జనభాను అనుసరించి సచివాలయాలను ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. గ్రామాల రూపే రేఖలు మారుతున్నాయన్నారు. గ్రామాలనుంచి కూడా వర్క్ ఫ్రంను నిర్వహించుకునే అవకాశం తీసుకుని వచ్చామన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యక్రమాల పర్యవేక్షకుడు, ఎంఎల్‌సి తలశిల రఘురామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

## మావోయిస్టు పార్టీకి నిధులు చేరవేస్తున్నారనే ఆరోపణలపై హక్కుల నేతల ఇళ్లలో తనిఖీలు

**హైదరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ, ఆ పార్టీ నేతలకు నిధుల చేరవేస్తున్నారనే ఆరోపణలపై తెలుగు రాష్ట్రాలలో పౌరహక్కుల సంఘాల నేతలు, న్యాయవాదులు, మహిళా సంఘాల నేతల ఇళ్లపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అధికారులు సోమవారం నాడు 60 చోట్ల సోదాలు నిర్వహించారు. సాయుధ పోలీసుల పహారా మధ్య ఈ తనిఖీలు జరగడం ఆయా ప్రాంతాలలో కలకలం రేపాయి. ఇంతకు ముందు ఎపిలో ఓ నర్సును మావోయిస్టు పార్టీలో బలవంతంగా చేర్పించారనే ఆరోపణలపై ఎన్ఐఎ అధికారులు ఏడాదిన్నర క్రితం పలుమార్లు ఎపి, తెలంగాణలో న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మావోయిస్టు పార్టీ మాజీ సభ్యుల ఇళ్లలో సోదాలు జరపడం తెలిసిందే. ఈ సందర్భంగా కొందరిని ఎన్ఐఎ అధికారులు అప్పట్లో అరెస్టు చేశారు. ఆ ఘటనలు మరువక ముందే సోమవారం హైదరాబాద్, వరంగల్, నెల్లూరు, తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, అనంతపురం, రాజమండ్రి సహా మరికొన్ని ప్రాంతాలలో ఉదయం ఆరుగంటల నుంచి ఎన్ఐఎ అధికారులు సోదాలు చేబట్టారు. హైదరాబాద్‌లో అమరుల బంధుమిత్రుల సంఘం నేత భవాని, న్యాయవాది సురేష్ ఇళ్లలో నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించారు. వరంగల్ లోని హంటర్ రోడ్డులో చైతన్య మహిళా మండలి సభ్యులు, అనిత, శాంతమ్మ ఇళ్లలో తనిఖీలు చేబట్టారు. ఈ సందర్భంగా సాయుధ ≫2

## తెలంగాణలో జనసేన

# 32 చోట్ల బరిలోకి!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణలోని 32 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే లక్ష్యంగా మహిళలు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు మహేందర్‌రెడ్డి తెలిపారు. పోటీ విషయమై ఐదురోజుల కిందట తమ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ≫2



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

>> న డ్రూ వెయిస్‌మన్.. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో కలిసి పరిశోధనలు చేశారు. ఈ క్రమంలోనే ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్లను కణాల్లోకి పంపినప్పుడు.. అవి ప్రతిచర్యను అడ్డుకోవడంతోపాటు, శరీరంలోని ప్రొటీన్ ఉత్పత్తిని పెంచుతాయని వీరు తమ పరిశోధనలో గుర్తించారు. దీనిపై 2005లో వీరు ఓ సిద్ధాంత పత్రాన్ని కూడా ప్రచురించారు. అప్పట్లో అది అంతగా గుర్తింపు పొందనప్పటికీ.. కొవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సిన్ల అభివృద్ధిలో వీరి పరిశోధనలు కీలక పాత్ర పోషించాయి. వీరి పరిశోధనల కారణంగానే 2020 చివరలో రెండు ఎంఆర్‌ఎన్‌ఎ వ్యాక్సిన్లకు వైరస్ వ్యాప్తిని నిరోధించడమేకాక.. కోట్లాది మంది ప్రాణాలను కాపాడగలిగాయి అని నోబెల్ బృందం వెల్లడించింది.

వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం వారంపాటు కొనసాగనుంది. మంగళవారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు. శుక్రవారం నాడు 2023 శాంతి బహుమతి, ఈ నెల 9న అర్థశాస్త్రంలో నోబెల్ పురస్కార గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

**పెరిగిన నగదు బహుమతి:** నోబెల్ పురస్కారాల గ్రహీతలకు ఇచ్చే నగదు బహుమతిని ఈ యేడాది కొంత పెంచారు. గతేడాది గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ల నగదు అందజేయగా.. ఈసారి దాన్ని 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లకు పెంచారు. స్వీడిష్ కరెన్సీ విలువ పడిపోతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ పురస్కారాలను ఏ యేడాది డిసెంబరు 10న గ్రహీతలకు అందజేయనున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరిట ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు.

# ప్రతి కార్మికునికి బీమా

>> పరిణామాలను అధ్యయనం చేసి ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని అమలుచేయని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది, ఆయా పరిశ్రమలను మూసివేయాల్సిన సందర్భాలో అక్కడ పనిచేసే కార్మికులకు ప్రత్యామ్నయం కల్పించే దిశలో ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించింది. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు. కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు. పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సివుందన్నారు. ప్రమాదాల నివారణ, కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగనోమ్హనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో, అదే దిశలో కార్మికుల సంక్షేమం, భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించాయమన్నారు. ప్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి, నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు, ఖనిజాలు, రసాయనాల నిల్వచేసి, తయారు చేసేవి, రక్షణ రంగానికి అవసరమైన పేలుడు పదార్ధాల నిల్వ, తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుందన్నారు.



సోమవారం లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా లోక్‌సభలోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, మల్లిఖార్జున ఖర్గే తదితరులు

# గాంధీ స్ఫూర్తితో కదులుతున్న 'జనసేన'

>> అని జాతిపిత పాడితే మొత్తం దేశం అంగీకరించిందన్నారు. కులాల కుంపట్లు పెట్టి బాగుపడాలనుకునే వారికి చరిత్ర గట్టి బుద్ది చెబుతుందన్నారు. బందరులోని ఆంధ్ర జాతీయ కళాశాల స్వరాజ్య నినాదాలు జోరందుకుంటున్న దశలో నిర్మించారన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు, నోరీ దత్తాత్రేయుడు, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి అనేకమంది జాతిరత్నాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ కళాశాల ప్రభావితులన్నారు. ఇప్పుడు శిధిలావస్థకకు చేరుకుంటున్న నేషనల్ కాలేజీని అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకు అందరి భాగస్వామ్య అవసరం అన్నారు. ప్రభుత్వం ఈ కళాశాలకు పూర్వ ప్రగతిని తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. బురద నుంచి కమలం ఎలా పూదుతుందో, ఏపీలో ఉన్న కలుషిత రాజకీయాల నుంచి నిస్వార్ధ రాజకీయాలకు చిహ్నంగా జనసేన అనే కమలం రావాలన్నారు. జనసేన ప్రజలకు స్వచ్ఛమైన రాజకీయాలతో ఉపశమనం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో హక్కుల కోసం ఉద్యమిస్తే అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఆ పరిస్థితి భవిష్యత్తులో ఉండదన్నారు. వచ్చే ఎన్నికలతో అరాచక శక్తులు అంతమవుతాయన్నారు. వచ్చే ఎన్నికల తరువాత రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వం ఉండదన్నారు. మనం అన్ని పరిస్థితులను ఎదుర్కొనే స్థితిలో స్థిరంగా ఉండాలన్నారు. ప్రజలు జనసేన చెప్పింది నమ్ముతున్నారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వ అవినీతిమయంగా మారిందన్నారు, మనం ఆయన పార్టీని సునాయాసంగా ఎదుర్కోగలమన్నారు. అయితే పకడ్బందిగా అడుగులు వేయాలన్నారు, పదేళ్ళగా మనం చేస్తున్న రాజకీయ పోరాటాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మన చిత్తశుద్దిని నమ్ముతున్నారన్నారు. అధికారం ముఖ్యంగా మనం ఉద్యమించడం లేదు. ప్రజలు అధికార పార్టీ ట్రిక్కులకు, జిమిక్కులకు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు మన వాదన వింటున్నారు. తొలి విడుత వారాహి యాత్ర సార్వత్రిక ఎన్నికల్లో గట్టి ముద్రవేస్తుందన్నారు. వారాహి యాత్ర కోసం పడిన కష్టం వృథా కాదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అదికార పార్టీ గట్టి ప్రతిఘటనను ఇస్తుందన్నారు.

మనంఎంత బలంగా ముందుకెళ్ళే, రాష్ట్రానికి అంతమేలు జరుగుతుందన్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహార్, జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ. మచిలీపట్టణం నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండిరామకృష్ణ ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండుగంటల పాటు మౌనదీక్ష అనంతరం వారాహి విజయయాత్రను తిరిగి పవన్ కల్యాణ్ కొనసాగించారు. ఆయన నాలుగవ విడుత రెండవ రోజు వారాహి విజయయాత్రకు మంచి స్పందన లభించింది. పలు కూడళ్ళ గ్రామాలో జనసేన, టీడీపీ కార్యకర్తలు ఆయనకు భారీ నీరాజనాలు పలికారు, వీరమహిళలు ఆయనకు హారతులు పట్టారు. ఆయా సభలో ఆయన వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అడ్రసు గల్లంతవుతుందన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. వివిధ ప్రజాసంఘాలు, నిరుద్యోగ ఉపాధ్యాయుల నుంచి ఆయన వినతి పత్రాలు స్వీకరించారు.



సోమవారం హైదరాబాద్‌లో నిరసన దీక్షలో పాల్గొన్న ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

# మాజీ మంత్రి బండారు అరెస్టు

>> మంత్రి బండారుకు 41ఎ, 42బి కింద పోలీసులు నోటీసులు అందచేసారు. సత్యనారాయణమూర్తి తన ఇంటి తలుపులు తెరవలేదు. టిడిపి నేతలు వాగ్వాదానికి దిగడంతో తమకు ఇష్టం వచ్చిన రీతిలో వారిని చెదరగొట్టారు. చివరకు ఇంటి తలుపులు బద్దలుకొట్టి నోటీసులు అందచేసారు. 41ఎ, 41బి సెక్షన్ల కింద నోటీసులు అందచేసినట్టు పోలీసులు వెల్లడించారు.

**బండారుకు నారా లోకేష్ ఫోన్:** ఉద్రిక్తల వేళ బండారు సత్యనారాయణమూర్తికి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్ ఢిల్లీ నుంచి ఫోన్‌చేసారు. ధైర్యంగా ఉండాలని, పోరాటాన్ని కొనసాగించాలని లోకేశ్ ఆయనకు చెప్పారు. అక్రమ కేసులు పెట్టే పోలీసులు భవిష్యత్లో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని లోకేశ్ హెచ్చరించారు. వైఎస్‌ఆర్‌సిపి తొత్తుల్లా వ్యవహరించే ప్రతి అధికారి వివరాలు నమోదు చేయాలని బండారుసత్యనారాయణమూర్తికి లోకేష్ సూచించారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

>> పోలీసులు వారి ఇళ్ల బయట పహారా కాయగా పరిసర ప్రాంతాలలో ఎవరినీ రానివ్వలేదు. ఇదే సమయంలో ఎన్ఐఎ అధికారులు సోదాల సమయంలో కొన్ని పత్రాలతో పాటు మావోయిస్టు పార్టీకి సంబంధించిన సాహిత్యం, ఇంకొన్ని పత్రాలను జప్తు చేశారు. ఎపిలోని నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్‌పేటలో హక్కుల సంఘం నాయకుడు ఎల్లంకి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజారావు, తిరుపతిలోని క్రాంతి చైతన్య అనే హక్కుల సంఘం నాయకుడు ఇళ్లలో ఎన్ఐఎ అధికారులు తనిఖీలు చేబట్టారు. తిరుపతిలోని చిల్లకూరు మండలంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఇంట్లో కూడా సోదాలు జరిగాయి. గతంలో బాంబు పేలుళ్ల కేసులో బాలయ్య కుమార్తె పద్మ, అల్లుడు శేఖర్ నిందిలుగా వున్నారు. దీంతో పాటు ప్రకాశం జిల్లా చీమకుర్తిలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు దుడ్డు వెంకట్రావు, సంత మాగులూరులో ఒరు శ్రీనివాసరావు, రాజమహేం ద్రవరంలో బొమ్మేరులో పౌరహక్కుల సంఘం నేత నాజర్, హార్లిక్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి కోనాల లాజర్, శ్రీకాకుళం పట్టణంలో ప్రభుత్వ ఉపాధ్యా యుడు మిస్కా కృష్ణయ్య ఇంట్లోనూ సోదాలు జరిగాయి. దీంతో పాటు అనంతపురంలో ఉపాధ్యాయుడు శ్రీరాములు ఇంట్లోనూ ఎన్ఐఎ అధికారులు తనిఖీలు చేబట్టా రు. గుంటూరు జిల్లా కొండపాటూరులో తమలపాకుల సుబ్బారావు ఇంట్లోనూ సోదాలు జరిగాయి. సోదాల సందర్భంగా ఎన్ఐఎ అధికారులు న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మహిళాసంఘాల నేతల ఇళ్లలో కొన్ని పత్రాలను జప్తు చేశారు. కొందరి వాంగ్మూలం తీసుకున్నట్లు సమాచారం. వీరంతా మావోయిస్టు పార్టీకి అనేక మార్గాలలో నిధులు చేరవేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులకు పత్రాలు లభించాయని తెలిసింది. దీనిపై విస్తృతంగా విచారించిన తరువాత ఈ తనిఖీలు చేబట్టినట్లు సమాచారం. కాగా ఈ తనఖీల తరువాత మరోదఫా సోదాలు వుండే వీలుందని తెలుస్తోంది. రెండవ దఫా తనిఖీల తరువాత కొందరిని అరెస్టుచేసే వీలుందని వార్తలు వినవస్తున్నాయి.

# తెలంగాణలో జనసేన 32 చోట్ల బరిలోకి!

>> నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి తొమ్మిదేళ్లలో జనసేన పార్టీ తెలంగాణలో అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోందని మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ప్రకటించి జనసేన పార్టీ తమ బలాన్ని చాటుకుందని తెలిపారు. యితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ ఇటీవలే ప్రకటించారు. అయితే తెలంగాణలో మాత్రం ఒంటిరిగానే పోటీ చేస్తామని పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. మూడు నెలల ముందు నుంచే 32 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించి పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న స్థానాలు. జిహెచ్‌ఎంసీ పరిధిలోని మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, సనత్‌నగర్, ఉప్పల్ నియోజకవర్గాలతో పాటు నాగర్‌కర్నూల్, వైరా, ఖమ్మం, మునుగోడు, కొత్తగూడెం, అశ్వారావుపేట, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, హుస్నాబాద్, వరంగల్ ఈస్ట్, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లెందు, మధిర నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయనున్నట్లు మహేందర్‌రెడ్డి ప్రకటించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులను త్వరలోనే ఖరారు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి మార్పులంటే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచిస్తారని తెలిపారు. త్వరలోనే తెలంగాణలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆ యాత్ర కృష్ణా జిల్లా అవనిగడ్డలో జరుగుతోంది.

## చంద్రబాబు అరెస్టుకు నిరసన

>> నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని దీక్ష చేపట్టారు. ఆమెతో పాటు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబుపై పెట్టిన ఆక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలు డిమాండ్ చేశారు.' సైకో పోవాలి... సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేశారు.

## నాబార్డు రుణాల్లో 7వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఏ మేరకు రైతులకు బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయో అనే వివరాలను నాబార్డు గణాంకాలు వెల్లడించాయి. ఈ రుణాల్లో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం కాగా, తెలంగాణ 7వ స్థానంలో ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
చవితి ఉ.6.12, కృత్తిక సా.6.03,
వ.ఉ.6.13-7.48, దు.ఉ.8.21-9.09,
2) రా.10.44-11.32
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. ప్రయాణాలు సానుకూల పడతాయి.

**వృషభం:** మీ వ్యూహాలు ఫలిస్తాయి. ఎవరినీ లెక్క చేయకుండా మొండి వైఖరిని అవలంభిస్తారు.

**మిథునం:** గృహావసర ఖర్చులు అధికంగా ఉంటాయి. మీకు దక్కిన అధికారపత్రం ద్వారా లాభపడతారు.

**కర్కాటకం:** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**సింహం:** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. విదేశీ అవకాశాలు కలిసి వస్తాయి.

**కన్య:** మీ పై వచ్చిన నిందల బరువును దించుకోగలుగుతారు. ధనాదాయ మార్గాలు కలిసివస్తాయి.

**తుల:** సంఘంలో మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

**వృశ్చికం:** మనస్సును కదిల్చి వేసే విధంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమను కలిగి ఉంటారు. వస్తులాభం.

**మకరం:** పెద్దగా అనుభవం లేని అంశాలపట్ల ఈ రోజు దృష్టిని సారిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం:** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మీనం:** సర్వసాధారణమైన విషయాలకు భావోద్వేగం కలిగి ఉంటారు. పొదుపు అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు అరెస్టుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరసన దీక్షలు

>> జయశ్రీ, సుధ శిల్ప, పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు నిరాహార దీక్ష చేపట్టారు. తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు. న్యూఢిల్లీలోని లోథి రోడ్డులో ఏర్పాటుచేసిన శిబిరం వద్ద సోమవారం ఉదయం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన లోకేష్' సత్యమేవ జయతే' పేరుతో దీక్ష ప్రారంభించారు.. ఎపి నుంచి తరలివచ్చి నాయకులు, కార్యకర్తలు సేవ్ డెమొక్రసీ, సేవ్‌ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలతోహోరెత్తించారు. లోకేష్ చేపట్టిన దీక్షకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మేధావుల సంఘం నాయకుడు చలసాని శ్రీనివాస్, పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సిపి నాయకుడు డివై దాస్, వివిధ రంగాల ప్రముఖులు సంఘీభావం తెలిపారు.. ఢిల్లీలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, మహిళలు, యువత పెద్దఎత్తున నిరశన దీక్షలో పాల్గొనానరు.. హిందూ, ముస్లీం, సంఘాల పెద్దలు, ఢిల్లీ తెలుగు పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దీక్షా శిబిరంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి సంఘీభావం తెలిపార. లోకేష్‌కు మద్దతుగా దీక్షలో ఎంపిలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్‌నాయుడు, రఘురామకృష్ణరాజు, మాజీఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు, మాజీ మంత్రి కొండ్రు మురళీ, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పార్టీ ముఖ్యనేతలు దామచర్ల సత్య, ముళ్లపూడి బాపిరాజు, దూండీ రాజేష్, భూమా జగత్ విఖ్యాతరెడ్డి, కురుబ సవిత, బ్రహ్మం చౌదరి, మన్నె శివనాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఎంపి రఘురామకృష్ణంరాజు లోకేష్ నిరాహారదీక్షకు మద్దతు పలికారు. న్యూఢిల్లీలో నిరాహారదీక్షను విరమించిన తరువాత నారాలోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపినందుకు చంద్రబాబునాయుడిని అన్యాయంగా జగన్‌మోహన్‌రెడ్డి అరెస్ట్ చేసి జైలుకు పంపించారని అన్నారు. ఎపిలో సైకోలా వ్యహరిస్తున్న జగన్ ఫ్యాక్షన్ పాలన సాగిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాసి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవతంలో ఏ తప్పుచేయని చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి 23 రోజులుగా జైలులో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఎమర్జెన్సీని తలపిస్తున్నాయని, జగన్ ప్రభుత్వ అరాచకపాలనకు నిరసనగా దీక్ష చేపట్టినట్టు తెలిపారు.

చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తే ఎపీకి పెట్టుబడులు వచ్చాయని. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమలు తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమీ లేని కేసులో చంద్రబాబుపై దొంగకేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. అరెస్ట్ నిరసనగా మోతమోగిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ సానుభూతిపరులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ భువనేశ్వరి ఇచ్చిన పిలుపుమేరకు దీక్షలు చేశామని, దీనికి రెండు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల్లో దీక్షా శిబిరాలు విజయవంతంగా జరిగాయని అన్నారు. తనపై మూడు కేసులు నమోదు చేశారని, కొందరు వైసీపీ మంత్రులు తనను జైలుకు పంపిస్తామని చెబుతున్నారని చెప్పారు. ఎన్ని కేసులు పెట్టినా తగేది లేదని, పోరాటం సాగిస్తామని ఆయన అన్నారు.



సోమవారం మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలవద్ద పూలు చల్లి నివాళులర్పిస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



సోమవారం అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంలో సేవలో భాగంగా పాత్రలను శుభ్రపరుస్తున్న రాహుల్

## స్వర్ణదేవాలయంలో పాత్రలను శుభ్రం చేసిన రాహుల్‌గాంధీ

**అమృత్‌సర్, అక్టోబర్ 2:** సిక్కుల పవిత్ర క్షేత్రమైన పంజాబ్ అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అక్కడ అకల్ టక్త్‌ను సందర్శించారు. అనంతరం సేవలో పాల్గొని భక్తులు ఉపయోగించిన గిన్నెలను శుభ్రం చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



సోమవారం 'సత్యమేవ జయతే' దీక్షలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టిడిపి నేతలు

# అల్లూరి జిల్లాలో దారుణం

## కసాయిగా మారిన సవతి తల్లి

## రెండేళ్ల బాలికను కర్కశంగా గొంతు నులిమి హతమార్చిన వైనం

## సరియాపల్లి గ్రామంలో అమానవీయ ఘటన

## నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన ఎస్ఐ కె.రవీంద్ర

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అల్లూరి సీతా రామరాజు జిల్లాలో దారుణం జరిగింది. రెండేళ్ల చిన్నారిని సవతి తల్లి అతి కిరాతకంగా చంపిన ఘటన ముంచంగిపుట్టు మండలం, బంగారుమెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై కె. రవీంద్ర వెల్లడించిన కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామానికి చెందిన వంతల భాస్కరరావు పెదబయలు మండలం అరడకోట పంచాయితీ నిమ్మగుంట గ్రామానికి చెందిన పాంగి శాంతితో 2011 సంలో వివాహం అయ్యిందని, వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె అను ఇద్దరు సంతానంతో వంతల భాస్కరరావు తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా పాప జన్మించి మూడునెలల తర్వాత మొదటి భార్య అయిన పాంగి శాంతి అనారోగ్యంతో మృతి చెందిందని, అయితే కొంత కాలం పాటు మృతురాలి ఇద్దరు పిల్లలను భాస్కర్‌రావు తల్లి చూసుకుంటూ ఉండేదని, ఈ తరుణంలో 2021లో పెదబయలు మండలం కుడుముసార పంచాయితీ కరకపల్లి గ్రామానికి చెందిన నిమ్మలమ్మను భాస్కరరావు రెండవ వివాహం చేసుకున్నాడని, ఆమెకు ఒక పాప జన్మించిందని,అయితే మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూసుకునేది కాదని, నిత్యం మొదటి భార్య పిల్లలను కొట్టడం తిట్టడం చూస్తూ ఉండేదని,భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే ఈ విషయమై తాను తన తల్లి పలుమార్లు నిమ్మలమ్మను మందలించే వాళ్లమని అయినా పట్టించుకోకుండా మొదటి భార్య పిల్లలు నాకు వద్దని ఎలగైనా వదిలించుకుందామని నిత్యం తనతో గొడవ పడుతూ ఉండేదని, తాను తాపీ పనులకు ప్రతి రోజు ఉదయం వెళ్లి సాయంత్రం వస్తూ ఉండేవాడని, తన మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూడకపోవడంతో తన కుమారుడిని అరడకోట పంచాయితీ పందిగుంట ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించానని, రెండేళ్ల వయసున్న కుమార్తె హార్షిణిని పాఠశాలకు పంపడం వీలుకానందున తన తల్లి దగ్గరే ఉంచాలని, అయితే రెండవ భార్య అయిన నిమ్మలమ్మ తన తల్లితో మొదటి భార్య పిల్లల విషయమై తరచూ గొడవలు పడుతూ ఉండేదని, ఇదిలా ఉండగా ఆదివారం నాడు తనకు కూలి పని ఏమీ లేకపోవడంతో మధ్యాహ్నం 2 గం. ల సమయంలో సోలగంపుట్ గ్రామంలో జరిగే వాలీబాల్ ఆటను చూసేందుకు వెళ్లానని, తిరిగి సాయంత్రం మూడు గం.కు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో రెండవ భార్య అయిన నిమ్మలమ్మ గాని, నా కుమార్తె హార్షిని గాని ఎవరూ లేకపోవడంతో ఇంటి చుట్టూ ప్రక్కల వారిని అడగగా నాభార్య నిమ్మలమ్మ నా కుమార్తె అయిన హార్షిణిని తీసుకుని కొండపైకి వెళ్లినట్లు చుట్టు ప్రక్కల వారు చెప్పగా నేను అంతా వెతికినా ఎక్కడా కనిపించకపోవడంతో తర్వాత పొలానికి వెళ్లి చూడగా నా భార్య నిమ్మలమ్మ తన చిన్న కుమార్తెతో ఉన్నదని, నిమ్మలమ్మను పిలిచి హార్షిణి ఎక్కడ అని ప్రశ్నించగా తనకు ఏమీ తెలియదని చెప్పడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి గట్టిగా మందలించడంతో హార్షిణిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్దేశ్యంతో హార్షిణిని చంపాలనే నిశ్చయించుకున్నానని, గ్రామ సమీప కొండ వద్దకు తీసుకుని వెళ్లి హత్య చేయాలని ఉద్దేశ్యంతో పీకను గట్టిగా చేతులతో పిచికి చంపి వేసి చివరిగా ఒక రాయిని పీక మీద పెట్టి కాలుతో తొక్కి చంపేశానని, తర్వాత చనిపోయిందని నిర్ధారించుకుని తిరిగి వచ్చేశానని, నిందితురాలు నిమ్మలమ్మ తన కుటుంబ సభ్యుల దగ్గర అంగీకరించడంతో తామంత కలిసి కొండ వద్దకు వెళ్లి చూడగా తన కుమార్తె హార్షిణి విగతజీవిగా పడి ఉందని, తన మొదటి భార్యకు చెందిన ఇద్దరు పిల్లలు తనకు పట్టనందుకున వారిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్దేశ్యంతో హార్షిణి హతమార్చిందని, తన కుమార్తెను చంపిన నిమ్మలమ్మపై కఠిన చర్యలు తీసుకోవాలని భర్త భాస్కరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితురాలను అదుపులోకి తీసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నామని, అదే విధంగా బాలిక మృతదేహాన్ని పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని తండ్రి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ముంచంగిపుట్టు ఎస్సై కె.రవీంద్ర తెలిపారు.



## పద్మనాభం ఘటనపై తీవ్రంగా స్పందించిన సిపి రవిశంకర్

### ఎస్ఐ మల్లేశ్వరావుతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

### అధికార దుర్వినియోగానికి పాల్పడితే చర్యలంటూ హెచ్చరికలు

**విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త:** విశాఖలోని పద్మనాభం పోలీసుల ఘటనపై పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తీవ్రంగా స్పందించారు. ఒక దొంగ తనం కేసులో ముద్దాయిని ఈనెల ఒకటవ తేదీన స్టేషన్‌కు పిలిచి విచారణ పేరుతో ముద్దాయి కాలు విరగొట్టారని ప్రాథమిక విచారణలో తేలడంతో సదరు ఇద్దరు స్టేషన్ కానిస్టేబుళ్లతో పాటు ఎస్ఐ ఆర్.మల్లేశ్వరరావు,కానిస్టేబుల్స్ కె.శ్రీనివాసరావు, కె.సతీష్‌లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేశారు. పోలీసు శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకంగా తమ విధులు నిర్వర్తించాలని, విధులతో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, విధులలో అలసత్వం ప్రదర్శించినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ, ఎట్టి పరిస్థితులలోనూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

## కానిస్టేబుల్ నరేంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది: ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి



నరేంద్ర(ఫైల్)

**ఎ కొండూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:** పోలీస్ శాఖ విధి నిర్వహణలో నీతి నిజాయితీగా అంకి తభావంతో పనిచేస్తున్న ఏలూరు జిల్లా ఆగిరిపల్లి పోలీస్ కానిస్టేబుల్ గంధం నరేంద్ర-30పై వినాయక నిమజ్జనం ఊరేగింపులో కొందరు సంఘ విద్రోహులు దాడిచేసి హత్యకు పాల్పడడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణనిధి సోమవారం పోలిశెట్టిపాడులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నరేంద్ర ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి కష్టపడి డిగ్రీవరకు చదువుకొని సుమారు 5 సంవత్సరాల క్రితం పోలీస్ శాఖ ఉద్యోగంలో చేరి గంపలగూడెం స్టేషన్ అనంతరం ఆగిరిపల్లి స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కానిస్టేబుల్ నరేంద్రపై వినాయక నిమజ్జనం ఊరేగింపులో కొందరు దాడి చేయడం తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను మెరుగైన వైద్య సౌకర్యం కోసం హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చిన్నవయస్సులో మృతి చెందడం చాలా బాధాకరమని ఈ దాడిలో మృతి చెందిన కానిస్టేబుల్ నరేంద్ర భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే రక్షణనిధితో పాటు విజయవాడ డిసిపి వేజెండ్ల అనిత, తిరువూరు మైలవరం సిఐలు ఆర్ బీమరాజు మోహన్‌రెడ్డి పోలీస్ సిబ్బంది సందర్శించి ఘనంగా నివాళులర్పించి మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి పోలీసు వందనాలు సమర్పించి, ప్రభుత్వ లాంచనాలతో పోలిశెట్టిపాడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వం నుండి పోలీస్ శాఖ నుండి మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించేవిధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే రక్షణనిధి బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. నరేంద్ర భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా జోహార్లర్పించారు. కానిస్టేబుల్‌కు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ అంత్యక్రియల్లో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), టి.వెంకటేశ్వరరెడ్డి, వాసం రామకృష్ణ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



తమిళనాడు ముఖ్యమంత్రిచే సన్మానం పొందుతున్న షార్ డైరెక్టర్

## షార్ డైరెక్టర్ రాజరాజన్‌కు స్టాలిన్ సత్కారం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌ను సోమవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సత్కరించారు. పలువురు అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల సమక్షంలో రాజరాజన్‌కు ఈ సత్కారం లభించింది. ఇటీవల చంద్రయాన్-3 విజయంతో పాటు ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు సర్వత్రా అభినందనలు అందుతున్నాయి. ఇందులో భాగంగా చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంకె స్టాలిన్ పలువురిని సత్కరించారు. వారిలో రాజరాజన్ కూడా ఉన్నారు. మరో రెండురోజుల్లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో షార్ తమిళనాడులోనూ ఈ కార్యక్రమాల ఏర్పాట్లు నిర్వహిస్తోంది.

## భువనేశ్వరి బస్సుయాత్ర కాదు... హెలికాప్టర్ యాత్ర చేయవచ్చు

### దీక్షకు అర్హత ఉందో లేదో చూసుకోవాలి

### టిడిపి దీక్షలపై స్పీకర్ తమ్మినేని విమర్శలు



**తిరుపతి, అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కాదు...ఎవరైనా దీక్ష చేయవచ్చు. అయితే దీక్ష చేసే ముందుఅర్హత ఉందో లేదో చూసుకోవాలని, తప్పుచేసి జైల్లో ఉన్న వ్యక్తి దీక్ష చేస్తే జనం నమ్మేపరిస్థితిలో లేరని రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారామ్ అన్నారు. ప్రజలకన్నీ తెలుసని, సమయం వచ్చినపుడు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తారని అన్నారు. తప్పుచేసి మోసం చేయాలని చూసే పరిస్థితి లేదు. తప్పుచేసిన వారికి శిక్ష తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. భువనేశ్వరి బస్సుయాత్ర కాదు హెలికాప్టర్ యాత్ర చేసుకోవచ్చని అది వారిష్టమని వ్యంగ్యాంస్త్రాలు సంధించారు. పవన్‌కల్యాణ్ మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. జనం జగన్‌తో ఉన్నారని, ఆరునెలలు ఆగితే పవన్‌కు,చంద్రబాబుకు ఊహించని తీర్పునిస్తారని తమ్మినేని అన్నారు. సోమవారం తిరుపతి సమీపంలోని శిల్పారామంలో జరిగిన ఓ కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని టిడిపిపై వ్యాఖ్యలు చేశారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 14న 'అంకురార్పణ'

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువురూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో రెండవసారి జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 14వతేదీ రాత్రి అంకురార్పణ జరగనుంది. ఆ రోజు సాయంత్రం నిత్యకైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుంచి వెలుపలకు వచ్చి నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం,బీజావాహనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధద్రవ్యాలను నాటుతారు. మొలక లొచ్చేవరకు నీరుపోస్తారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.



సోమవారం వైఎస్సార్సీ కేంద్రకార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి అంబటి, తదితరులు, మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన పార్టీ నేత శిద్ధా రాఘవరావు తదితరులు

## మహాత్మా గాంధీ మార్గం ఆచరణీయం

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ చూపిన మార్గం ఆచరణీయమని, మాజీ మంత్రి వైకాపా నేత శిద్ధా రాఘవరావు అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. మంత్రులు పార్టీ పెద్దలు పాల్గొన్న ఈ వేడుకల్లో శిద్ధారాఘవరావు పాల్గొని మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించారు.. మహాత్ముడి జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలోమనందరం ప్రయాణించాలని పేర్కొన్నారు.

## అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటిన మహాత్ముడు: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### రాజ్‌భవన్‌లో ఘనంగా గాంధీజీ, శాస్త్రీజీ జయంతి

### నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, ఆవరణలో మొక్కలు నాటిన గవర్నర్

**విజయవాడ, అక్టోబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి :** అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అహింసా దినోత్సవం గా జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి దివంగత ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి 119వ జయంతి వేడుకలు రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జాతిపిత గాంధీ.దివంగత ప్రధాని లాల్ బహుద్దూర్ శా స్త్రిల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పోరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకురాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాది మంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు.గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు. మరోవైపు లాల్ బహుదూర్ శాస్త్రిజయంతిని ఈ రోజు కూడా జరుపుకుంటున్నామని, 'జైజవాన్ జై కిసాన్' అన్న శాస్త్రీజీ నినాదం మనందరి మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి సామాన్యులతో అత్యంత సన్నిహితంగా మెలిగిన నేపథ్యంలో ప్రజా జీవితం దేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. లాల్‌బహుదూర్ శాస్త్రి బలమైన నాయకునిగా దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నప్పటికి వినయంతో, మృదువుగా మాట్లాడేవారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్ కుమార్ సింఘాల్, తదితరులు పాల్గొన్నారు.




సోమవారం మహాత్మాగాంధీ,లాల్ బహుద్దూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ఫ్లాప్: మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల పొత్తు అనైతికమని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.చంద్రబాబుతో కలిస్తే జన ఆదరణ ఉండదనే విషయం పవన్ గుర్తించాలన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏపీలో చంద్రబాబు పక్కా అనైతికకు నిదర్శనమన్నారు. ఆయన తరువాత అంతటి అనైతిక వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు.పవన్ కృష్ణాజిల్లాలో వారాహి యాత్ర ఫ్లాప్ అయిందన్నారు.యాత్ర ఫ్లాప్ కావడంతో ఇప్పుడు పవన్‌కు తన పరిస్తితి అర్థమై ఉం టుందన్నారు.కొండ నాలికకు మందేస్తే, ఉన్న నాలిక ఊడిందన్న చందాన వారాహి యాత్ర తయారైందన్నారు.చంద్రబాబుతో కలిసి వస్తున్నానని చెప్పగానే వారాహి-4 యాత్ర ఫ్లాప్ అయిందన్నారు.కాపులు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లి పవన్ సభలు పెడుతున్నారన్నారు.ఇదంతా చంద్రబాబు జిమ్మిక్కుఅన్నారు.పవన్ సభలకు వెళ్లండి అని లోకేశ్ ట్వీట్ చేసారన్నారు. సాయంత్రం ఆరుగంటలైనా జనం పవన్ సభకు రాలేదన్నారు.చంద్రబాబుతో పొత్తును ప్రజలు ఛీకొట్టారన్నారు.బీజేపీతో ఉన్నానంటారు,టీడీపీతో వెళ్తున్నానంటారు బీజేపీతో పొత్తుతో ఉంటూనే టీడీపీతో కలిసేందుకు సిగ్గులేదా? అని పవన్ అంబటిని ప్రశ్నించారు. పవన్ ఎంచెబుతారో అని ప్రజలంతా ఎదురు చూసారన్నారు. జైలుకెళ్ళి చంద్రబాబును పరామర్శించి పొత్తు పెట్టుకున్నారు. చంద్రబాబుతో పొత్తు ప్రకటన తరువాత పవన్ బాడీ లాంగ్వేజ్ మారి పోయిందన్నారు. రాజకీయాలకు పనికి రాని వ్యక్తి అన్నారు.

## ఎపిలో సిఐడి యంత్రాంగం జగన్ వ్యక్తిగత సైన్యం(జెపిఎస్)గా మారిపోయింది: సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఐడీ యంత్రాంగం జగన్ వ్యక్తిగత సైన్యం(జెపీఎస్)గా మారిపోయిందని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ వ్యాఖ్యానించారు.చంద్రబాబు జైలు రిమాండ్ అనంతరం ఆందోళన చేస్తున్నవారిపై అక్రమంగా కేసులు పెట్టి,అరెస్ట్‌లు చేస్తున్నారని టీడీపీ,ఇతర విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇందుకు నిరసిస్తూ టీడీపీ.జనసేన కార్య కర్తలు నిర్వహిస్తున్న 'సత్యమేవ జయతే దీక్ష'కు రామకృష్ణ సంఘీభావం తెలి పారు.ఈ సందర్భంగా ఆయన విజయవాడలో సోమవారం మీడియాతో మాట్లా డుతూ అత్యంత చట్టవిరుద్ధంగా పోలీసులు రాష్ట్రంలో విపక్షాల ఉద్యమాలను అణచివేస్తున్నారన్నారు.శాంతియుతంగా ఆందోళనలను చేపట్టినా అడ్డుకుంటున్నా రన్నారు.పూర్తిగా జగన్ ప్రభుత్వ కనుసన్నల్లో పోలీసులు ఉన్నారన్నారు.రౌడీ శక్తులను ఉద్దేశపూర్వకంగా పెంచి పోషిస్తున్నారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ అరాచ కాలకు హద్దు లేకుండా పోయిందన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయడం దారుణమన్నారు. అరెస్ట్ చేసిన ఇన్ని రోజులకు కూడా సీఐడీ అధికారులు ఆధారాల కోసం వెతుక్కుంటున్నారని విమర్శించారు.చంద్రబాబు అరెస్ట్ వెనుక కచ్చితంగా భారతీయ జనతా పార్టీ హస్తం ఉం దన్నారు.ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ వ్యవహారంలో కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపియేతర విపక్షాలు, ముఖ్యంగా టీడీపీ,జనసేనలతో కలిసి సిపిఐ వచ్చే ఎన్నికలకు వెళ్ళాలను కుంటుందన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాంగ్రెస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నదే తమ పార్టీ ఆలోచన అన్నారు.

## ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్న విశాఖ

### రెండెకరాల ఆసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో?

### ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా హృదయాలయంకు గుర్తింపు

### టిడిపి మూడు ముక్కలు కాబోతోంది: ఎంపీ విజయసాయి రెడ్డి



**విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే రోజుల్లో విశాఖపట్నం ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్నదని, వచ్చే అయిదేళ్లలో విశాఖలో అయిదు లక్షల ఉద్యోగాలకు కల్పనకు అవకాశం ఉందని ప్రముఖ ఐటీ సంస్థ పల్సస్ గ్రూపు సర్వే నివేదికలో వెల్లడైందని రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. విశాఖలో ఒక్క ఆర్టిఫిసీయల్ ఇంటెలిజెన్స్ విభాగంలోనే 50 వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందని , రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో పది లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని నివేదికలో వెల్లడించిందన్నారు. రెండు ఎకరాల అసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో ప్రజలకు బాగా తెలుసునన్నారు. మా కంపెనీలో రెండు శాతం షేర్లు అమ్మితే 400 కోట్ల రూపాయలు వస్తాయని, అవినీతికి పాల్పడే కర్మ మాకేమిటి అని చంద్రబాబు ఇప్పుడు చెబితే నమ్మే పరిస్థితిలో ఎవ్వరూ లేరన్నారు. ఎల్లో మీడియా ఫోటో షూట్ల కోసం కంచాలు పగలగొట్టడం, పుష్టిగా భోంచేసి దీక్షలు చేయడం వెగటుగా ఉందన్నారు. బల్లి శాస్త్రం ప్రకారం ముందుగా చంద్రబాబుకు దోష పరిహారం చేయించడం ఉత్తమమని సూచించారు. రౌడీయిజం చూపిస్తా, ఉరికిస్తా అంటూ శకునం చెప్పిన బల్లి కుడితిలో పడటం కర్మఫలమేనని అన్నారు. చిన్నారులకు పునర్జన్మనిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం నిరుపేదల పాలిట దేవాలయమని అటువంటి దేవాలయం ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా తమిళనాడు గవర్నర్ చేతులు మీదుగా అవార్డు అందుకోవడం మిక్కిలి సంతోషకర మన్నారు. పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ సీఎం జగన్ మానస పుత్రిక అని అన్నారు. త్వరలోనే టీడీపీ మూడు ముక్కలు కాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. చంద్రబాబు జైలుపాలైనా నాయకులు,కార్యకర్తలు పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం టీడీపీ దయనీయ స్థితిలో ఉందన్నారు.40 యేళ్లుగా ఆపార్టీకి మద్ధతు ఇస్తున్న వ్యాపార వర్గాలు, బిసి వర్గాలు ఆలోచనలో పడ్డాయన్నారు.



టిడిపి జాతీయ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

## టిడిపి కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను తెదేపా జాతీయకార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని, వారు చూపిన మార్గంలో నేటితరం పయనించాలని అన్నారు.ఈ సందర్భంగా బాపూజీ, లాల 'బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు..పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి,పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 'సత్యమేవ జయతే' దీక్ష చేపట్టారు. ఆధారాలు లేని కేసుపెట్టి ఆయన్ని అన్యాయంగా జైలుకు పంపారని నిరసన తెలిపారు. చంద్రబాబును వెంటనే డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 5గంటలకు దీక్షను విరమించారు.

# భోళాశంకరుని దర్శనానికి భక్తుల తహతహ

### తొక్కిసలాట, 8వేల పూజలు, పోలీసుల రంగప్రవేశం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 2 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తహ తహలాడుతున్నారు. వెసవి సెలవులు కావటం,వారాంతం రద్దీతో ఆలయం కిట కిట లాడుతుంది. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో రద్దీ విపరీతంగా ఉండటంతో ఆలయ సిబ్బంది, పాలకమండలి గమనించి తమ వల్లకాదని భావించో ఏమో కాని పోలీసుల సహాయం కోరారు. మహాశివరాత్రి తరువాత పోలీసులు ముందుజాగ్రత్తగా రంగప్రవేశం చేయటం ఇదే మొదటి సారి. ఆలయ ప్రోటోకాల్ కానిస్టేబుల్ నరేష్‌తో ఇక్కడి ఆలయంలో సోమవారం రద్దీ ఉంటుందని అంతేకాక వరుస సెలవులతో ఆదివారం రాత్రినుంచే పట్టణంలో ఎటు చూసినా జనం జనం అన్నట్లు ఉండటంతో సిఐ అంజూ యాదవ్ డివైయస్‌పి బీమారావుతో చర్చించారు. దాంతో డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూ యాదవ్,ఎస్ఐ రాఘవేంద్ర వారి సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఒక్కొక్క అధికారి ఒక్కొక్క చోట విధులు నిర్వహించారు. రోజూ 30 నుంచి 35వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు.ఈ సోమవారం సుమారు 45 వేల మంది భక్తులు వచ్చిన భక్తులకు సుదర్శనం,సత్వర దర్శనం ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపారు.

**దక్షిణకైలాసం భక్త సందోహం:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. సోమవారం ఆలయం భక్తులతో కిట కిటలాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 45వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు.సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు పదివేల మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు ఎనిమిది వేల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 273 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 60 జరిగాయి.అర్చనలు 110,గోపూజలకు 92 మంది దీపారాధన 39 హోమాలు 5 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** సోమవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు. ఆది, సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.



ఆలయంలో దర్శనం కోసం కిటకిటలాడుతున్న భక్తజనసందోహం

వార్త

ఎన్నడూ ప్రేమించని వ్యక్తి ఎన్నడూ జీవించనట్లే లెక్క.

-జాన్‌గే

# వాయిదా పద్దుల్లోకి 'జమిలి'

ఒకే దేశం ఒకే ఎన్నిక ఈ నినాదం సుమారుగా గడచిన నాలుగైదేళ్లుగా నలుగుతోంది. ప్రధానిగా నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా ఈ ప్రతిపాదనలు మారుమోగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ వ్యయం దుబారా కావడం అరికట్టడంతోపాటు దేశంలో నిరంతర ఎన్నికల ప్రక్రియకు తెరదించాలన్నది మంచి ఉద్దేశ్యమే. అమలు కార్యాచరణ మాత్రం సవాళ్లతో కూడుకున్నదే. విడతల వారీగా ఎన్నికలు నిర్వహిస్తుండటంవల్ల బోలెడంత ప్రజాధనం దుబారా అయిపోతున్న దన్నది అధికార పార్టీ ఆవేదన. అంతేకాదు ఓటింగ్ మెషిన్ల వినియోగం, బ్యాలట్‌పత్రాల రవాణా, సిబ్బంది అసలు విధులు పక్కనపెట్టిఎన్నికల విధుల్లో నిమగ్నంకావడం వంటివి ఇప్పటివరకూ రాష్ట్రాల్లో ఎన్నికల తంతు కొనసాగుతూ వచ్చింది. ఇకపై ఇలాంటి దుబారా,సమయంవృధా వంటి వాటికి తెరదించేక్రమంలో ఎన్డీయేప్రభుత్వం జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెచ్చింది. జమిలిపై ముసాయిదా రూపకల్పనకు అన్నిరంగాల నుంచి అభిప్రాయసేకరణ జరిపి తుది నివేదికను అందించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన కమిటీఏర్పాటయింది. ఈ కమిటీ ముందు న్యాయశాఖకార్యదర్శి, లాకమిషన్‌ఛైర్మన్‌లు ఇప్పటికే తమతమ సిఫారసులను అందచేసారు. అయినప్పటికీ కూడా రాజ్యాంగ సవరణ అవసరం కావడంతో ఈ జమిలి ప్రస్తావన పక్కకుపోయింది. పైగా ఇందుకోసం రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాన్ని కొన్నింటికి కుదించాల్సి వస్తుంది. మరికొన్నింటికి పొడిగించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ కొనసాగించేందుకు కొంతకాలం రాష్ట్రపతిపాలన, లేదా ఆపద్ధర్మ ప్రభుత్వాలు అనివార్యం అవుతాయి. ఇపుడు లోక్‌సభతోపాటే రాష్ట్రాల అసెంబ్లీలు, మున్సిపాలిటీలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలనేది ప్రస్తుత పాలకుల ప్రధాన నిర్ణయం. ఇందుకోసం అనేక రకాలుగా ఏకాభిప్రాయ సాధనకు కృషిచేసినా ప్రతిపక్షాలు ససేమిరా అంటున్నాయి. ముందు ఇవిఎంల స్థానంలో బ్యాలట్ పత్రాలను తీసుకురండి అన్న నినాదాన్ని లేవనెత్తాయి. ఇప్పటికిప్పుడు సాధ్యపడదని, 2029నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుందని అత్యున్నత న్యాయసంస్థ లాకమిషన్ తనసిఫారసులు అందించింది. ఇందుకు సంబంధించి రాజ్యాంగ సవరణలు కూడా చేయాల్సి ఉంటుందని, ఆ బిల్లులను ఆమోదింపచేసుకోవడం ద్వారా చట్టరూపంలోకి మార్చుకోవాల్సి ఉంటుంది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే కొన్ని రాష్ట్రాలు విపక్షాల పాలనలోఉన్నాయి. మరికొన్ని రాష్ట్రాలు మిత్రపక్షాల పాలనలోఉన్నాయి. ఇంకొన్నింట బిజెపిమద్దతుతో గెలిచిన రాష్ట్రాలున్నాయి. దేశంలోనిమొత్తం అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం ఈ సమయంలో కష్టం అని లాకమిషన్ నివేదించింది అక్షర సత్యమే. ఇటీవలే కొన్నిఅసెంబ్లీలకు ఎన్నికలు కూడా ముగిసాయి. 2024లో లోక్‌సభతోపాటే ఎన్నికలు నిర్వహిస్తే ఈ అసెంబ్లీలు కూడా రద్దయిపోతాయి. అందువల్ల ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకతకూడా వస్తుంది. అందువల్లనే ముందు జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన అంశాలు తెరపైకివచ్చాయి. వీటన్నింటినేపథ్యంలో ఇపుడు లాకమిషన్ చేసే సిఫారసులే కీలకంగా నిలుస్తున్నాయి. పదవీకాలం కుదించడం,పొడిగించడం వంటివాటికి కూడా రాజ్యాంగసవరణ అవసరం అవుతుంది. అలాగే ఏకకాలంలో క్షేత్రస్థాయివరకూ ఎన్నికలునిర్వహించడం కష్టం అవుతుందని, పార్లమెంటు, అసెంబ్లీలకుఒకపర్యాయం, రెండో విడతగా మున్సిపాలిటీలుపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించుకోవచ్చునిచెపుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఉపయోగపడేవిధంగా ఉమ్మడి ఓటర్లజాబితాను నిర్ధారించేందుకు లాప్యానెల్ ఒకయంత్రాంగాన్ని రూపొందిస్తున్నట్లు ఇపుడు ఎన్నికలసంఘం రాష్ట్రఎన్నికల కమిషన్‌లు నిర్వహిస్తున్న దాదాపు ఒకే విధమైన కసరత్తు కోసం వ్యయాన్ని, మానవవనరులు ఉపయోగించడాన్ని కూడా తగ్గించేందుకు వీలుగా లాకమిషన్ కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2029నుంచి మాత్రమే అన్నిఎన్నికలను ఒకేసారి నిర్వహించే విధంగా సిఫారసు చేస్తుందని సమాచారం. లోక్‌సభ,అసెంబ్లీ, మున్సిపాలిటీ,పంచాయతీ, సహకార సొసైటీలు, నీటిసంఘాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఐదేళ్లకాలవ్యవధిలో నిరంతరం ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. ఈనిరంతర ఎన్నికల వ్యవస్థనునిర్మూలించి కేవలం రెండేరెండు అంచెల్లో ఎన్నికల ప్రక్రియను ముగించేందుకు ప్రభుత్వం సిద్ధ పడుతోంది. లోక్‌సభ, అసెంబ్లీ, స్థానికసంస్థల ఎన్నికలు అంటే పంచాయతీ, మున్సిపాలిటీలు, జిల్లాపరిషత్‌లు కలిసిఎలా నిర్వహించవచ్చో సిఫారసుచేయాల్సిన బాధ్యత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీకి ఉంది. కోవింద్ ప్యానెల్ యొక్క నిబంధనలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రాష్ట్ర ఎన్నికలతోపాటు స్థానికసంస్థల ఎన్నికలను కూడా చేర్చడానికి లాకమిషన్ పరిధిని కూడా విస్తరించాల్సిన అవసరం ఉంది. మూడంచెల ఎన్నికలను ఏడాదిలో రెండుదశల్లో నిర్వహించాలి. మొదటిదశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా రెండోదశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడమే సముచితమని చెపుతున్నారు. వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇదే ఆచరణాత్మక విధానంగా చెపుతున్నారు. 2018 ఆగస్టులో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలోఎన్నికలు నిర్వహించాలన్న మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను గత లాకమిషన్ ఆమోదించింది. ఎన్నికల ప్యానెల్ తన ముసాయిదా నివేదికలో ప్రస్తుత రాజ్యాంగపరిధిలో ఈ కసరత్తుచేయలేమని తేల్చేసింది. ఐదేళ్లలోపు ఈ జమిలి ఎన్నికల నిర్వహణ కష్టసాధ్యమేనని కూడా తెగేసి చెప్పడంతో జమిలి ఇపుడు వాయిదాల పర్వంలోకి వెళ్లిపోయిందని చెప్పక తప్పదు.

భగవంతునికి మనమేమి సమర్పింపలేం. సర్వం మనకాయన ప్రసాదించాడు.




స్వామి వివేకానంద

ఏదో ఒకటి చెప్పటానికిగాను ప్రబోధం చేయవద్దు. ఏదైనా ముఖ్యంగా చెప్పవలసింది ఉంటేనే బోధించు.



రిచర్డ్ వాట్లీ

## ప్రజావాక్కు



### మణిపూర్‌ను పట్టించుకోరా?

గత ఐదు మాసాలుగా మణిపూర్‌లో హింస జరుగుతూనే ఉంది. కూకీలు, నాగాలు, మైతీస్ మధ్య హింస చెలరేగుతూనే ఉంది. ప్రత్యేకంగా కూకీలు, నాగాలకు చెందిన అనేకులు తమ గృహాలను కోల్పోయి, పక్కరాష్ట్రాల్లో తలదాచుకుంటున్నారు. మరికొంత మంది ప్రభుత్వం కల్పించిన తాత్కాలిక రిలీఫ్ క్యాంప్‌లో జీవిస్తున్నారు. మహిళలు, చిన్నపిల్లలు ఆహారం, పాలు దొరకక అల్లాడిపోతున్నారు. సరైన సదుపాయాలు లేక మణిపూర్ ప్రజలు గత ఐదుమాసాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైంది. మహిళలపై సాయుధదళాలు, కామాంధులు లైంగిక హింసలకు పాల్పడడం సిగ్గుచేటు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకుని, మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

- వాణి, హైదరాబాద్

### మహిళా పోలీసు అధికారుల కొరత

తెలంగాణరాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో మహిళా కానిస్టేబుళ్ల అధికారిణుల కొరత ఉంటోంది. అందువల్ల స్టేషన్‌కి వచ్చే మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఇంటిచుట్టుపక్కల నివాసంఉంటోన్నవారితోగాని,ఇతర వ్యక్తులతోగాని ఏవైనాగొడవలు జరిగినపుడు కొంతమంది అసభ్య కరమైన పదజాలంతో దూషిస్తూ తిడుతుంటారు. అప్పుడు వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదుచేస్తారు. అయితే గొడవ జరిగిన సందర్భంలో అనుచితంగా మాట్లాడిన మాటలను మగ పోలీస్ అధికారులతో చెప్పడానికి మహిళలు ఇబ్బందిపడుతుంటారు. కావున స్టేషన్‌లలో మహిళాకానిస్టేబుల్ అధికారులను నియమిస్తేబాగుంటుంది. మగపోలీసుఅధికారులు అడవారిని ముట్టుకోవడం, వారిపై చేయిజేసుకునే అధికారంలేదు. కావున ఈ నియమాన్ని పోలీస్‌అధికారులందరూ గుర్తుంచుకోవాలి.

- ఎన్.శ్వేతారెడ్డి, హైదరాబాద్

### మణిపూర్‌ను పట్టించుకోరా?

రోజురోజుకు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్నది. ఇందుకు ఎవరినో నిందించడం కాదుకాని, దీన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపైఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పలురకాల వస్తువుల అవసరం పెరిగింది. వీటిని తయారుచేయాలంటే పరిశ్రమలఅవసరం కూడా ఉంది. దీంతో పరిశ్రమలు పెరిగిపోతున్నాయి. పరిశ్రమలలో నెలకొన్న వ్యర్థాలను బయటికి వదలడం వల్ల నీటికాలుష్యం, వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్నది.

- ఎ.శోభారాణి, ఉప్పల్

### అవగాహన కల్పించాలి

ప్రజల చేతప్రజల కొరకు ప్రజలే ఎన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారు. కానీ ప్రస్తుతం ఈ విధానం కాలక్రమేణా క్రమంగా కనుమరుగవుతూ వస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ పార్టీలన్ని ఒకరితో మరొకరు పోటీపడి సంక్షేమ పథకాలు, ఉచిత హామీలు అని మేనిఫెస్టోలో ప్రకటించి గెలిచాక వాటిని తీర్చడానికి ప్రభుత్వ రాబడిని ఖర్చు చేస్తున్నాయి. కొన్నిసార్లు ప్రభుత్వంలోని ఖజానా సరిపోక వివిధ బ్యాకుల నుంచి వేలకోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి ఖర్చు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల క్రమంగా రాష్ట్రం అప్పుల పాలవుతోంది. వీటిని తీర్చడానికి మళ్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రలందరి మీద వివిధ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో టాక్స్‌లను విధిస్తోంది. ఇలా చేయడం వల్ల ఆర్థిక భారం మొత్తం చివరకు ప్రజలు మీదే పడుతోంది.

- కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### మహిళలపై పెరుగుతున్న హింస

ఇటీవల కాలంలో భారతదేశంలో మహిళలపై లైంగిక దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పట్టపగలే ఒంటరిగా మహిళలు రోడ్డుపై నడవడం కాదు ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య జీవిస్తున్న బాలికలకు, మహిళలకు కూడా భద్రత లేదు. రౌడీ మూకలు ఇండ్లలోకి జొరబడి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఇటీవల మధ్య ప్రదేశ్‌లో 12 సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ బాలిక తీవ్రమైన అనారోగ్యంతో సాయం కోసం ఇంటింటికి వెళ్లి కోరినా, ఎవరూ సాయం చేసేందుకు ముందుకు రాలేదు. మానవత్వం ఎంతగా మసకబారిపోతున్నదో దీనిబట్టి అర్థం చేసుకోవచ్చు.

- రూతు, నంద్యాల

### డెంగ్యూతో జాగ్రత్త

తెలుగురాష్ట్రాల్లో డెంగ్యూ జ్వరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రత్యేకంగా పిల్లలు,మహిళలు ఈవ్యాధి బారినపడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండని కారణంగా ఈ వ్యాధికి గురవుతున్న సంఖ్య పెరుగుతున్నది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నది. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నవారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పటికపుడు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి. వైద్యులు సూచించిన మందులనే వేసుకోవాలి. అంతేకాక ప్రత్యేకంగా గర్భిణులు ఏరకమైన జ్వరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సీజన్ మారినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం వర్షాకాలం పోయి, శీతాకాలం ప్రారంభం అయ్యింది. ఈ సీజన్‌లో చంటిపిల్లల్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. వృద్ధులు, పిల్లలు చలిబారిన పడకుండా చూసుకోవాలి.

- పి.శామ్యూల్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్ల తక్షణ అమలుకు పరిష్కార మార్గాలు

ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుప గుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు.



బండారు రామ్మోహన్‌రావు

మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల ముందుకు వచ్చిన ప్రతిసారి అందరూ మహిళా రిజర్వేషన్ అనే అద్దంలో తమ మొహం చూసుకుందామని అనుకుంటున్నారు. అలాగే ఆ క్రెడిట్ తమఖాతాలో వేసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నం చేస్తున్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అనే పిల్లి మెడలో ఎవరూ గంట కట్టడం లేదు. మొత్తానికి ఎన్డీయే ప్రభుత్వం పిల్లి మెడలో గంట కట్టింది. ప్రస్తుతం చట్టసభల్లో కేవలం ఎస్సీ, ఎస్టీ వారి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గం డిలిమిటేషన్ జరిగిన ప్రతిసారి దేశంలో ఎస్సీ, ఎస్టీ జనాభా పెరిగినప్పుడల్లా దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇక గత మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ల బిల్లుచర్చకు వచ్చినప్పుడల్లా సమాజంలోని మిగతా అన్నివర్గాల రిజర్వేషన్లు అప్పుడే జ్ఞాపకం వస్తాయి. ఇది కావాలని అధికార ప్రతిపక్షాల పార్టీలు చేసే కుట్ర. అలాంటి ఎదుటి వారి మీద నెపం మోపి వాళ్లు వద్దంటున్నారని తప్పించుకోవడానికి సాకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా తప్పించుకుంటున్నారు. మొత్తానికి మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయసభలో పాస్ అయినా కూడా అమలు కావడానికి మరొక దశాబ్దకాలం పట్టేటట్లు ఉంది. అలా కాకుండా వెంటనే జనాభా లెక్కలు పూర్తి చేసి డిలిమిటేషన్ కూడా చేయడానికి రేపటి 2024 ఎన్నికల్లో అమలు చేయడానికి సమయం సరిపోదు. ఇక ప్రస్తుతం ప్రభుత్వం చెప్పే ప్రాసెస్ చూస్తే 2029 ఎన్నికలలో కూడా మహిళా రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం లేదు. దానికి మరో ఐదేళ్లు ఆగాలి. అంటే 2034 వరకు ఆగాల్సిందే. అంటే మనం ఎక్కాల్సిన మహిళా రిజర్వేషన్ అనే రైలు జీవిత కాలం లేటు అన్నట్లుగా మహిళా రిజర్వేషన్ల అమలుకు మరొక దశాబ్దకాలం పట్టేటట్లుగా ఉంది. డిలిమిటేషన్ అనే ప్రక్రియను అడ్డం పెట్టుకొని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అలాగే ప్రతిపక్షాలు కూడా ఆడుతున్న నాటకం బట్టబయలు చేయాలి. అదేమిటంటే ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 సీట్లను 153కి పెంచాలని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 175 సీట్లను 225కి పెంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. కానీ దానికి కూడా డిలిమిటేషన్ ప్రక్రియ 2026 దాకా మొదలు పెట్టే అవకాశం లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం సాకుగా చూపిస్తుంది. కానీ మనసుంటే మార్గం ఉంటుందని అవసరమైతే ఇవన్నీ అడ్డంకులు కావని మనకి జమ్మూకాశ్మీర్‌లో డిలిమిటేషన్ ప్రక్రియ మొదలు పెట్టి పూర్తి చేసింది కూడా జమ్మూకాశ్మీర్ అడ్డంరాని డిలిమిటేషన్ ప్రక్రియ తెలుగు రాష్ట్రాలకు అలాగే ప్రస్తుత మహిళా బిల్లుకు ఎందుకు అడ్డం వస్తుంది. ఒకే దేశం ఒకేచట్టం కదా మరి ఈ ప్రశ్న ప్రతిపక్షాలు కూడా వేయడం లేదు. అందుకే మహిళా రిజర్వేషన్ అమలు ప్రక్రియ ఎంత దూరం పోతే అంత మంచిది అని అన్ని సాంప్రదాయ పార్టీలు మహిళలను మోసం చేస్తున్నాయి. అందుకే దశాబ్ద కాలం పట్టినా సరే ప్రస్తుతం ఈ మహిళా బిల్లు పాస్ అయింది కదా అని ఎప్పుడో పెట్టే బిరియాని కోసం ఈ రోజు నుండి మహిళా ఆశావహ అభ్యర్థులు పస్తులు ఉండాల్సిందేనా. అలాకాకుండా ఇప్పటికిప్పుడు ఏమైనా పరిష్కార మార్గం ఉందా అని ఆలోచించాలి. మొదటిది జమ్మూకాశ్మీర్‌లో ఎలా ఈ డిలిమిటేషన్ అనే వైతరణి నదిని ఎలా దాటారు దాని ప్రకారం ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. ప్రస్తుతం 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. కనుక వాటి ప్రకారం దేశంలో ఇప్పుడున్న సీట్ల సంఖ్యలతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయవచ్చు. ఇప్పటికే తెలంగాణ మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మరికొందరు మహిళల కోసం అవసరమైతే మా సీట్లనే త్యాగం చేస్తామని ఘనంగా ప్రకటిస్తున్నారు. వారు ప్రకటించినట్లుగానే 33 శాతం మహిళలకు లాటరీ ద్వారా గాని లేక ఆయా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల సంఖ్యను బట్టి నిర్ణయించవచ్చు. మహిళా ఓటర్ల సంఖ్యలో దేశంలోని ఏ నియోజకవర్గం తీసుకున్నా కూడా పురుషుల ఓట్లకు మహిళల ఓట్ల సంఖ్యకు వ్యత్యాసం అరశాతం లేక ఒక్క శాతం కంటే ఎక్కువ తేడా ఉండదు. కనుక ఇప్పుడు ఈ లెక్కల గొడవ ఎందుకు అనుకుంటే ఒకవేళ లెక్కలు తీసినా కూడా ఎవరైనా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం ఉంటుంది. కనుక ప్రస్తుతం పంచాయతీరాజ్ వ్యవస్థలో చేస్తున్నట్లు లాటరీ పద్ధతిలో అవుతే దీన్ని ఎవరు కాదనరు. అలాగే రొటేషన్‌సిస్టం కూడా పెట్టుకోవచ్చు. అప్పుడు మంత్రుల మాటలకు విలువ ఉంటుంది. ఎవరి సీటుపోయినా వారు బాధపడాల్సిన అవసరం ఉండదు. ఇక ఇలా కాకుండా ఈరాజ్యాంగ సవరణ ద్వారా ఇది అమలు అయినప్పుడు అమలు అవుతుంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుపగుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేని సాంప్రదాయ రాజకీయ పక్షాలు ముఖ్యంగా అధికారంలో ఉన్న పక్షాలు రాజ్యాంగ సవరణకు వస్తున్నఅడ్డంకులను ఒక అవకాశంగా వాడుకుంటున్నాయి. ఆర్పి యాక్ట్‌లో చిన్నసవరణ చేసి ప్రతి పార్టీ 33 శాతంగాని లేక అంతకంటే మించికూడా నిర్ణయించిన మేరకు రిజర్వేషన్లు మహిళలకు ఇవ్వకపోతే వారి పార్టీ గుర్తింపురద్దు చేస్తామనే ఒక కండిషన్ పెడితే సరిపోతుంది. అన్ని పార్టీలు తప్పక మహిళలకు నిర్ణయించిన శాతం మేరకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదన తెచ్చినప్పుడల్లా కొందరు ఇందులో వాదన కూడా ఎందుకు తెస్తారు ఆడవాళ్లు మగవాళ్లతో పోటీ చేసే గెలవగలుగుతారా అనే ప్రశ్న మనముందు ఉంచుతారు. ప్రస్తుతం ఎలాంటి మహిళా రిజర్వేషన్లు లేకుండానే ప్రస్తుత పార్లమెంటులో 82 మంది మహిళలు ఉన్నారు. వారందరూ మహిళల మీద మహిళలే పోటీ చేసి గెలిచిన వారు కాదు కదా. చాలా మంది పురుషులతో పోటీ పడి గెలిచినవారున్నారు. కానీ వారిలో కొందరు రాజకీయ కటుంబ వారసులుగా వచ్చినవారు ఉంటారు. ఉదాహరణకు సుప్రియ సులే, కళిమొని, కల్వకుంట్ల కవిత, ఇలా ఒక 20, 30 మంది పేర్లను మనం చెప్పగలుగుతాం కానీ మిగతావారు ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి రానివారు కూడా చాలా మంది పురుషులతో పోరాడి వివిధ రాష్ట్రాల శాసనసభలకు పార్లమెంటుకు గెలిచి వచ్చినవారే. మరి ఇలా ఎందుకు ప్రయత్నం చేయకూడదంటే మహిళా రిజర్వేషన్ల చిక్కుముడి ఎన్నిరోజులు వీడకపోతే పురుషాధిక్య సమాజంలో వారికి అంత మంచిది కనుక ఇలా సులభమైన పరిష్కారాలవైపు చూడరు. ముహూర్తం ఆసన్నమైన భావాలు ముందుకు వస్తే ఎలాంటి అవరోధాలు అడ్డంకులుగా మారకుండా ఉంటాయనడానికి నేటి మహిళా బిల్లు గురించి సన్నాయినొక్కులు నొక్కుతూనే తప్పనిసరి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి అని రాజకీయ పార్టీలకు అనివార్యమైంది. దీన్ని మనం అర్థం చేసుకోవాలి. ఇప్పటికే ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నీ మహిళల పేరు మీదుగానే ఇవ్వడానికి ప్రధాన కారణం మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికే అని వేరేగా చెప్పనవసరం లేదు. మరొకసారి మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికి అన్ని రాజకీయ పక్షాలు తప్పనిసరిగా ఇప్పుడు వచ్చిన మహిళా బిల్లును ఆహ్వానించారు. దానికి అనుగుణంగా అనుకూలంగా ఓటు వేశారు. ఈ విజయాన్ని గమనిస్తే మనకు అర్థం అవుతుంది. మహిళలు అలాగే మహిళా అభ్యున్నతి కోరుకునే పురుషులు కూడా రాజకీయ పార్టీల మీద ఒత్తిడి పెడితే తప్పక ఆకాశంలో సగం అవకాశాల్లో సగం మహిళలకు దక్కుతాయని పార్లమెంటులో పాసైనా ఇప్పటి మహిళా బిల్లు ఒక ఉదాహరణ మాత్రమే. ఎలాగూ మహిళా రిజర్వేషన్ల బిల్లు పాస్ అయింది. కనుక అందులో పేర్కొన్నట్లుగానే 33 శాతం రిజర్వేషన్లు ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు ఇస్తే సరిపోతుంది. ఇలా మరో 10, 15 ఏళ్ల తర్వాత అమలు కావలసిన రిజర్వేషన్లు రేపు 2024 ఎన్నికలకే అమలు చేయవచ్చును. రాజకీయ పక్షాలు ఆవైపుగా ఆలోచించాలి.

# వాస్తవికతకు దూరమవుతున్న కెనడా

కనుమ ఎల్లారెడ్డి

కెనడా కళ్ళు ఉండి చూడలేని కబోధి అని తెలుస్తోంది. నిజ్జార్ హత్య ఉదంతం రెండు దేశాల మధ్య చిచ్చు పెడుతోంది. భారత్ శాంతి కాముక దేశం అని పేరు. ఎట్టి పరిస్థితులలోనూ భారత్ ఉగ్రవాదచర్యలను ప్రోత్సహించదు. ఈ విషయం కెనడాకు చెప్పినా, కెనడా అపరిపక్వతగా వ్యవహరిస్తోంది. వాస్తవాలు అంగీకరించడం లేదు, తెలుసుకోవాలన్న స్థితి కూడా కెనడాకు లేదు. నిజ్జార్ భారతీయుడు అనే ఒక నెపం తప్పా మరేమి లేదు. కెనడాలో సిక్కు మతస్తులు ఎక్కువ. వారి మద్దతు కెనడా ప్రభుత్వానికి అత్యవసరం. అది గ్రహించే కెనడా సిక్కులకు మద్దతు పలుకుతోంది. పదే, పదే నిజ్జార్ హత్య వెనుకల భారత్ ఏజెంట్లు వున్నారని ట్రూడో అంటున్నారు. దానికి భారత విదేశాంగ మంత్రి యస్.జైశంకర్ నిజ్జార్ హత్య కంటే కెనడా ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఇది కెనడాకు మంచిది కాదని హితబోధ చేశారు. అయినా కెనడా, భారత్ హస్తం ఉందని పదే పదే చెబుతుండటంతో జైశంకర్ తీవ్రంగా ఖండించారు. అమెరికా పర్యటనలో ఉన్న జైశంకర్, భారత్ ఎప్పుడూ ఉగ్రవాదం ప్రోత్సహించదని, మేం వాస్తవాలు చెబుతున్నాం అని గట్టిగా చెప్పారు. కెనడా చాలా అపరిపక్వంగా మాట్లాడుతోందని నిజా నిజాలు చూడటం లేదని చెప్పారు. నిజ్జార్ హత్య వెనకాల భారత్ హస్తమే ఉంటే మేం ఉపేక్షించడం. అందుకు తగిన చర్యలు తీసుకునేవాళ్లం. అతని ఆటలు భారత్‌లో సాగకే కెనడాకు పారిపోయి తన ప్రాబల్యం చూపిస్తూ ఒకపక్క ట్రూడో ప్రభుత్వానికి అండగా ఉంటూ తన విధానాన్ని వ్యాపింపచేశాడు. ఇంకా ఎందరో భారత్‌లో పలు నేరాలుచేసి కెనడాలోఉన్నారు. వారిని తమకు అప్పగించాలని భారత్ చేసిన విజ్ఞప్తి కెనడాపట్టించుకోలేదు. నిజ్జార్ హత్యపై ఎటువంటి వాస్తవాలు చూపకుండా అనేక నిందలు వేస్తోంది. ఇది భారత్ చాలాతీవ్రంగా పరిగణిస్తోంది. కెనడాప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇందుకుకారణం. భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ అబద్ధాలు చెప్పదు. నిజ్జార్‌హత్య ఆధారాలు అడుగుతుంటే నీళ్ల నములుతోంది. అక్కడే దానివైఫల్యం కనపడుతోంది. ఇందుకు భారత్‌ను వేలెత్తిచూపడం దాని అపరిపక్వత వైఖరే కారణం. ఈ విషయంలో ఎవరు ఏమనుకున్నా, అగ్రదేశానికి మా జవాబు చెప్పాం. దీనిపై తేల్చుకోవాల్సింది ఇక కెనడాయే. భారత్ ఎవరి చట్రంలోలేదు. నిజాలు వెల్లడిచేయడమే భారత్‌కుతెలుసు. మేం నాలుగు గోడల మధ్య లేం. నిజాలు చెప్పటమే మాకు తెలుసు. ఈ విషయం కెనడా గ్రహిస్తే మంచిది. మేం మరీ మరీ చెబుతున్నాం. నిజ్జార్ హత్యతో మాకు ఎటువంటి సంబంధం లేదు.

# అప్పులు-రాజధానిపై 'కాగ్' చెప్పిందేమిటి!

బొల్లిముంత సాంబశివరావు

రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, రాజధాని ఏర్పాటు పైన వైసిపి, టిడిపి పార్టీల మధ్య తీవ్ర వాదోపవాదాలు, విమర్శలు నిరంతరం కొనసాగుతున్నాయి. అప్పులు మీ పాలనలో ఎక్కువ అంటే, మీ పాలనలోనే ఎక్కువ అంటూ విమర్శించుకుంటున్నారు. రాజధాని ప్రకటనలో చంద్రబాబు లాభీ ఆర్థిక ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని వైసిపి, రాజధాని మార్పు విషయంలో వైసిపి లాభి ప్రయోజనాలు ఉన్నాయని టిడిపిలు వాదులాడుకుంటున్నాయి. ఈ విమర్శల, ప్రతి విమర్శల నేపథ్యంలో కాగ్ నివేదిక వీటిపై నిగ్గు తేల్చిన విషయాలు ఏమిటన్నది చూద్దాం! ఎపి ఆర్థిక స్థితిగతులపై 31-3-22న కంట్రోలర్ అండ్ ఆడిటర్ (కాగ్) సమర్పించింది. ఇందులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, రెవిన్యూ, రవాణా, రాజధాని తదితర అంశాలను ప్రస్తావించింది. 2021-22 సంత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు, 3,72,503 కోట్లుగా ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. ఇందులో 99% మేర రుణాలు 13.99% వడ్డీతో తీసుకున్నవని చెప్పింది. 2018 నుండి 2022 వరకు అంతర్గత రుణాలు77.54% పెరిగాయని నివేదిక వెల్లడించింది. గడిచిన ఐదుసంవత్సరాల్లో తలసరి రుణం 61% పెరిగిందని, బడ్జెటేతర రుణాలు కూడా కలుపుకుంటే తలసరి రుణభారం 92,796 రూపాయలుగా పేర్కొంది. వచ్చే ఏడేళ్లలో 1,29,817 కోట్ల రుణాల్ని తీర్చాల్సి ఉందని కాగ్ వివరించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రెవిన్యూ ఖర్చులు 4.25% పెరిగాయి. మొత్తం అప్పుల్లో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చేసిన అప్పులను కూడా నివేదిక ప్రస్తావించింది. 2014-15 నుంచి 2019 ఫిబ్రవరి వరకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పులు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత అప్పుల వాటాలో ఆంధ్రప్రదేశ్‌ది 97,123.93 కోట్లుగా ప్రస్తావించింది. 2014-15లో కొత్తగా చేసిన అప్పు 21,481 కోట్లు కాగా, పాత అప్పుల చెల్లింపు 9,099 కోట్లు, నికర అప్పు 1,48,743 కోట్లు. 2015-16లో కొత్త అప్పులు 77,265 కోట్లు ఉంటే తీర్చిన అప్పు 50,859 కోట్లు, నికర అప్పు 1,73,854 కోట్లు. 2016-17లో చేసిన అప్పు 93,619 కోట్లు అయితే తీర్చిన అప్పు 61,963 కోట్లు కాగా నికర అప్పు 2,01,314 కోట్లు, 2017-18లో చేసిన కొత్త అప్పు 1,33,687 కోట్లు, తీర్చిన అప్పు 1,08,853 కోట్లు. నికర అప్పు 2,23,706 కోట్లు. 2018-19లో చేసిన అప్పు 1,36,084 కోట్లు, పాత అప్పుల తీర్చినది 97,940 కోట్లు. నికర అప్పు2,37,510 కోట్లు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పులు ఇలా ఉన్నాయి. 2019-20లో కొత్తగా చేసిన 1,57,859 కోట్లు కాగా, పాత అప్పులు తీర్చింది 1,13,197 కోట్లు. పాత అప్పుతో కలిపి నికర అప్పు 3,01,802కోట్లు. అది 2020-21లో 3,60,333 కోట్లకు, 2021-22కి 3,98,903కోట్లకు నికర అప్పు చేరుకుంది. 2023 నాటికి రాష్ట్రం మొత్తం అప్పు 4,42 లక్షల కోట్లని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇందులో చంద్రబాబు ప్రభుత్వం చేసిన 2,37,510 కోట్లు కాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసింది 2 లక్షల 5 వేల కోట్లు. టిడిపి వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులు ఇంకా ఎక్కువగా చెబుతున్నది. టిడిపి, వైసిపి చేసిన అప్పులు అత్యధిక మొత్తం వడ్డీల చెల్లింపులకే వినియోగించటం గమనించాల్సిన అంశం. వడ్డీలభారం ఏవిధంగా ఉంది వెల్లడౌతోంది. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలకు జమ చేసిందని చెబుతున్నారు. పరిమితికి మించి అప్పులు ఉండటంవలన రాష్ట్రం అప్పుల పాలైందని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని తన నివేదికలో కాగ్ పొందుపర్చింది. ఇందుకు కారణం సంక్షేమ పథకాలుగా పేర్కొంటూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి 7 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన మొత్తం రాబడులు 1,25,111 కోట్లు కాగా, అందులో సగం సంక్షేమ పథకాలకు ఉపయోగించారని, మిగతా సగం పాతఅప్పుల మీద వడ్డీలు చెల్లించటానికి, సబ్సిడి బిల్లులు, ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు వినియోగించారని, కేవలం 8,739కోట్లు మాత్రమే పెట్టుబడి వ్యయం చేశారని పేర్కొంది. సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రం అప్పుల పాలైందని కాగ్ చెప్పటం సరైన విశ్లేషణ కాదు. బడా పెట్టుబడిదారులకు ఇస్తున్న లక్షల కోట్ల రాయితీలను గమనిస్తే, సంక్షేమ పథకాలకు ఇచ్చేది చాలా తక్కువ. ప్రజల చేతుల్లో డబ్బులు అందటం వలన మార్కెట్‌లో ప్రజల కొనుగోలుశక్తి పెరిగిన రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. అందువల్ల సంక్షేమ పథకాలు రాష్ట్ర అప్పులకు కారణం కాదు. సంక్షేమ పథకాల అవసరం లేకుండా ప్రజల ఆర్థిక పరిస్థితి పెరిగే విధంగా భూసంస్కరణలు అమలు జరపకపోవటం, ఉపాధి అవకాశాలు కల్పించకపోవటం, పారిశ్రామిక విస్తరణకుచర్యలు తీసుకోకపోవటం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, పరిశ్రమాధిపతులకు రాయితీలు కారణంగా రాష్ట్రం అప్పుల పాలైంది. గత టిటిపిప్రభుత్వం, నేటి వైసిపి ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలే. రెండు ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయోజనాలు కాపాడేవే. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వీరి ప్రయోజనాల కోసం ఉపయోగించటం వల్లే రాష్ట్రం అప్పుల పాలైంది. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అప్పులపై అప్పులు చేస్తూ ప్రజలపై రుణభారం మోపుతున్నాయి. ప్రజలుఉద్యమాల్లోకి రాకుండా తమ చుట్టూ తిప్పుకునేందుకే సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నాయి. అమరావతి రాజధాని గురించి కూడా తన నివేదికలో కాగ్ పేర్కొన్నది. అమరావతిరాజధాని అనేది రాష్ట్రంపై అంతులేని ఆర్థిక భారాన్నిమోపుతుందని కాగ్ నివేదిక హెచ్చరికచేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తక్షణం, బహిష్యత్తులోనూ మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని నివేదిక స్పష్టంచేసింది. గ్రీన్ ఫీల్డ్ రాజధాని పేరుతో నిపుణుల కమిటీసిఫార్సులకు విరుద్ధంగా ప్రభుత్వభూములు విస్తారంగా ఉండే భూముల ప్రాంతాన్ని వదిలి వేసి బయట వ్యక్తుల నుంచి చాలా ఎక్కువ భూములను పూలింగ్ పేరుతో సేకరించిందని స్పష్టంచేసింది. రాజధాని విషయంలో టిడిపి ప్రభుత్వం అనుసరించిన విధానాలను, భూసేకరణను కాగ్ తీవ్రంగాతప్పుపట్టింది. తగిన విధానం లేకుండా నామినేషన్లపై మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ ఎంపిక, ఆర్థిక ప్రణాళికలేకుండా సిఆర్‌డిఎ 33,476కోట్ల ప్యాకేజీ ఒప్పందాలను తప్పుపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా జలవనరుల పరిధిలో అనధికారిక గ్రీవెన్స్ సెల్ నిర్మాణం చేపట్టి పనులను 2017 నుంచి 2019 వరకు ప్రారంభించలేదని వెల్లడించింది. కాంట్రాక్ట్ పనుల్లో 1,282.83 కోట్లు అడ్డగోలుగా అడ్వాన్స్‌లు ఇచ్చిందని నామినేషన్లపై కన్సల్టెన్సీలకు, కన్సల్టెట్లకు ధారపోసింది. 28.96 కోట్లుగా నివేదిక వెల్లడించింది. అంతే కాకుండా లోపభూయిష్టంగా డిపిఆర్ ఉన్నాయని, కేంద్రం వివరణ కోరినా స్పందించలేదని, అమరావతిలో పేదలకు, రైతులకు కౌలు చెల్లింపుల్లోనూ అక్రమాలు జరిగాయని నివేదిక వెల్లడించింది.

'కాగ్' నివేదిక రాజధానిగా అమరావతిని ప్రకటించటాన్ని తప్పుపట్టింది. శివరామకృష్ణ కమిషన్ సిఫార్సులకు, నిపుణుల సూచనలకు భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సరికాదని, ఆ నిర్ణయంలో స్వార్థపర ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంది. 'కాగ్' నివేదికను వైసిపి, టిడిపి పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న భాగాలను తీసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల గురించి కాగ్ పేర్కొన్న దాన్ని తీసుకుని తన రాజకీయ ప్రయోజనం కోసం వైసిపి ప్రభుత్వంపై టిడిపి విమర్శలకు ఉపయోగించుకుంటున్నది. రాజధాని విషయంపై టిడిపిపై విమర్శ కోసం కాగ్ పేర్కొన్న దాన్ని వైసిపి ఉపయోగిస్తున్నది. ఈ రెండు పార్టీలు కాగ్ నివేదికను తమ రాజకీయ ప్రయోజనాల కోణంలోనే చూస్తున్నాయి తప్ప అప్పులు, రాజధాని విషయంలో తమ తప్పుడు విధానాలను అంగీకరించే స్థితిలో లేవు.

# రాజస్థాన్, కేరళ, గుజరాత్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్‌లలో మహిళల ఆయుర్దాయం ఎక్కువ!

**న్యూఢిల్లీ, అక్టోబరు2:** సాధారణంగా పురుషులతో పోలిస్తే మహిళల ఆయుర్దాయం మెజారిటీ కేసుల్లో కొంచెం తక్కువగా ఉంటుంది. కానీ, మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో మహిళల ఆయుర్దాయం పురుషులతో పోలిస్తే ఎక్కువగా ఉంటున్నట్లు యూఎన్‌పిఎ ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 తెలిపింది. ప్రస్తుత వృద్ధాప్య జనాభా, వృద్ధుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఈ నివేదిక దృష్టి సారించింది. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లో 60 యేళ్ల మహిళల ఆయుర్దాయం అక్కడి నుంచి 20 ఏళ్లుగా ఉంటోంది. 60 ఏళ్ల వ్యక్తి మరో 18.3 ఏళ్లు సగటున జీవించవచ్చు. విడిగా మహిళల్లో అయితే 19 ఏళ్లు ఉంటే, పురుషుల్లో ఇది 17.5 ఏళ్లుగానే ఉంది అని ఈ నివేదిక తెలిపింది. ఇక ఇక్కడ చెప్పుకున్న రాష్ట్రాల్లో అయితే 60 ఏళ్ల మహిళలు, ఇంకా 20 ఏళ్లకు పైనే జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. 2050 నాటికి మనదేశంలో వృద్ధాప్య జనాభా రెట్టింపై, మొత్తం జనాభాలో 20 శాతానికి చేరుకుంటుందని ఈ నివేదిక అంచనావేసింది. 2022 నాటికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు 14.9 కోట్ల మంది ఉన్నారు. దేశ జనాభాలో ఇది 10.5 శాతానికి సమానం. 2050 నాటికి వీరి సంఖ్య 20.8 శాతానికి చేరుకుంటుంది. అంటే సంఖ్యా పరంగా 34.7 కోట్ల మంది వృద్ధ జనాభా పెరుగుతుందన్న మాట.



గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా



సోమవారం జమ్మూలో స్కూలు పిల్లలు మహాత్మాగాంధీకి నివాళులర్పించిన దృశ్యం

# ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని హరించివేస్తున్న ట్రూడో
## 'స్పేస్ ఎక్స్' సిఇఒ ఎలాన్ మస్క్ విమర్శ

**ఒట్టావా, అక్టోబరు 2:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు , సిఇఒ ఎలాన్ మస్క్ విరుచుకుపడ్డారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేస్తున్నారని దుయ్యబట్టారు. ఇది సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. ఆన్‌లైన్ స్ట్రీమింగ్ కంపెనీలు ఖచ్చితంగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని ఇటీవల ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీన్ని ప్రముఖ జర్నలిస్ట్ గ్లెన్ గ్రీన్‌వాల్డ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి స్పందిస్తూ మస్క్‌పై వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అత్యంత అణచివేతతో కూడిన



ఆన్‌లైన్ సెన్సార్‌షిప్ నిబంధనలు కెనడాలో ఉన్నాయని గ్లెన్ తన పోస్టులో రాసుకొచ్చారు. పాడ్‌కాస్ట్‌లను అందించే స్ట్రీమింగ్ సంస్థలపై నియంత్రణ కోసం ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా కంపెనీలు ప్రభుత్వం వద్ద అధికారికంగా నమోదు చేసుకోవాలని ఆదేశించినట్లు వెల్లడించారు. దీనిపై మస్క్ స్పందిస్తూ కెనడాలో వాక్ స్వేచ్ఛను అణచివేసేందుకు ట్రూడో ప్రయత్నిస్తున్నారు. సిగ్గుచేటు అని రాసుకొచ్చారు. ఇలా వాక్ స్వేచ్ఛపై ట్రూడో ప్రభుత్వం దాడి చేస్తోందంటూ గతంలోనూ విమర్శలున్నాయి. కొవిడ్ వ్యాక్సిన్లను తప్పనిసరి చేస్తూ 2022 ఫిబ్రవరిలో కెనడా ప్రభుత్వం తీసుకొచ్చిన ఆదేశాలను అక్కడి ట్రక్కు డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వీరిని అణచివేసేందుకు కెనడా చరిత్రలోనే ట్రూడో తొలిసారి ఎమర్జెన్సీ అధికారాలను అమలు చేశారు. మరోవైపు భారత్, కెనడా మధ్య దౌత్యసంబంధాలు రోజురోజుకీ దిగజారుతున్న విషయం తెలిసిందే. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల హస్తం ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలు ఇరు దేశాల మధ్య నిప్పు రాజేశాయి. వీటిని తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని బలంగా డిమాండ్ చేస్తోంది.

ఈ క్రమంలో భారత్ ఇప్పటికే ఆ దేశవాసులకు వీసా సేవలను నిలిపివేసింది. మరోవైపు భారత్‌లోని కెనడా సీనియర్ దౌత్యాధికారిని తిప్పి పంపింది. ఇక్కడ కెనడా దౌత్య సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవాలని సూచించింది.

# మహాత్మునికి దేశ ప్రజల నివాళులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా యావద్దేశం ఆయనను స్మరించుకుంటోంది. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తదితరులు సోమవారం ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీ స్మారకస్థలి వద్ద అంజలి ఘటించారు. భారతీయులతోపాటు పలువురు విదేశీ నేతలు, ప్రతినిధులు కూడా మహాత్ముడి సేవలను గుర్తుచేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ సిద్ధాంతాలు కేవలం ఆలోచనల్లో నుంచి వచ్చినవి కాదని, నిరంతర అభ్యాస ఫలితాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రకారం.. జీవితానికి ఉపయోగపడని తత్వం.. 'ధూళి వంటి నిర్జీవమైనదే'. మహాత్ముడి మాటలు, చేతలు, ఆలోచనల్లో ఐకమత్యమే స్ఫురించేదని, అందుకే ప్రస్తుతానికి కూడా ఆయన ఆలోచనలు మనకు ఉపయోగపడుతున్నాయని ముర్ము అన్నారు.

## జాతిపిత బోధనలు.. మన మార్గాన్ని వెలిగించాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాళులర్పిస్తూ.. గాంధీ జయంతి సందర్భంగా ఆ మహాత్ముడికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా, ఆయన బోధనలు మన మార్గాన్ని ఎల్లప్పుడూ ప్రకాశింపజేస్తూనే ఉంటాయని అన్నారు. యావత్ ప్రపంచంపై ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. ఐకమత్య స్ఫూర్తి, దయ వంటి సుగుణాలను మరింతగా వ్యాప్తి చేసేలా ఆయన ప్రేరేపించారని అన్నారు. మహాత్ముడి కలలను సాకారం చేసేందుకు మనమంతా కృషి చేద్దాం.. గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తూ మన మధ్య ఐకమత్యాన్ని, సామరస్యాన్ని పెంచుకుందామని, అలాగే యువతరం స్వప్నాలను నెరవేరుద్దామని ప్రధాని అన్నారు. సత్యం, అహింస, సామరస్యంతో భారత్‌ను ఏకం చేసే మార్గాన్ని మహాత్ముడు మనకు చూపించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. బాపు జయంతి సందర్భంగా ఆయన శతకోటి వందనాలంటూ ఆయన నివాళులర్పించారు. చిరస్థాయిగా నిలిచిన మహాత్మాగాంధీ జీవితం మనలను కదిలిస్తుందని భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి గాంధీజీకి నివాళులర్పించారు.ఆయన అహింసా సందేశం.. ప్రపంచవ్యాప్తంగా సమానత్వం, న్యాయం కోసం ఓ ఆశాజ్యోతిని గాంధీజీ వెలిగించారన్నారు. మార్టిన్ లూథర్‌కింగ్, అమెరికా పౌర హక్కుల ఉద్యమంపై గాంధీజీ పెనుప్రభావం చూపించారని, ఆయన ఆదర్శాలకు ఎంతశక్తిఉందో చెప్పేందుకు ఇదే నిదర్శనమన్నారు.

# కొంపముంచిన గూగుల్ మ్యాప్ ఇద్దరు డాక్టర్లు మృతి

**తిరువంతపురం, అక్టోబరు 2:** కేరళలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గూగుల్ మ్యాప్‌ను అనుసరిస్తున్న కారు ఎడమవైపుకు వెళ్లాల్సి ఉండగా పొరపాటున నేరుగా వెళ్లడంతో కారు పెరియార్



నదిలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డాక్టర్లు మృతి చెందగా మరో ముగ్గురు మాత్రం సురక్షితంగా బయటపడ్డారని పోలీసులు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు డాక్టర్లతో పాటు మరో ముగ్గురు కలిసి హోరువానలో కారులో వెళుతున్నారు. వీరు కొచ్చిన్ నుంచి కొండగల్లూర్ గూగుల్ మ్యాప్ ఆధారంగా తిరిగి వెళుతుండగా వర్షం మరింత జోరుగా కురిసింది. మధ్యలో వారు ఎడమవైపు వెళ్లాలని మ్యాప్ సూచించగా వారు పొరపాటున నేరుగా వెళ్లిపోయారు. ఎదురుగా మొత్తం నీరు కనిపిస్తున్నప్పటికీ అక్కడ రోడ్డు నీటిలో మునిగి ఉంటుందని భావించి కారును అలాగే ముందుకు పోనిచ్చారు. కారు నీటిలోకి వెళ్లిన క్షణాల వ్యవధిలోనే ఒదులోకి జారుకుని పూర్తిగా మునిగిపోయింది. కారు మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు ఫోన్ చేయగా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వారిలో ముగ్గురు మాత్రం చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారని, వారిని స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. మిగిలిన ఇద్దరు మాత్రం ఆ నీటిలో గల్లంతయ్యారన్నారు. గజ ఈతగాళ్లు రంగంలోకి దిగి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా వారిద్దరు అప్పటికే మృతిచెందడంతో మృతదేహాలను మాత్రం వెలికితీశారు. మృతులు అద్వైత్ (29), అజ్మల్ (29) ఇద్దరూ కొచ్చిన్‌లో ఒకే ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# ఢిల్లీ పోలీసుల అదుపులో కరుడుగట్టిన ఐసిస్ ఉగ్రవాది

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కీలక ముందడుగు వేశారు. కరుడుగట్టిన ఐఎస్ఐఎస్ ఉగ్రవాది షానవాజ్ అలియాస్ షఫీ ఉజామా(32)ను అరెస్టు చేశారు. అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా



జాతీయ దర్యాప్తు సంస్థ లోగడే ప్రకటించింది. అతడి తలపై రూ.3 లక్షల రివార్డు ఉంది. పుణె ఐసిస్ మాడ్యూల్ కేసులో ఎన్ఐఎ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్నాడు. పుణె పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడి కోసం ఎప్పటి నుంచో వేట కొనసాగుతోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరిని కూడా ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి చెందిన షఫీ ఉజామా వృత్తిరీత్యా ఇంజనీర్, పుణె కేసులో పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడు ఢిల్లీలో తలదాచుకుంటున్నాడు. విదేశాల్లోని వారి ఆదేశాలకు అనుగుణంగా ఉత్తరాదిన ఉగ్రదాడులకు పన్నాగం పన్నినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఐఇడిల తయారీలో వినియోగించే పేలుడు పదార్థాలను అతడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. షఫీ ఉజామా, మరో ఇద్దరిని పుణె మాడ్యూల్ కేసులో కొత్రూడ్ పోలీసులు జులై 18న అరెస్ట్ చేశారు. పోలీసు వాహనం నుంచి షఫీ కిందకు దూకేసి తప్పించుకోగా, ఇన్నాళ్లకు మళ్లీ చిక్కాడు.

# నేడు సిద్దిపేటలో పట్టాలెక్కనున్న రైలు
## ప్రారంభానికి సర్వం సిద్ధం - రోజుకు రెండు మార్లు రాకపోకలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న రైలు కల నేటితో సాకారం కానుంది. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి రైల్వే మార్గంలో భాగంగా సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలు ఈనెల 3న ప్రారంభం కానుంది. రైల్వే ట్రాక్, స్టేషన్ల నిర్మాణం పూర్తి కావడంతో సిద్దిపేటకు పుష్-పుల్ డీజిల్ రైలు పట్టాలెక్కనుంది. దశాబ్దాల కాలంగా సిద్దిపేటకు రైలు కూత ఎన్నికల నినాదం మిగిలిపోవడంతో బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి రాగానే సిఎం కెసిఆర్, మంత్రి తన్నీరు హరీష్‌రావులు ప్రత్యేక చొరవ ఫలితంగా పనులు ముమ్మరంగా సాగాయి. సుమారు 1160 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే లైన్ పనులు చేపట్టి పూర్తి చేశారు. సిద్దిపేట నుంచి హైదారాబాద్ 116 కిలో మీటర్ల మేర రైలు ప్రయాణించనుంది. సిద్దిపేట నుంచి ప్రారంభమయ్యే రైలు దుద్దెడ, లకుడారం, కొడకండ్ల, గజ్వేల్, బేగంపేట, పోచారం, మనోహరాబాద్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, బొల్లారం, మల్కాజిగిరి స్టేషన్ల మీదుగా కాచిగూడకు చేరుకుంటుంది. సిద్దిపేటకు రైలు కూత వస్తుండడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలును ప్రారంభించడానికి సంబంధితశాఖ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. సిద్దిపేట నుంచి ప్రతి రోజు ఉదయం 6-45 గంటలకు, సాయంత్రం 5-45 గంటలకు బయలు దేరి హైదారాబాద్ వెళ్తుంది. ప్రస్తుతం డీజిల్ రైలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రయాణ సమయం 3 గంటలు పడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా సిద్దిపేట నుంచి రైలును ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిజామాబాద్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు త్వరలోనే రూ.150 కోట్లతో



ఎలక్ట్రిఫికేషన్ పనులు ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి అయితే సిద్దిపేట నుంచి గంటన్నరలోపే రైలు ప్రయాణంలో హైదారాబాద్‌కు చేరుకుంటారని వివరించారు.

త్వరలో సిద్దిపేట నుంచి బెంగూళురు, తిరుపతికి రైలే నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దశాబ్ధాల కాలంగా ఎన్నికల నినాదాలకే పరిమితమైన సిద్దిపేట రైలు కల నెరవేరడంతో మంత్రి హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు.



# దేశంలో కరోనా తాజా కేసులు -36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,874కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,411మంది కోలుకోగా 431మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,616కి చేరగా, 80,22,919మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,308కి చేరింది.అందులో 68,35, 244మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

# విమాన ప్రమాదంలో భారతీయ బిలియనీర్ సహా ఆరుగురు దుర్మరణం

**హరారే, అక్టోబరు 2:** జింబ్వాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో భారత సంతతికి చెందిన బిలియనీర్, ఆయన తనయుడితో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. భారత్‌కు చెందిన హర్పాల్‌సింగ్ రంధావా రియోజిమ్ పేరుతో మైనింగ్ కంపెనీని నిర్వహిస్తున్నారు. అలాగే నికెల్, రాగి తదితర లోహాలను శుద్ధి చేస్తుంటారు. జింబావ్వే రాజధాని హరారే నుంచి మురోవా వజ్రాల గనికి వెళుతుండగా ప్రైవేట్ జెట్‌లో వెళుతున్న సమయంలో మషావా ప్రాంతంలో విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఆరుగురు మరణించారు. ఈ ఘటనకు గురైన విమానాన్ని సెసెనా 206గా గుర్తించారు. ఈ సింగిల్ ఇంజిన్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, సాంకేతిక లోపంతో విమానం గాల్లో ఉన్న సమయంలోనే పేలిపోయినట్లు తెలుస్తున్నది. ఈ ఘటనలో హర్పాల్‌తో పాటు ఆయన తనయుడు, మరో



నలుగురు మృతి చెందారని రంధావా స్నేహితుడు, సినీనిర్మాతల హోప్‌వెల్ చినోనో తెలిపారు. అలాగే కంపెనీ సైతం ఓ ప్రకటన విడుదల చేసింది. విమాన ప్రమాదానికి కారణాలను తెలుసుకుంటున్నట్లు పేర్కొంది.



# యుఎస్‌లోని డెట్రాయిట్‌లో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబు అరెస్టును నిరసిస్తూసోమవారం వివిధ దేశాల్లో పార్టీ నాయకులు, చంద్రబాబు అభిమానులు నిరసన దీక్ష చేపట్టారు.. యుఎస్ఎలోని ఫిలాన్‌డెల్ ఫియాలో 'నారీ ఫర్‌నారా' కార్యక్రమం చేపట్టారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని చంద్రబాబుకు దీక్షకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. అదేవిధంగా డెట్రాయిట్‌లో తెలుగు శ్రేణులు, తెలుగువారు ప్రదర్శన నిర్వహించి చంద్రబాబు కుటుంబానికి తోడుగా మేం ఉన్నామంటూ నినాదాలు చేశారు. చంద్రబాబుకు వెంటనే విడుదల చేయాలని కోరారు. యుకెలోని బ్రిస్టాల్‌లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన చేశారు. లండన్ పార్లమెంట్ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 'సత్యమేవ జయతే' దీక్షను చేపట్టారు.. అక్రమంగా అరెస్టయిన చంద్రబాబు రాజ మహేంద్రవరం జైలులో చేసిన దీక్షకు సంఘీభావం తెలుపుతున్నామని ప్రకటించారు.. ఈ సందర్భంగా లండన్‌ను ఆందోళన చేసిన తెలుగువారిని కలిసినవారిలో యుకెలో భారత రాయబారి దొరైస్వామి, స్థానిక భారత సంతతి ఎంపి వీరేంద్ర శర్మ తదితరులు ఉన్నారు. జర్మనీ సెంట్రల్ లోకేషన్‌లో ప్రతిభ అనే తెలుగు ఉద్యోగి చంద్రబాబు నాయుడు దౌర్జన్యంగా అన్యాయంగా జైలులో పెట్టారని అన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లుకోసం ఉద్యమిస్తాం
## సామాజిక న్యాయ జెఎసి అధ్యక్షుడు ప్రొ.ప్రభంజన్‌యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మెడలు వంచైనా సరే చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టేందుకు దేశవ్యాప్తంగా బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సామాజిక న్యాయజేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 2023-2024లోపు



శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు రిజర్వేషన్‌లు సాధించాలనే సంకల్పంతో 101 మంది మేధావులు, సామాజిక-రాజకీయ ముఖ్యులతో రౌండ్‌టేబుల్ సమావేశం సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని, అన్ని విశ్వవిద్యాలయాల్లో, జిల్లా ప్రధాన కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించాలని, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ర్యాలీలు నిర్వహించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు కూడా రిజర్వేషన్‌లను కల్పించాలని, కులగణన వెంటనే చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. బీసీ రిజర్వేషన్‌లు సాధించుకునేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని 33 జిల్లాల్లోను డిమాండ్ల సాధన కోసం వివిధ రూపాల్లో ఆందోళన చేపడుతామని సమావేశం హెచ్చరించింది. ఈ సమావేశంలో వంగా రాములు గౌడ్, మేకపోతుల నరేందర్‌గౌడ్, బత్తుల సిద్దేశ్వర్, పిట్ల నాగేశ్‌మూదిరాజ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, వెన్నెపూజ పరుశురాజ్, సోగరా బేగం, దాసోజు లలిత, రోజా నేతా, ఆకుల పద్మ,నాగుల శ్రీనివాస్‌యాదవ్, ఎలిచాల దత్తాత్రేయ, నిమ్మల వీరన్న, బాలాజీ నాయక్, మేడి రమణ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# చర్చిపైకప్పు కూలి 10 మంది మృతి - 60 మందికిపైగా గాయాలు



**మెక్సికో, అక్టోబరు 2:** మెక్సికోలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ చర్చి పైకప్పు కూలి పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందది తీవ్రగాయాలపాలయ్యారు. తామౌలిపాస్ రాష్ట్రం సియుడాడ్ మదెరో నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక శాంటాక్రూజ్ చర్చి లో 100 మందికి పైగా స్థానికులు ప్రత్యేక ప్రార్థనలోన్ల పాల్గొన్నారు. ఆ సమయంలో చర్చి పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది తతీవ్రంగా గాయపడ్డారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. రంగంలోకి దిగిన సహాయ బృందాలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# బీహార్‌లో ఒబిసి, ఇబిసిలే 63 శాతం - కులగణన సర్వేలో వెల్లడి

**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లో కులగణన సర్వే నివేదికను ప్రభుత్వం విడుదల చేసింది. ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిపి రాష్ట్ర జనాభాలో 63 శాతంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఈ రిపోర్టును రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ వివేక్ సింగ్ సోమవారం విడుదల చేశారు. తాజా నివేదిక ప్రకారం బీహార్ రాష్ట్ర జనాభా దాదాపు 13.07 కోట్లు. వీరిలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతంగా ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల వారి వాటా 27.13 శాతంగా తేలింది. కులాలవారీగా చూస్తే ఒబిసి వర్గానికి చెందిన యాదవుల జనాభా అత్యధికంగా ఉందని నివేదిక తెలిపింది. మొత్తం రాష్ట్ర జనాభాలో వీరి వాటా 14.27 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. షెడ్యూల్డ్ కులాల జనాభా 19.7 శాతం. షెడ్యూల్డ్ తెగల జనాభా 1.7 శాతంగా నమోదైంది. జనరల్ కేటగిరీకి చెందిన వారి జనాభా 15.5 శాతంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం వీలుకాదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో తమ రాష్ట్రంలో ఈ ప్రక్రియ చేపడతామని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ గత ఏడాది జూన్‌లో ప్రకటించారు. ఈ యేడాది జనవరిలో కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది.



రాష్ట్రంలోని 38 జిల్లాల్లో, రెండు దశల్లో ఈ ప్రక్రియ పూర్తి చేశారు. అయితే, కులగణను వ్యతిరేకిస్తూ పాట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. న్యాయస్థానం వాటిని కొట్టివేస్తూ సర్వేకు అనుమతించింది. దీంతో ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. కులగణన నివేదిక నేపథ్యంలో అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు నితీశ్‌కుమార్ సోమవారం మీడియాతో అన్నారు.

# ద్వారకాతిరుమల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్,జడ్పీ సీఈవో రవి కుమార్,ద్వారకాతిరుమల మండల పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్నబాబు స్థానిక నాయకులు,సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ద్వారకాతిరుమల మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్నబాబు అధ్యక్షతన ఘనంగా జరిగిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు. ఈ సందర్భంగా ద్వారకాతిరుమల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత బొండాడ వెంకన్నబాబు గారు మాట్లాడుతూ బ్రిటీష్ వారి బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు అహింసాయుతంగా పోరాటం చేసిన మహాత్మగాంధీ పోరాటం నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.గాంధీజీ ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి



వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు.గ్రామ స్వరాజ్యం ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందన్నా గాంధీ ఆశయాన్ని ఆచరణలో పెడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్థానిక పీహెచ్సీలో శానిటైజేషన్ వర్కర్లకు వారి ఆరోగ్యం సంరక్షణకై ఏర్పాటు చేసి క్యాంపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండలం యువనేత బొండాడ వెంకన్నబాబు, స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ రాజబాబు, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ గుర్రాల లక్ష్మణ్,ఎండిఓ తిరుపతిరావు,ఎమ్మార్వో సతీష్,ఈ ఆర్డీఓ సుబ్బరాయన్,స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు,స్థానిక సర్పంచ్ కుంటం స్వర్ణలత, నారాయణపురం సర్పంచ్ దిలీప్,ఐ.యస్ జగన్నాధపురం సర్పంచ్ పసుపులేటి ఏసుబాబు,వెంకట కృష్ణాపురం సర్పంచ్ శ్రీను,మండల ముఖ్య నేతలు, స్థానిక నాయకులు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఖైదీలు సత్ప్రవర్తనతో విడుదలై సమాజంలో గౌరవంగా జీవించండి

### -జిల్లా జైల్లో ఖైదీల సంక్షేమ దినోత్సవం పాల్గొన్న పాల్గొన్న జిల్లా జడ్జి, కలెక్టర్, న్యాయమూర్తులు





**ప్రభాతవార్త-ఏలూరు :** జైలు జీవితం అనుభవించి సత్ప్రవర్తనతో ఖైదీలు విడుదలై సమాజంలో గౌరవంతో బతకాలని జిల్లా జడ్జి సిహెచ్. పురుషోత్తమ కుమార్ హితవు పలికారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఏలూరు జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవంలో గాంధీ విగ్రహానికి జడ్జి పురుషోత్తం, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటష్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా

8వ పేజీలో

# సత్ ప్రవర్తన గాంధీ మార్గం




ప్రభాతవార్త ....నరసాపురం: గాంధీ జయంతి సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది "జైలులో ఉన్న ముద్దాయిలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో జీవించాలని, మార్పు చెందిన మనస్సుతో పరిపూర్ణమైన వ్యక్తిగా సమాజంలో జీవించాలని, క్షణికావేశాలకు లోనై ఎటువంటి నేరాలకు పాల్పడరాదని, డ్రగ్స్ గంజాయి వినియోగం కలిగి ఉండడం వంటి నేరాలకు పాల్పడి శిక్షార్హులైతే వారితో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలు కూడా నాశనం అవుతాయని, న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత లేని వారు జైలు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సంస్థ తరఫున ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని" నరసాపురం పదవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ పి. విజయ దుర్గ అన్నారు.అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా సబ్ జైలులో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు విజయ దుర్గ ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీజి ఆశయాల గురించి, సత్ప్రవర్తన గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి . శ్రీనివాసరావు, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి . శ్రీనివాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, సంస్థ సభ్యులు యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, సీనియర్ న్యాయవాది నారిన శ్రీనివాసరావు, ఉచిత న్యాయవాదులు నక్కా ఆనందబాబు, శిరీష, సంస్థ సంఘ సేవకులు కుమార్, టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ . ప్రసాద్, జైలు సూపరింటెండెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ముద్దాయిలు సత్ప్రవర్తన కలిగి ఉంటామని, ఇకపై నేరాల చేయమని జైలు సూపరింటెండెంట్ ద్వారా ముద్దాయిలతో ప్రతిజ్ఞ చేయించారు. జైలు పరిసరాలను, వంట గదిని, స్టోర్ రూమ్ ను న్యాయమూర్తులు తనిఖీ చేశారు.



# జనసేన ఆధ్వర్యంలో జాతిపిత జయంతి

ప్రభాతవార్త నర్సాపురం: గాంధీజీ జయంతి సందర్భంగా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద వేడుకలు నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, పీఏసీ సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ మహాత్మా గాంధి గారు స్వాతంత్ర్యం కోసం చేసిన ఉద్యమాలు మరువలేనివి అని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ మరువలేని త్యాగాలు చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపికృష్ణ, గంటా కృష్ణ, నిప్పులేటి తారక రామారావు, ఆకుల వెంకటస్వామి,తోట అరుణ ,తోట నాని, కొట్టు రామాంజనేయులు ,బొమ్మిడి కృష్ణమూర్తి, రావూరి సురేష్, పోలిశెట్టి గణేశ్వరరావు,కొల్లు జయరాజు, ఉప్పులూరు రాంబాబు, పసుపులేటి అభి,దాసరి కృష్ణజి



,బొక్క చంటి ,అయితం చిన్ని ,గ్రంధి నాని, గన్నాబత్తుల దుర్గాప్రసాద్, దేశినీడి గంగాధర్, యాతం మహేష్, దుసనపూడి సత్యనారాయణ, ముక్కుగిరి మరియు నియోజకవర్గ నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

# మంత్రి కారుమూరి పుట్టిన రోజు వేడుకలు

అత్తిలి –అక్టోబర్ 2( ప్రభాత వార్త ): రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అయన కుమారుడు సునీల్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు తణుకులో నిర్వహించారు .ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాధ్ , కౌరు శ్రీనివాస్ , డిసిసిబి చైర్మన్ నరసింహరాజు , టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రాము , మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణం రాజు తదితరులు మంత్రి నాగేశ్వరరావు ను , సునీల్ కుమార్ ను అభినందించారు .



# రిలే దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి

అత్తిలి –అక్టోబర్ 2( ప్రభాత వార్త ):స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో 20వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తో పాటు నియోజకవర్గ క్షత్రియ సోదరులు పాల్గొన్నారు. రాధాకృష్ణ కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్ కండువా కప్పి దీక్షను ప్రారంభించారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గాంధీజీ స్వతంత్ర భారతదేశం కోసం పోరాటం చేసే ఈ దేశ ప్రజలందరికీ బ్రిటిష్ పాల నుంచి విముక్తి కలిగించి జాతిపితగా ప్రతి ఒక్కరి గుండెల్లో సుస్థిరంగా స్థానం సంపాదించుకున్న వ్యక్తి మహత్మ గాంధీ అని అన్నారు.దేశంలో గ్రామ స్వరాజ్యం కోసం కలలు కన్నవ్యక్తి మహాత్మా గాంధీ అని గ్రామాలు బాగుంటే దేశం బాగుంటుందని గ్రామాల్లో ప్రజల జీవన ప్రమాణాలు బాగుంటే దేశంలో ప్రజల జీవన ప్రమాణాలు బాగుంటాయని నమ్మినటువంటి వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. ఈరోజు దురదృష్టవశాత్తు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వచ్చి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తూట్లు పొడిచారని అన్నారు. పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్ననిధులను వేరే పథకాలకు మళ్లించేసి వాటిని గ్రామాల అభివృద్ధి కాకుండా వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం వాడుకొంటున్నారని అన్నారు.గ్రామాల్లో సర్పంచులకి ఎటువంటి అధికారాలు లేకుండా



ఎటువంటి పనులు చేయించుకోలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు పై పెట్టినటువంటి తప్పుడు కేసులు కేవలం కక్షపూరితంగా రాజకీయ కుట్రతో పెట్టినటువంటి కేసులని అన్నారు. సుప్రీంకోర్టులో చంద్రబాబు నాయుడు కి న్యాయం జరుగుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని అందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. సాయంత్రం 5.00 గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో అడ్డాడ శ్రీనివాసరాజు, అల్లూరి ధనరాజు, పెనుమర్తి వెంకటకృష్ణం రాజు, ముదునూరి బలకృష్ణం రాజు, నంబురి చంద్రరాజు, నడింపల్లి శ్రీనివాసరాజు, చెరుకూరి ప్రసాద్ రాజు, దండు గణపతి రాజు, భూపతిరాజు వెంకటరాజు, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్, నర్సాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉన్మాది చేతిలో హతమైన కానిస్టేబుల్

- కానిస్టేబుల్ నరేంద్ర మృత్యువాత
- -న్యాయం చేస్తామన్న ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ , జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి
- -నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- -మృతిని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం - 30 లక్షలు ఎక్స్ గ్రేషియా
- -మృతదేహాన్ని సందర్శించిన నూజివీడు, తిరువూరు ఎమ్మెల్యేలు
- -ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు











కానిస్టేబుల్ (ఫైల్ ఫోటో ) 34



ఉలస రామకృష్ణ (నిందితుడు)

ఆగిరిపల్లి, నూజివీడు: ప్రభాతవార్త వినాయక నిమజ్జనం ఉత్సవాల్లో శనివారం అర్ధరాత్రి ఉల్లాస రామకృష్ణ మద్యం సేవించి దాడి చేయడంతో తీవ్ర గాయాలై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ నరేంద్ర తుది శ్వాస విడిచారు. సోమవారం మృతదేహాన్ని నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీస్ శాఖ అధికారులు , తోటి సిబ్బంది సందర్శనార్థం ఒక గంట పాటు ఉంచారు. ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ , జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి పట్టణ పోలీస్ స్టేషన్లు చేరుకుని మృతి దేహానికి నివాళు లర్పించి కానిస్టేబుల్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. అనంతరం డిఐజి మాట్లాడుతూ పోలీస్ శాఖ నరేంద్ర కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని , బాధిత కుటుంబానికి రావలసిన అన్ని ప్రయోజనాలను వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని , రాష్ట్ర డిజిపి ద్వారా వారి యొక్క కుటుంబ సభ్యులను అక్కడకు తీసుకువెళ్లి ముఖ్యమంత్రి సమక్షంలో రూ. 30 లక్షల రూపాయల ప్రకటించిన ఎక్స్ గ్రేషియా ఇప్పించడం జరుగుతుందని అన్నారు. నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో కానిస్టేబుల్ నరేంద్ర మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. నరేంద్ర స్వగ్రామం ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు కాగా ఆ గ్రామం నుంచి భారీగా బంధువులు, గ్రామస్తులు తరలివచ్చారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బంధువులు మాట్లాడుతూ ఏదో కక్షతోనే కావాలని కానిస్టేబుల్ నరేంద్ర ను హత్య చేయడం జరిగిందని, ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని డీఎస్పీ స్థాయి అధికారితో ఒక కమిటీ ఏర్పాటు చేసి నిజ నిర్ధారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. కానిస్టేబుల్ బంధువులు జరిగిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంఘటన ప్రదేశానికి నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు చేరుకుని కానిస్టేబుల్ మృతి పై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నరేంద్ర గతంలో చాట్రాయి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసినప్పుడు తాము గడపగడప కార్యక్రమానికి వెళ్లేవారుమని అన్నారు. కానిస్టేబుల్ నరేంద్ర ఆ సమయంలో తమతో పరిచయం ఉందన్నారు. సౌమ్యుము, మంచి వ్యక్తిత్వం కలిగిన వాడని ఎమ్మెల్యే అన్నారు. ఆగిరిపల్లి స్టేషన్ లో కూడా తమ విధులను నిబద్ధత చేసేవాడని పేర్కొన్నారు. ఇటువంటి మంచి వ్యక్తికి అకాల మరణం రావడం ముఖంతో బాధ కలిగించిందన్నారు. పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి బాధిత



కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. కానిస్టేబుల్ నరేంద్రకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారునికి మూడేళ్ల వయసు కాగా, కుమార్తెకు ఏడు నెలలు, బాధితులు ఆస్పత్రిలో మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది. మృతుని స్వగ్రామమైన పోలిశెట్టిపాడుకు మృతదేహాన్ని తరలించి పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ , సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వాహన మిత్ర కింద ఏలూరు అసెంబ్లీలో 1,628 మందికి 1,62,80,000 లబ్ధి

ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర రవాణారంగ చరిత్రలో వాహన మిత్ర పథకం అధ్యక్షులు, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని పేర్కొన్నారు. వైయస్సార్ మ్యాక్సీ, క్యాబ్ ల డ్రైవర్లు 1,628 మందికి వాహన మిత్ర పథకంలో భాగంగా చేకూరిందని అన్నారు. మొత్తం ఐదు విడతల్లో సుమారు సుమారు రూ. 8 అన్నారు. ఈ మేరకు ఒక్కొక్క వాహనదారునికి 50 వేల రూపాయల లబ్ధి చితంగా బీమా సౌకర్యం కల్పించామని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులు వారి సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆశీర్వదించాలని ఆయన కోరారు.



విప్లవాత్మక ముందడుగు అని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా వాహన మిత్ర పథకంలో భాగంగా ఏలూరు నియోజకవర్గం వ్యాప్తంగా టాక్సీ, ఆటో, 1,68,80,000 ( ఒక కోటి, అరవై ఎనిమిది లక్షల, ఎనభై వేల రూపాయలు) లబ్ధి కోట్ల రూపాయలకు పైగా ఆయా వాహనదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని చేకూరిందని అన్నారు. వైఎస్సార్ భీమా పథకం ద్వారా అర్హులైన వారందరికి ఉ ఈ దేశ ప్రగతికి మూల స్తంభాల వంటి వారని, వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటునిస్తూ అన్నారు. వివక్షకు తావు లేకుండా అన్ని వర్గాలకు మేలు చేస్తున్న తమ ప్రభుత్వాన్ని

# చంద్రబాబు అరెస్టుకు నిరసన -పాల్గొన్న రామ్మోహన్ రావు నాయుడు




ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం నియోజవర్గంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు గారి ఆధ్వర్యంలో , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజు రామ్మోహన్ నాయుడు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పట్టణం మరియు మొగల్తూరు మండలం నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, గుబ్బల నాగరాజు ,కొప్పడ రవీంద్రనాథ్ ఠాగూర్ ,కొల్లు పెద్దిరాజు, కత్తి మండ ముత్యాలరావు ,పొన్నాల నాగబాబు ,సఖినేటిపల్లి ఆదినారాయణ, పోనపల్లి త్రినాథ్ వడియార్, బుర్ర చిన్నయమ్మ, కౌరు నాగేశ్వరరావు, కుమార్ బాబు, కొల్లాటి పెంటయ్య, పాల గోపాలం, జంపన దొరబాబు, కాపా శ్రీను ,జక్కం కాశి ,కటకం శెట్టి పెద్దిరాజు ,కౌరు బుచ్చిబాబు, లక్కు శ్రీను, సంకు భాస్కర్ నాయుడు ,భోగి రెడ్డి ముత్యం, పెనుగొండ శివన్నారాయణ ,విష్ణు, సఖినేటిపల్లి చరణ్ తేజ పెనుగొండ సాయి ,కొలపర్తి శివకృష్ణ ,దొంగ మురళి ,గుగ్గిలపు బుజ్జిబాబు, చెల్లుబోయిన రమేష్, మిరియాల వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి నాగేశ్వరరావు ,పాలూరి బాబ్జి ,జి రామకృష్ణ ,పాల రాంబాబు ,మామిడి శెట్టి సత్యనారాయణ ,పంపన భగవాన్ ,రేవపద్మారావు, మల్లాడి మూర్తి ,షేక్ హుస్సేన్, గుడాల నాని, బస్వాని నాగవేణి, రామకృష్ణ ఆర్కే, బసవని ఏడుకొండలు, గుబ్బల వెంకటేశ్వరరావు, బల్ల శ్రీను ,బర్రె మురళి ,కుమార్ రాజు ,కొల్లాటి మూల స్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు



# ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా వదిలి పెట్టాలి- స్వచ్ఛతకు అది మొదటి మెట్టు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం అక్టోబరు 02 ప్రభాతవార్త : స్వాతంత్రం కోసం ఎందరో అమర వీరులు త్యాగాలు చేశారు పూజ్య బాపూజీ జీవితం ఎంతోమందికి స్ఫూర్తి చరిత్రలో ఆయన పేరు స్థిర స్థాయిగా నిలిచి ఉంటుంది ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు అక్టోబరు 2 న గాంధీ జయంతి సందర్భంగా సోమవారం నరసాపురం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలో వార్డు సచివాలయాలు సిబ్బంది, వాలంటీర్లు, పురపాలక శాఖ సిబ్బంది, తో కలసి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బస్ స్టాండ్ ఆవరణ నుండి మెయిన్ రోడ్డు గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాటన్ పార్కుకు చేరుకున్నారు. ఉద్యోగస్తులు ప్రజా ప్రతినిధులు తో కలసి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులుగా ఉన్న మనం అందరి బాధ్యత పరిసరాలను శుభ్రముగా ఉంచి ఎన్నో అనారోగ్యాలికి కారణం అవుతున్న ప్లాస్టిక్ ను నిషేధించిన రోజునే గాంధీజీకి నిజమైన నివాళులు అర్పించిన వారుము అవుతామన్నారు. ప్లాస్టిక్ వాడకమును పూర్తిగా నిషేధించి భావితరాల వారికి స్ఫూర్తిగా నిలుద్దామని ఆయన అన్నారు. పార్కును ఆహ్లాదము గా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

**సచివాలయం సిబ్బంది సేవలు మరువలేనివి చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహరెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంతో ప్రతిష్టాత్మక స్థాపించిన సచివాలయం వ్యవస్థ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నరసాపురం పట్టణం వార్డు సచివాలయాలు సిబ్బంది కాటన్ పార్కు వద్ద ఏర్పాటుచేసిన



కేక్ కటింగ్ కార్యక్రమంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ కమిషనరు కె.వెంకటేశ్వరరావు,పాల్గొని కేక్ కట్ చేశారు. వారికి సచివాలయం సిబ్బంది దృశ్యాలతో



సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య మును సహకారం చేయుటకు గ్రామం, వార్డు, సచివాలయాలు ఏర్పాటు చేసి దీని ద్వారా ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చి సత్వర సేవలను, ఎన్నో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సచివాలయం సిబ్బంది ద్వారా అందేలా చేస్తున్న ముఖ్యమంత్రికి, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చీఫ్ విప్ క్యాంపు కార్యాలయం వద్ద పట్టణ నాయకులు ఏర్పాటుచేసిన గాంధీ చిత్రపటానికి చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు షేక్ బుల్ మస్తాన్, కౌన్సిలర్లు కేసరి గంగరాజు, సిర్ర కాంతమ్మ, కోఆప్షన్ సభ్యులు వై కే ఎస్, భరత్. గోరు సత్తిబాబు, నాయకులు ఉంగరాల మురళి, భూసారపు జై ప్రకాష్, దొంగ మురళీకృష్ణ మున్సిపల్ శాఖ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో "సేవ్ జర్నలిజం డే"

నిడదవోలు అక్టోబర్ 2 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) పిలుపు మేరకు సేవ్ జర్నలిజం డే నిర్వహించి గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నిడదవోలు అధ్యక్షులు పట్టపగలు ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన నిజమైన జర్నలిస్టులను గుర్తించాలని పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు, బీమా పథకాన్ని వర్తింపచేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,కరోనాతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే జీవో అమలును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాత్రికేయులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయంలో



వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రకాష్, కే ఎస్ దుర్గారావు,వసంత రాజు, గంగాధర్ ,శంకర్, పాలేటి రాజశేఖర్ జావిద్, ఎస్.కె సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎన్ కళాశాల డిగ్రీ ఫలితాలు విడుదల

నరసాపురం ప్రభాతవార్త : స్థానిక శ్రీ వై యన్ కళాశాల అటానమస్ రెండు మరియు నాలుగు సెమిస్టర్ల డిగ్రీ ఫలితాలు నేడు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎక్జిక్యూటివ్ మెంబర్ అయిన డా. షేక్ సులేమాన్ చేతుల మీదుగా ఈ ఫలితాల సి,డి. ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " జీవితంలో కష్టపడి, ఇష్టపడి పనిచేసినట్లైతే మనం ఎక్కడకు వెళ్ళినా అది మనకు ఉపయోగపడుతుందే తప్ప వృధా పోదు. నేను ఈ కాలేజీలో పదహారు సంవత్సరాల పాటు అనేక పనులు చేసి బయటకు వెళ్ళాక అక్కడ నాకు ఈ అనుభవం బాగా ఉపయోగపడి, ఎన్నో పదవులను అలంకరించి, 33 దేశాలు తిరిగి రిటైరయ్యాను. కానీ ఇంకా నాలో పనిచేయాలన్న కోరిక తీరక అనేక పనులను చేస్తూ, పర్సనాలిటీ మరియు స్కిల్ డెవలప్ మెంట్ పై ఒక పుస్తకం వ్రాయగా, అది ఈ రోజున ఆర్థికంగా నాకు ఎంతో సంపాదించి పెడుతుందంటే కారణం కేవలం ఈ వై ఎన్ కళాశాల మరియు డా. చినమిల్లి అనడంలో నేను ఎంత మాత్రం సందేహించను, కాబట్టి మీరంతా మనుషులను కాకుండా అక్కడ ఉండే పదవులను మరియు సంస్థ ను ప్రేమించినట్లైతే మీరు ఎక్కడ ఉన్నా అదే మిమ్మల్ని ఎత్తుకు తీసుకెళుతుందని " చెప్పారు. ఈ సంధర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ, " పనే భగవంతుడు అని భగవద్గీత చెపుతుందని, పనిని మనం ఏకాగ్రత తో మనస్ఫూర్తిగా చేస్తే అదే మనకు అండగా ఉంటుందని" అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.పి.వి.అప్పారావు డిగ్రీ ఫలితాల గురించి వివరిస్తూ, డిగ్రీ రెండవ సెమిస్టర్ లో బి.ఎస్సీ. విభాగంలో 80%, బి.ఎ. విభాగంలో 95%, బి.కాం. విభాగంలో 71%, బి.బి.ఎ. విభాగంలో 80% ఉత్తీర్ణత ఉందని, అదేవిధంగా, నాల్గవ సెమిస్టర్లో బి.ఎస్సీ. విభాగంలో 61%, బి.ఎ. విభాగంలో 48%, బి.కాం. విభాగంలో 66%, బి.బి.ఎ. విభాగంలో 77% ఉత్తీర్ణత పొందారని ప్రకటిస్తూ, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. తదనంతరం డా. సులేమాన్ ను కళాశాల మేనేజ్మెంట్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డా. పొన్నపల్లి శ్రీ రామారావు, కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, జి.బి.మెంబర్, డా. అందే రామ సతీష్, కోటిపల్లి వేంకటేశ్వరరావు, కళాశాల ఏకడమిక్ మరియు రీసర్చ్ ఎడ్వైజర్ ఆర్.వి. సుబ్బారావు,



పి.జి.ఇంచార్జ్ డైరెక్టర్ డా. రంగినీడి పార్థసారథి, ,కళాశాల వైస్-ప్రిన్సిపల్స్ డా.చింతపల్లి కనకారావు, బెజవాడ వెంకటరత్నం, పి జి డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ హెచ్.ఆర్.డి. డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాస్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం

చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 2: తలపూడి పట్టణ బిజెపి పార్టీ ఆఫీసుకు సోమవారం విచ్చేసిన ముఖ్య అతిథులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ( తపన చౌదరి) మాట్లాడుతూ బిజెపి పార్టీని బలోపేతం చేయాలని అందరూ కలిసికట్టుగా బిజెపి పార్టీని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లాలని కార్యవర్గ సభ్యులకి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు బిజెపి ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ . మనం పెట్టుకున్న మీటింగులు సమావేశాలు సభలు వెంటనే మెసేజ్ ల ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియపరచాలని ఈ సమావేశంలో ముఖ్యంగా తెలిపారు 2024 ఎన్నికలలో బిజెపి పార్టీ నీ బలవంతం చేసేలా ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త నడుం బిగించి పనిచేయాలని అన్నారు చేసుకోవాలని కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సిరంగు ప్రసాద్ మరియు రూరల్ అధ్యక్షులు తాటిపర్తి శ్రీనివాసరావు



ఏలూరు జిల్లా స్వచ్ఛభారత్ కో కన్వీనర్ దూదిగం వెంకట రామ్మోహన్ రావు టౌన్ ప్రధాన కార్యదర్శి బర్మా శశి. మొదలగు కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# 4న బుట్టాయగూడెంలో జగనన్నకు చెబుదాం



బుట్టాయగూడెం, అక్టోబరు 2, (ప్రభాతవార్త) : ప్రతీ బుధ, శుక్రవారాలు మండల స్థాయిలో జేకేసీ (గ్రీవెన్స్) డే నిర్వహించాలని భాగంగా బుట్టాయగూడెం మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 4వ తేదిన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుట్టాయగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. బుట్టాయగూడెం మండల ప్రజలు తమ సమస్యలు తెలియజేయవచ్చని తెలిపారు. మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో అందరూ జిల్లా అధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.

# జంగారెడ్డిగూడెంలో సేవ్ జర్నలిజం డే

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐజేయు పిలుపు మేరకు జంగారెడ్డిగూడెంలో గాంధీ జయంతి రోజున సోమవారం సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని ఏపీయుడబ్ల్యుజే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తొలుత ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వాసా సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్‌లు కేశిరాజు వెంకటరమణారావు, వి.శ్రీనివాస్‌లు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాసా సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో మీడియా రంగంపై ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలను



పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డివి.భాస్కరరావు, జర్నలిస్టులు కేవీ.రమణారావు, వాసు శ్రీనివాస్, ఎం.గంగరాజు (ఎంజీఆర్), కే.పూర్ణచంద్రరావు, నండూరి కిషోర్, కే.వెంకట్, కే.రాజేష్, చందు తదితరులు పాల్గొన్నారు.


# బల్లిపాడులో గాంధీ విగ్రహావిష్కరణ

అత్తిలి –అక్టోబర్ 2( ప్రభాత వార్త ):బల్లిపాడు మదన గోపాల్ మోడల్ స్కూల్లో గాంధీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. యమ్. పి. పి.మక్కా సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆకుల పండుస్వామి, ధన్మూరి తాతాజి, గుబ్బల అంజనేయులు, తోట వెంకటేశ్వరరావు, తలారి శ్రీనివాస్, పాఠశాల సొసైటీ అధ్యక్షులు నీలం శివకృష్ణ, హెచ్. యమ్. బాడిగ నాగేశ్వరావు, ఆకుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విగ్రహదాత, కవి, రచయిత,చిత్రకారుడు,గాయకుడు, తమ్మా సత్యనారాయణ ను ప్రిన్సిపాల్ తిరుపతి శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



## మద్దిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి మల్లిఖార్జునరావు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారిని సోమవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి టి.మల్లిఖార్జునరావు కుటుంబ సమతేంగా విచ్చేసి దర్శించుకున్నారు. వారిని ఆలయ అర్చకులు, పర్యవేక్షకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ మండపం వద్ద వేద పండితులు, వేదాశీర్వచనాలు అందజేసి వారికి స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్‌జడ్జి సీహెచ్.కిషోర్‌కుమార్ ఉన్నారని ఆలయ



కార్యనిర్వహణాధికాకి ఆకుల కొండలరావు తెలిపారు.

# పారిజాతగిరిలో న్యాయమూర్తి పూజలు



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామివారిని హైకోర్ట న్యాయమూర్తి మల్లిఖార్జునరావు,వారి కుటుంబ సభ్యులు, భీమడోలు కోర్టు జడ్జి టి.హృసిక్, జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి కిషోర్‌కుమార్‌లు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమామారాచార్యులు, రుషికేష్ ఆచార్యులు, రాఘవాచార్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, సన్మానించారు. జంగారెడ్డిగూడెం పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

# జర్నలిస్టులు సమస్యలపై ఆందోళన

పాలకొల్లు ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల హక్కులు కాలరాచస్తున్నాయని పాలకొల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఎపియుడబ్లుజె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాలకొల్లు ప్రెస్ క్లబ్ సమావేశం విన్నకోట వెంకట రమణ అధ్యక్షతన జరిగింది. మీడియాకు విరివిగా అక్రెడిటేషన్ లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తహశీల్దార్ సిహెచ్ పెద్దిరాజు కు వినతి పత్రం సమర్పించారు. ఆందోళనలో కార్యదర్శి ఎంఎన్వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పిటి



వెంకటేశ్వరరావు, మండెల అప్పలరాజు, కాగిత సూర్య నారాయణ, సంకు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడవాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో అందరూ నడవాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ జయంతి నిర్వహించారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే ఎలీజా, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పట్టణ పార్టీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే ఎలీజా, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, వందనపు వెంకటేశ్వరరావు, గూడపాటి రాధాకృష్ణ, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు మాట్లాడారు. సభలో మాజీ ప్రధాని



లాల్ బహదూర్ శాస్త్రికి ఎమ్మెల్యే ఎలీజా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు, ఎల్‌వీఆర్, నేకూకి కిషోర్, ఉగ్గం ప్రసాద్, కఠారి వాసు, దొంతు మాధవ్, తడికమళ్ళ మురళీ, వెంపా ఐజీ, చలమాల శ్రీనివాస్, భావన రుషి, గెద్దాడ శ్రీను, షేక్ అమీర్, డేవిడ్, కాసర సురేష్‌రెడ్డి, కంచర్ల విష్ణు, రొంగల నాగేశ్వరరావు, కనపర్తి రాజేష్, గంజి వినోద్, వాసా రామకృష్ణ, పెసరగంటి త్రిమూర్తులు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

పెనుమంట్ర, అక్టోబర్–02, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు కూడలిలో మానవత అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి శాంతి అహింస, సత్యం ఈ మూడు ఆయుధాలే గాంధీజీని మహాత్ముని గా చేశాయని వక్తలు అన్నారు. ముఖ్య అతిథులుగా మారుటేరు గ్రామ సర్పంచ్ శ్రీమతి మట్టకుమారి రాము, జెడ్పీటీసీ శ్రీమతి కర్రి గౌరీ సుభాషిణి, ఉపసర్పంచ్ కర్రి వేణు బాబు, ఎంపీటీసీ కర్రి అనురాధా జోగిరెడ్డి, డాక్టర్ పోడూరు కృష్ణమూర్తి, అతిధులుగా వచ్చారు. సర్పంచ్ శ్రీమతి మట్టా కుమారి మాట్లాడుతూ హక్కులకు సిసలైన మూలం విధినిర్వహణ, మనమందరం గనుక మన విధులను సక్రమంగా నిర్వర్తించినట్లయితే హక్కును పొందడం దూరం కాజాలదు అన్నారు. విధులు నిర్వర్తించకుండా హక్కులు వెంట మనం పరిగెడితే అవి అగమ్యా గోచరంగా మన నుండి తప్పించుకుంటాయి అని అన్నారు. విధులు సవ్యంగా సక్రమంగా నిర్వర్తించే వ్యక్తి కి హక్కులు వాటి అంతట అవే సమకూరుతయని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా సెక్రెటరీ కొత్త సత్యనారాయణ మూర్తి, పెనుమంట్ర



మానవత కార్యదర్శి బండి ప్రసాద్, కోశాధికారి శ్రీనివాసులు మురళీకృష్ణ కార్యవర్గ సభ్యులు దొంగ జయ దుర్గారావు, చిర్ల వంశి రెడ్డి, పడాల జగన్నాథ్ రెడ్డి, శిరం విశ్వనాథం, చదువుల నరేంద్ర, జనసేన నాయకులు అలీ, యు టి ఎఫ్ రాష్ట్ర నాయకులు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు, రిక్షా కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం మార్టేరు, నెగ్గిపూడి గ్రామ పంచాయితీ కార్యాలయం ల వద్ద సర్పంచ్ లు అధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు పండ్లు పంచి పెట్టారు.

## నేటి నుండి ఏలూరులో "జగనన్న ఆరోగ్య సురక్ష" వైద్య శిబిరాలు ఏర్పాటు : ఆళ్ల నాని



**ప్రభాతవార్త–ఏలూరు :** పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వారి అనారోగ్య సమస్యలకు ఉచితంగా చికిత్స అందించే ఉన్నతమైన ఆశయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ మేరకు ఏలూరు నియోజకవర్గంలో ఈ నెల 3వ తేదీ నుంచి 13 వరకు ఆయా ప్రాంతాల్లోని పట్టణ ఆరోగ్య కేంద్రాల వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులలో నిపుణులైన వైద్యులు పాల్గొని, రోగులను పరీక్షించి వారికి అనుగుణమైన మందులను ఉచితంగా అందిస్తారని అన్నారు. అవసరమైన టెస్టులను సైతం ఉచితంగా చేస్తారని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలంతా జగనన్న సురక్ష క్యాంపులను సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా మాజీ కేంద్రమంత్రి కావూరి జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త–ఏలూరు : మాజీ కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ కావూరి సాంబశివరావు 80వ జన్మదిన వేడుకలు ఏలూరు లోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కావూరి సాంబశివరావు పుట్టినరోజు సందర్భంగా జిల్లా బిజెపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం జిల్లా బిజెపి అధ్యక్షులు సిహెచ్ విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి కావూరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో పర్యటించి గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏలూరు పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కావూరి సాంబశివరావు అని అన్నారు. కావూరి ఆశీస్సులతోనే తాను రాజకీయ రంగ ప్రవేశం చేశానని ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని



కోరుకుంటున్నట్లు గారపాటి చౌదరి తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడేరు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ తదితరులు మాట్లాడుతూ ఎంత ఉన్నత స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి కావూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్, నడపన దాన భాస్కర్, బర్మా లక్ష్మణరావు, లక్కోజు అనిల్ ఆచార్య, మత్తి శ్రీనివాస శాస్త్రి తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

చింతలపూడి వికాసాంధ్ర అక్టోబర్ 2.....చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు చింతలపూడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విస్సంపల్లి సుందర్రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసారు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా విస్సంపల్లి సుందరరావు మాట్లాడుతూ స్వాతంత్రం తీసుకురావడంలో జాతిపితమహాత్మా గాంధీ ఎన్నో స్వాతంత్ర ఉద్యమాలు చేసి క్విట్ ఇండియా ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం వంటి మార్గంలో బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన మహానుభావుడు లాల్ బహదూర్ శాస్త్రి అల్లూరి సీతారామరాజు మరియు అటువంటి మహానుభావులు అందరూ కూడా ప్రాణ త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగింది అని అన్నారు స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని అన్నారు కొనకళ్ల కృష్ణమూర్తి



శంకు ప్రసాద్ పలువురు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో పింగుల సుబ్బారావు టీ పోతురాజు సుబ్బారావు చంద్రం సుందరం పలువురు అభిమానులు పాల్గొన్నారు

# లోకేష్ దీక్షకు సంఘీభావం

చాట్రాయి, అక్టోబర్ 2, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిల నిరసన దీక్షకు చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో సంఘీభావం తెలియ చేస్తూ దీక్షలు చేశారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారు అంటూ వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేస్తూ లోపల గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరాహార దీక్షలు చేపట్టారు. మండలంలోని చనుబండ గ్రామంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష పాల్గొన్న వారికి ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు రామచంద్రరావు, చీకటి చెన్నారావు, పర్సా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన చాట్రాయిలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. చీపురుగూడెం లో బొట్టు రామచంద్రరావు, చీకటి చెన్నారావు మండలపు జగదీష్ ల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. జనార్ధనవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.

# పచ్చదనం పరిశుభ్రత వల్లే ఆరోగ్యం

చాట్రాయి, అక్టోబర్ 2, ప్రభాత వార్త : పరిసర ప్రాంతాలు పచ్చతనంతోపాటు పరిశుభ్రంగా ఉంటే అందరికీ ఆరోగ్యం లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం పై ప్రతి ఒక్కరికి అవగాహన రావాల్సిన అవసరం ఉందని అప్పుడే రోగాల బారిన పడకుండా ఉండేందుకు అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. పారిశుద్ధ కార్మికులు గ్రామాలలో ఎంతగానో పాటుపడుతున్నారని వారికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు 29 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలను గిఫర్డ్ మెమోరియల్ ట్రస్ట్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులువై ప్రవీణ్ కుమార్, చాట్రాయి వైద్యాధికారి పి శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మురళీమోహన్ ఈ ఓ ఆర్ డి మురళీకృష్ణ, నాగరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెర ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

పెనుమంట్ర, అక్టోబర్–02, ప్రభాతవార్త: మాజీ మంత్రి, ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు పలువురు అతిథులతో కలిసి మంగళవారం ఆచంట నియోజకవర్గం లో రూ.7 కోట్ల 52 లక్షల 85 వేలుతో, అభివృద్ధి మరియు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నారు. మొదట ఆలమూరు గ్రామం హెల్త్ క్లినిక్ (ఎన్సిసిసి) ప్రారంభోత్సవం చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:00 గంటలకు కొయ్యేటి పాడు హెల్త్ క్లినిక్ సెంటర్, సిసి రహదారులు , రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం 10:30 గం.లకు సత్యవరం సచివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 10:45 గంటలకు నెగ్గిపూడి గ్రామం రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం చేస్తారు. 11:00 గంటలకు వెలగలేరు గ్రామంలో (డ్రైన్ %డ% రోడ్స్ .జెడ్ పిజిజిఎంపి) నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 11:15 కు మార్టేరు గ్రామం కోడేరు రోడ్డులో గల బస్సు షెల్టర్ మరియు పాలకొల్లు రోడ్డు లో గల బస్సు షెల్టర్ ప్రారంభోత్సవం చేస్తారు. 11:30 ఆచంట గ్రామ సచివాలయం, పంచాయతీ బిల్డింగ్, ఇంటి గ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ ప్రారంభోత్సవం చేస్తారు. 11:45 గం లకు పోడూరు మండలం తూర్పు పాలెం గ్రామం బిసి కమ్యూనిటీ హాల్. (జిల్లా పరిషత్తు నిధులు) శంకుస్థాపన చేస్తారు. గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం రైతు భరోసా కేంద్ర



ప్రారంభోత్సవం హెల్త్ క్లినిక్ సెంటర్ లను ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఈ ప్రారంభోత్సవ ముఖ్య అతిథులుగా మిథున్ రెడ్డి రాజంపేట ఎంపీ పార్లమెంట్ (ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్), పిల్లి సుభాష్ చంద్రబోస్ (రాజ్యసభ సభ్యులు), కొయ్యే మోషేన్ రాజు (ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్) గంటా పద్మశ్రీ (ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్) కుడిపూడి సూర్యనారాయణ (ఎమ్మెల్సీ), వంకా రవీంద్రనాథ్ (ఎమ్మెల్సీ), గుబ్బల తమ్మయ్య (రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్), శ్రీమతి మేడపాటి షర్మిల రెడ్డి (ఆచంట నియోజకవర్గ పరిశీలికరాలు రాజమండ్రి రూడా చైర్ పర్సన్ పాల్గొంటారు. ఇది ఇలా ఉంటే సోమవారం మధ్యాహ్నం మార్టేరు సెంటర్లో రేపు ప్రారంభం అయ్యే బస్టాండ్ ను ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఏర్పాట్లు దగ్గర నుండి పరిశీలించారు. ఈ కార్యక్రమాలకు అధికారులు వైకాపా శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## చంద్రబాబుకు మద్దతుగా కుందుల కొవ్వొత్తుల ర్యాలీ



నిడదవోలు అక్టోబర్ 2 (ప్రభాతవార్త) :అక్రమంగా అరెస్టు చేసిన తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను వెంటనే విడుదల చేయాలని సైకో జగన్ పోవాలని సైకిల్ రావాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కుందుల సత్యనారాయణ గాంధీ జయంతి సందర్భంగా నిడదవోలులో నిరసన దీక్ష నిర్వహించి అనంతరం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావాలని రాజకీయ కక్షతో కేసులు పెట్టి చంద్రబాబును అరెస్టు చేశారని విమర్శించారు .స్వచ్ఛమైన నాయకుడిగా తమ నాయకుడు నిరూపించుకొని బయటకు వస్తారని రానున్న ఎన్నికలలో ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలు దీనికి నిదర్శనమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపూడి సబ్ జైలులో గాంధీ జయంతి వేడుకలు.

చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 2 : సబ్.జైలు, ఖైదీల సంక్షేమ దినోత్సవం మరియు గాంధీ జయంతి సందర్భంగా జడ్జి మధు బాబు ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి చింతలపూడి వారు చింతలపూడి సబ్ జైలు ను సందర్శించి వారి కేసుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు గాంధీ జయంతి గాంధీ ఆయుధం అహింస అని, దాని నీ అనుసరించి ప్రతి ఒక్కరూ హింస మార్గాన్ని విడనాడాలని, ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని కష్టపడే తత్వం అలవాటు చేసుకుని జీవించాలని ముద్దాయిలకు తెలిపారు, ముద్దాయిలకు అందుచూన్న ఆహార, వసతి సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో న్యాయవాదులు కాకర్ల




మాణిక్యాల రావు, బుల్ల ఏసు పాదం, సుందర రావు, మీసాల రమేష్, సోషల్ వర్కర్ ఎండీ అక్బర్ అలీ, జైలు సూపరింటెండెంట్ గోలి వెంకటేశ్వర రావు, హేడ్ వార్డర్ సాంబశివ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులను తాసిల్దార్ కృష్ణజ్యోతి సన్మానం

చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ ర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సుమారు100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను సన్మానించవలసిందిగా భారత ఎన్నికల సంఘం వారు ఇచ్చిన ఆదేశాల మేరకు చింతలపూడి తాసిల్దార్ కార్యాలయం లో 80 సంవత్సరాలు దాటిన పలువురు వృద్ధులను తాసిల్దార్ కృష్ణ జ్యోతి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

జీలుగుమిల్లి, అక్టోబర్-02, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతా-హీ సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎంపీపీ కోర్స పోచమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యురాలు డా. గాయత్రి మాట్లాడుతూ మండలంలోని 32 మంది పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరిరక్షణ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. వారి రక్త నమూనాలను సేకరించి ఆయుష్ హాస్పటల్ కు పంపించినట్లు ఆమె తెలిపారు. ప్రజలందరూ తమ ఇంటి వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ హాస్పిటల్ జనరల్ సర్జన్ డాక్టర్ తానీష్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,



ఈవోపీఆర్డి నవీన్, సి హెచ్ ఓ శ్రీనివాసరాజు, పంచాయతీ కార్యదర్శులు అశోక్, దేవ ప్రియుడు, సుబ్రహ్మణ్యం సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా టిడిపి శ్రేణులు దీక్ష

జీలుగుమిల్లి, అక్టోబర్-02, ప్రభాతవార్త: జీలుగుమిల్లి మండలం పిరాజవరం గ్రామంలో సోమవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు సోమవారం నిరాహార దీక్ష చేపట్టాయి. ఈ దీక్షకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు ముడియం శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయని అన్నారు. తెల్లని కాగితం లాగా చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. కుటిల రాజకీయం చేసి లోపలికి పంపించినంత మాత్రాన చంద్రబాబును ఎవరు ఏమీ చేయలేరని అన్నారు. సైకోరాజ్యం పోవాలి సైకిల్ రాజ్యం రావాలి అని నినాదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సుంకవల్లి సాయికృష్ణ, పీ నర్సాపురం మండల టిడిపి అధ్యక్షులు నాయుడు



రామకృష్ణ గౌడ్, జయవరపు శ్రీరామమూర్తి, ఏలూరు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు బాసిన రాజబాబు, ఎంపీటీసీ నాలి శ్రీను, రాజవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు దొంగ మురళి, మండల తెలుగు రైతు అధ్యక్షులు వెలగల అజయ్, సెక్రటరీ వల్లి, నాయకులు జాస్తి సత్యనారాయణ, గూడపాటి పుల్లయ్య, అచ్యుతరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుదైన రికార్డులతో సువర్ణాక్షరాలతో చరిత్రలో నిలిచిన హేలాపూరి

### -ఒకే సమయంలో 25000 మందితో మెగా సెల్ఫీ క్యాంపు విజయవంతం

**ప్రభాతవార్త ఏలూరు** : ఒకే సమయంలో ఒకే చోట వేలాది మందితో ఏర్పాటు చేసిన మెగా సెల్ఫీ క్యాంపు విజయవంతమై అరుదైన రికార్డులను సొంతం చేసుకొని హేలాపురి పేరును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించారు. ఇందుకోసం ఏలూరు నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికారులు చేసిన కృషికి ఫలితం దక్కింది. గతంలో ఉన్న మెగా సెల్ఫీ క్యాంపు 3972 మందితో ఉన్న రికార్డులను బద్దలు కొట్టి 25 చాలా మందితో మెగా సెల్ఫీ క్యాంప్ నిర్వహించి ఆరుదైన రికార్డులను ఏలూరు నగరపాల సంస్థ కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. దీంతో ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఇండియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను ఏలూరు నగరపాలక సంస్థ సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతే సేవగా అవగాహన కల్పించే మెగా క్యాంప్ ను అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక అల్లూరి సీతారామ రాజు స్టేడియంలో నిర్వహించారు. మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఒక గంట పాటు ఈ కార్యక్రమం జరిగింది. ఇప్పటి వరకు 3972 మందితో ఉన్న సెల్ఫీ రికార్డును ఏలూరు నగరపాలక సంస్థ 25 వేల మందితో స్వచ్ఛత అనే మంచి సత్సంకల్పంతో దాటి వెళ్లిందన్నారు. ఈ మూడు రికార్డ్స్ సొంతం చేసుకోవడం ద్వారా త్యాగమూర్తి మహాత్మా గాంధీజీకి ఏలూరు నగర ప్రజలు ఇచ్చే ఘన నివాళిగా నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అభివర్ణించారు. మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది చేసిన కృషిని మేయర్ నూర్జహాన్ పెదబాబు అభినందించారు. స్వచ్ఛతే సేవ స్ఫూర్తితో మహాత్మా గాంధీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని



అక్టోబర్ 2వ తారీఖున పరిశుభ్రత పట్ల నిబద్ధతను తెలియజేస్తూ, ఏలూరు నగరపాలక సంస్థ నిర్వహించిన సెల్ఫీ క్యాంప్ ను విజయవంతం చేసిన పాలకవర్గానికి, ప్రోత్సహించిన మాజీ ఉపముఖ్యమంత్రి, శాసన సభ్యులు ఆళ్ళ నానికి, కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ప్రసన్న వెంకటేష్ కి, హాజరైన మహిళా సంఘాల సభ్యులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, సచివాలయం సిబ్బందికి, ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కమిషనర్ వెంకటకృష్ణ చెప్పారు. స్థానిక ఏఎస్ఆర్ స్టేడియం లోపలే 15,000 మంది ఒకే చోట ఒకే సమయంలో హాజరై సెల్ఫీ క్యాంపును విజయవంతం చేసినట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న మెగా సెల్ఫీ క్యాంపును అధిగమించి 25,000 మందితో సెల్ఫీ క్యాంపు నిర్వహించి సరికొత్త అధ్యాయాన్ని సృష్టించటం జరిగిందన్నారు. ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సాధించి సర్టిఫికేట్, మెడల్స్ నగర పాలక సంస్థ తరపున మేయర్ నూర్జహాన్ అందుకోవడం ఏలూరు నగర ప్రజలకు గర్వకారణం అన్నారు. సరికొత్త చరిత్ర సృష్టించి ఏలూరు నగరపాలక సంస్థ పేరును చరిత్రలో శాశ్వతం చేసిన ప్రతి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.

## మానవత్వం మంట కలిసిపోయింది - భక్తి ముసుగులో ఏరులై పారిన మద్యం

### - నిమజ్జన ఊరేగింపే కానిస్టేబుల్‌ని బలి తీసుకుంది

ఆగిరిపల్లి / చాట్రాయి, అక్టోబర్ 2, ప్రభాతవార్త : మానవత్వం మంట కలిసి పోయింది అనటానికి ఆగిరిపల్లి లో జరిగిన సంఘటన నిజం చేస్తోంది. మద్యం సేవించి మంచి చెడు తెలియకుండా ప్రవర్తించటంతో ఒక నిండు ప్రాణం బలైపోయింది. భక్తి ముసుగులో మద్యం ఏరులై పారటంతో నిబద్ధతో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రాణాన్ని బలి తీసుకున్నారు . వినాయకుడి నిమజ్జనంలో మద్యం విచ్చలవిడిగా సేవించిన వ్యక్తి ఉలాస రామకృష్ణ కానిస్టేబుల్ పై దాడి చేయటంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కానిస్టేబుల్ గంధం నరేంద్ర(35) చిన్న వయస్సులోనే మృతి చెందడంతో అతని స్వగ్రామమైన ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు లో విషాదఛాయలు నెలకొన్నాయి. నరేంద్ర మృతి చెందిన వార్త పోలిశెట్టిపాడు వాసులు అందరికి తెలియడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వృత్తిలో నిజాయితీగా పనిచేసిన నరేంద్రను ఈ విధంగా కొట్టి చంపుతారని ఊహించలేదంటూ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మృతదేహం పోలిశెట్టి పాడు గ్రామం చేరుకోగానే గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. గ్రామం పొలిమేరనుండే ఊరేగింపుతో గ్రామస్తులు పోలీసులు జోహార్ నరేంద్ర అంటూనినాదాలు చేశారు. పోలీసు లాంచనాలతో గాలిలో తుపాకులు పేల్చి మృతుడు చితికి నిప్పంటించారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి దగ్గర ఉండి కార్యక్రమాలను పర్యవేక్షించారు.



నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్, ఆగిరిపల్లి ఎస్ఐ చంటిబాబు, చాట్రాయి స్వామి, విస్సన్నపేట గంపలగూడెం ఏ కొండూరు మండలాల ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది భారీగా పాల్గొని నివాళులర్పించారు.

**మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం**
**జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి**

కానిస్టేబుల్ నరేంద్ర కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండదండలు అందిస్తూ ఆదుకుంటుందని కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 30 లక్షల రూపాయలు చెక్కును అందజేస్తున్నట్లు ఆమె వివరించారు. ఆగిరిపల్లి లో జరిగిన సంఘటన దురదృష్టకరమని ఇటువంటి సంఘటనలో పునరావృతం అవ్వకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. నరేంద్ర మృతికి కారకుడైన ఉలాస రామకృష్ణ అరెస్టు చేశామని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇందులో కారకులను ఎవర్ని విడిచి పెట్టేది లేదని స్పష్టం చేశారు.

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



కామవరపుకోట, అక్టోబర్ 2, ప్రభాతవార్త: జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తడికలపూడి బస్టాండ్ సెంటర్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి జడ్పిటిసి కడిమి రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి రమేష్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సిద్ధాంతాలకనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. కామవరపుకోట ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా గల గాంధీజీ విగ్రహానికి మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో, చౌతన సెంటర్ వద్దగల గాంధీజీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, పాత సినిమా హాల్ దగ్గర గల గాంధీజీ విగ్రహానికి సహాయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## రామారావు కుటుంబాన్ని పరామర్శించిన ధర్మరాజు



నిడమర్రు, అక్టోబరు 2, ప్రభాతవార్త : నిడమర్రు మండలం ఎనికేపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రామారావు ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కుటుంబాన్ని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. రామారావు మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ధర్మరాజు వెంట జనసేన నాయకులు వంగా రఘు, జవ్వాది నాగవెంకట బాలాజీ, ఎనికేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు వేల్పూరి నరేష్, లంకలపల్లి ధర్మాజీ, అరేడి నాగేంద్రకుమార్, జవ్వాది లక్ష్మీప్రసాద్, పుప్పాల ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వాసుబాబు



నిడమర్రు, అక్టోబరు 2, ప్రభాతవార్త : నిడమర్రు మ ండలం పెదనింద్రకొలను గ్రామంలోని గాంధీ భవన్‌లో సోమవారం జరిగిన జాతిపిత మహాత్మాగాంధీజీ జయంతి వేడుకల్లో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటాలను వివరించారు. అనంతరం పలువురిని సన్మానించారు. వైసీపీ నాయకులు, సర్వోదయ మండలి సభ్యులు, గాంధేయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



వీరవాసరం, ప్రభాతవార్త, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్ లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ చూపిన బాటలో అందరూ నడవాలని ఏ సమస్యనైనా శాంతియుతంగా అహింసా మార్గంలో పరిష్కరించుకోవాలని సర్పంచులు అన్నారు. స్వచ్ఛత లో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని వారు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద పాఠశాలల వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి అర్పించడం జరిగింది. స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు చికిలే మంగతాయారు, గెడ్డం భారతి, నాయకులు షేక్ సత్తార్ సాహెబ్, గెడ్డం భాస్కరరావు, పంచాయతీ సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



**16, 30,31 వార్డుల నందు జరిగిన సేవా మిత్ర , సాధికార మిత్ర కార్యక్రమాల్లో పాల్గొన్న....డా. నిమ్మల**
**ప్రభాతవార్త పాలకొల్లు**




## ఖైదీలు సత్ప్రవర్తనతో విడుదలై సమాజంలో

జిల్లా జడ్జి సి.పురుషోత్తమ కుమార్ మాట్లాడుతూ రిమాండ్ ఖైదీలకు సంబంధించిన కేసులను త్వరగా విచారణ చేసి విడుదలకు సత్వర పరిష్కారానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కమ్యూనికేషన్ లో జాప్యంలేకుండా రిలీజ్ ఆర్డర్లు సత్వర జారీకి చర్యలు తీసుకుంటామన్నారు. రిమాండ్ ఖైదీలకు అవసరమైన ఉచిత న్యాయ సహాయాన్ని అందించబడుతుందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా న్యాయ సహాయం అందించేందుకు ముగ్గురు న్యాయవాదులను గుర్తించి నియమించామన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి న్యాయ వ్యవస్థలో పెద్ద ఎత్తున మార్పులు రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కోవిడ్-19 అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ వాదనలు వినిపించుకొనే అవకాశం సుప్రీంకోర్టు కల్పించిందన్నారు. సమాజానికి ఉపయోగపడే రీతిలో ఖైదీల్లో పరివర్తన తీసుకువచ్చేందుకు అన్ని రకాలప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఖైదీలను బాధ్యతాయుతంగా తీర్చిదిద్దేందుకు స్కిల్ డెవలప్ మెంట్ కింద వారికి నచ్చిన వృత్తుల్లో నైపుణ్యం పొందేందుకు శిక్షణా కార్యక్రమాలు కూడా అమలు చేయబడతాయన్నారు. జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి కెవివి.బుల్లికృష్ణ మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కింద రిమాండ్ ఖైదీలకు న్యాయ సహాయాన్ని ఉచితంగా డిఎల్ ఎసి తరఫున అందించడం జరుగుతుందన్నారు. తరచుగా తాము జైలు సందర్శించి ఖైదీలకు ఉచిత న్యాయసహాయం అందించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. యూటిఆర్ సి కింద ఈ నెలలో నాలుగుసార్లు సమావేశాలు నిర్వహించామన్నారు. ఇప్పటికే రూ.25 లక్షల విలువైన ఉచిత న్యాయ సహాయం అందించామన్నారు. మహిళా బ్లాక్ లో బేకరి ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి కల్పించారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందన్నారు. అనంతరం గాంధీ జయంతి సందర్భం నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన ఖైదీలకు జడ్జి పురుషోత్తమ కుమార్, కలెక్టర్ వెంకటేష్ బహుమతులను అందజేశారు. అనంతరం నాట్యాచార్యా డి.హేమసుందర్ శిష్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ సిహెచ్‌ఆర్వి.స్వామి, జైలర్లు కె.వెంకట రెడ్డి, కె.శ్రీనివాస రావు, పలువురు న్యాయ వాదులు, డిఎల్ఎస్ఎ డిఫెన్స్ న్యాయవాదులు పివిఎన్ మునేశ్వరరావు, బి. రామ్మోహన్, టి.మధు, ఫామిలీ వెల్ఫేర్ న్యాయవాదులు కూన వెంకటేశ్వరరావు, పి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మీరా గ్రంథాలయంలో గాంధీ జయంతి

ప్రభాతవార్త నరసాపురం : : మహాత్మా గాంధీ 154 వ జయంతిని మీరా స్మారక గ్రంథాలయం సేవా విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు గ్రంథాలయ నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముచ్చర్ల త్రిమూర్తులు కవురు పెద్దిరాజు ఇరువురు మాట్లాడుతూ గాంధీజీ అహింస సిద్ధాంతంతో దేశ స్వాతంత్రం కోసం కృషి చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు అన్నారు అశేష హిమాచల ప్రారంభన ప్రాంతాల దేశ పర్యటన చేసి దేశంలో ఉన్న మనుషులందరూ సమానమే అందరూ సమాన అవకాశాలతో ప్రేమ దయ గుణాలతో మెలగాలని మనుషులకు సమానత్వాన్ని చాటిన వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు గాంధీ నేర్పిన లౌకికవాద సమానత్వ ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రజలందరూ కృషి చేయాలి అన్నారు దేశాన్ని విచ్చినం చేస్తున్న అలౌకిక మతోన్మాద విధానాలను



గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు అన్నారు గాంధీ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో ప్రభుత్వాలు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు పొన్నాడ రాము నిరుద్యోగులు ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జనసేన ఆధ్వర్యంలో గాంధీ జయంతి

అత్తిలి -అక్టోబర్ 2( ప్రభాత వార్త ):మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తణుకు పట్టణం తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. తణుకు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, తణుకు మండల ఉపాధ్యక్షురాలు తెల్లగా రెడ్డి లక్ష్మి, జిల్లా జాయింట్ సెక్రెటరీ తామవరపు చిన్న, తణుకు టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిన్న తిరుపతి శ్రీవారి ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి టి మల్లికార్జున రావు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి సోమవారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి టి మల్లికార్జునరావు ఆలయానికి సందర్శించారు.ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికాగా ప్రదక్షిణలు అనంతరం స్వామి వారిని పద్మావతి ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో పండితులు వేద ఆశీర్వచనం పలికాగా దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు స్వామివారి శేష వస్త్రాన్ని స్వామివారి జ్ఞాపికను ప్రసాదాలను అందించారు. ఈ క్రమంలో స్థానిక ఎస్సై పి సుధీర్ సిబ్బంది ఆలయ ఏ ఈ ఓ రాయపాటి లక్ష్మణస్వామి మెట్ట పల్లి దుర్గా రావు, సూపరింటెండెంట్ జగన్ వున్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

అత్తిలి -అక్టోబర్ 2( ప్రభాత వార్త ):అత్తిలి మండలంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .అత్తిలి గాంధీ బజార్ లో గల గాంధీ విగ్రహానికి గుమాస్తాల యూనియన్ సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఎంపీపీ మక్కా సూర్యారావు, ఎంపీడీఓ,ఎంపిడిఓ ఎండి అమీలు జామా , మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శి లు,సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తపాలా కార్యాలయం వద్ద అత్తిలి తపాలా కార్యాలయం వద్ద గాంధీ జయంతి సందర్భంగా పోస్ట్ మాస్టర్ సిహెచ్ .వి. సుబ్బారావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు .పోస్టల్ సిబ్బంది తో పాటు గంధం శేషేవేంద్రరావు , కె.వి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో......**

లయన్స్ క్లబ్ వద్ద గాంధీ జయంతి సందర్భంగా సన్నిది సూర్యనారాయణ గుప్తా , పెంటపాటి సోమసుందర్ గాంధీ బజర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి కి పూల మాలలు వేసి



నివాళులర్పించారు. వారు చేసిన దేశ సేవను కొనియాడారు

**.బల్లిపాడు లో .......**

బల్లిపాడు మదన గోపాలస్వామి వారి దేవస్థాన అనుబంధ గ్రంథాలయ చదువరుల సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుక జరిగింది. ఈ కార్యక్రమం లో యమ్. పి. పి. మక్కా సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆకుల పండుస్వామి, దేవస్థానం చైర్మన్ తోట వెంకటేశ్వరావు, సొసైటీ అధ్యక్షులు గుబ్బల అంజనేయులు,చదువురుల సంఘం అధ్యక్షులు తిరుపతి శ్రీనివాస్, సెక్రెటరీ యర్రంశెట్టి శివన్నారాయణ, దనుమూరి తాతాజి, తలారి శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదన గోపాల్ మోడల్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

## కోఆప్షన్ నెంబర్ షేక్ ఇస్మాయిల్ మృతి తీరని లోటు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి మండలం ప్రభాత వార్త : పెరవలి మండలం నడుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి హార్ట్ ఎటాక్ తో మండల పరిషత్ వైఎస్ఆర్సిపి మైనార్టీ కోఆప్షన్ సభ్యులు శ్రీ షేక్ ఇస్మాయిల్ స్వర్గస్తులయ్యారు. ఇస్మాయిల్ పార్దేహానికి నిడదవోలు నియోజకవర్గం శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఇస్మాయిల్ ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ ysrcp పరిశీలకులు, నియోజకవర్గం మైనార్టీ వింగ్ సభ్యులు, మండలం ఎంపీపీ, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ ప్రెసిడెంట్, నిడదవోలు మండలం ఇంచార్జ్,మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## గాంధీ మార్గంలోనే నడుస్తాం అజ్జరం సర్పంచ్ సుధా భూషణం

పెరవలి మండలం ప్రభాత వార్త : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ రెండో తేదీ సోమవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అజ్జరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు ఈ సభలో పంచాయతీ కార్మికులను పారిశుధ్య కార్మికులను గ్రామ సర్పంచ్ సుధాభూషణం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాభూషణం మాట్లాడుతూ 'గాంధీ మాటలే ఆదర్శంగా గ్రామ ప్రజలందరి సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్నాం అన్నారు గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేశాం. ముమ్ముందు కూడా ఆయన చూపిన మార్గంలోనే నడుస్తాం' అని అజ్జరం సర్పంచ్ సుధా భూషణం అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కే సురేష్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రావు వీఆర్వో సుబ్బారావు వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఒకే వర్ణంలో ఒకింత అందం..



అందం కోసం ఇండోర్ మొక్కలపైనే కాదు.. వాటిని ఉంచే తొట్టెలపైనా దృష్టిపెట్టాలంటున్నారు నిపుణులు. ఇవన్నీ ఒకే వర్ణంలో ఉంటే ఒకింత అందం పెరుగుతుంది అంటున్నారు.

**పింగాణీలో...** తొట్టెలనిప్పుడు పలు రకాల పదార్థాలతో సృజనాత్మకంగా తయారు చేస్తున్నారు. గదికి తగ్గట్టుగా వాటిని ఎంచుకుంటే ఇంటి అందాన్ని మరింత పెంచుకోవచ్చు. అయితే ఆకారం ఏదైనా భిన్న పరిణామాల్లో ఉన్న రెండు మూడింటిని ఒకే వర్ణంలో ఉన్నవి తెచ్చుకోండి. ఇంటి కళే మారిపోతుంది. పాత జాడీలు ఇంట్లో వృథాగా పడి ఉన్నాయా? వాటినీ బయటికి తీసి మొక్కలతోపాటు పూల కొమ్మలను ఉంచి డైనింగ్ లేదా రీడింగ్ టేబుల్‌పై సర్దితే చాలు. అలనాటి సంప్రదాయానికి కొత్త అందాన్ని అద్దినట్లు అనిపిస్తుంది.

**లోహాలతో...** ఇత్తడి, రాగి, కంచు వంటి లోహాల తొట్టెలు చూడముచ్చటగా ఉంటాయి కదూ! మట్టి తొట్టెతో సహా మొక్కను ఈ లోహ కుండీల్లో సర్దితే సరి. బాల్కనీ కిటికీ వద్ద, ముందు గది సోఫా పక్కగా వీటిని ఉంచితే గదికి కొత్త రూపు ఇచ్చినట్లు అవుతుంది. కొత్తవే కొనక్కర్లేదు. ఇంట్లో వృథాగా పడిఉన్న అలనాటి సంప్రదాయ పాత్రలనూ ఇలా కుండీలా మార్చేయొచ్చు.

**గాజులో..** పగులుతాయేమో అని భయపడతాం కానీ.. గాజు కుండీలూ ఇంటి అందాన్ని పెంచుతాయి. పైగా ఇప్పుడు సెల్ఫ్ వాటరింగ్‌ని ట్రెండ్ కూడా. వీటిలో ఇండోర్



మొక్కలను పెంచి ముందుగది లేదా భోజనబల్లపై అమర్చి చూడండి. లోపల నుంచి మట్టి కుండీలు పైకి పాదర్శకంగా కనిపించినా అదీ అందమే. వీటన్నింటినీ సైజులవారీగా వరసగా ఒకేచోట సర్దితే చాలు. ❑

**చెలి చిట్కా**

ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.



# కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడుస్తూ..

**సాయం చేయడానికి డబ్బులుంటే సరిపోదు.. స్పందించే గుణమూ ఉండాలని నిరూపిస్తున్నారు గోవిందు థెరిస్సా. వయసు ఏడు పదులు దాటినా.. కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడానికి వయోభారాన్ని సైతం లెక్క చేయకుండా శ్రమిస్తున్నారు. స్ఫూర్తిదాయకమైన ఆవిడ ప్రయాణమిది..**



మనిషికి మరణం ఉంటుంది కానీ మానవత్వానికి కాదన్న మదర్ థెరిస్సా మాటలే తనకి స్ఫూర్తి అని చెబుతారు గోవిందు థెరిస్సా. ఆమెది యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ధర్మారం. ఉద్యోగ విరమణ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నా.. సేవా కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఎక్కువగా ఊళ్లోనే గడుపుతుంటారు. ఈ క్రమంలోనే ఆ గ్రామంతో పాటు చుట్టుపక్కల పల్లెల్లోని నిరుపేదల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తుంటారు. చిన్నప్పటి నుంచీ కూడా ఎదుటివారికి కష్టమొస్తే చలించిపోయే తత్వం నాది. అందుకే ఎవరికి ఏ అవసర ముందన్నా వెంటనే అక్కడికి వెళ్లిపోయే దాన్ని. కుటుంబం, పిల్లలు, వృత్తి బాధ్యతల్లో ఏళ్ల సమయం గడిచిపోయింది. ఖాజీపేట సికింద్రాబాద్‌లోని బాలికల పాఠశాలల్లో పనిచేశా. మా ఇద్దరమ్మాయిలూ విదేశాల్లో స్థిరపడ్డారు. మావారు రామూర్తి ఇరవై ఏళ్ల క్రితం మరణించారు. ఆ బాధనూ, ఒంటరితనాన్నీ మర్చిపోవడానికి హైదరాబాద్‌లోని దేశ జనసేనా మండలిలో కొన్నాళ్ళు పనిచేశా. అప్పుడే. నాకొచ్చే జీతాన్నీ, సమయాన్నీ సేవకోసమే అంకితం చేయానలుకున్నా' అంటారామె..



**ఉపకార వేతనాలు ఇస్తూ..** ప్రభుత్వ బడులకు వచ్చేది ఎక్కువగా పేద పిల్లలే. వీరిలో కొందరు కనీస ఖర్చులకూ డబ్బులేక మధ్యలోనే చదువుకి స్వస్తి చెబుతుండటం చూసి బాధనిపించేది. అందుకే, ప్రతిభావంతులైన పేద విద్యార్థినులను గుర్తించి ఉపకార వేతనాలు అందించడం మొదటుపెట్టా అంటారు థెరిస్సా. ఇలా ఇప్పటివరకూ సుమారు 200 మందికిపైగా విద్యార్థులకు చేయూతనిచ్చారు. ఇందుకోసం ఏటా మూడు లక్షల రూపాయలకు పైగా వెచ్చిస్తున్నారు. అలాగే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాల్లోని మహిళలకు నైపుణ్యాల శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేస్తున్నారు. నిలువ నీడలేక అష్టకష్టాలు పడుతున్న 113 కుటుంబాల ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ అందించి సాయపడ్డారు.

**వారందరి సాయంతో..** సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన రాగానే నా జీతం. తర్వాత పింఛను డబ్బుల్నీ ఇందుకోసమే ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నా. నా ఆలోచనను పిల్లలకు చెబితే సంతోషించారు. తామూ కొంత సాయం చేస్తామని ముందుకొచ్చారు. నా స్నేహితులు జూలియన్, శాంతిరెడ్డితో పాటు ఇరుగుపొరుగువారూ, బంధువులు అంతా తలా ఓ చేయి వేస్తుంటారు. అని చెబుతారు థెరిస్సా. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలోకి ఆహ్వానించడమే కాదు.. ఈమెను జిల్లా డైరెక్టర్‌గానూ ఎంపిక చేశారు.

**నేత్ర పరీక్షలు...** పేదరికంతో అనారోగ్యాల్ని సైతం పట్టించుకోని వారెందరో పల్లెల్లో కనిపిస్తుంటారు. అలా ఓ ఇద్దరు మహిళలు అవసరమైన డబ్బులు లేవని అత్యవసరం శస్త్రచికిత్సలకు దూరంగా ఉండటం గమనించా. అందుకే కామినేని ఆసుపత్రుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించా. మోత్కూరు, అడ్డగూడురు మండలాల్లోని సుమారు 30కి పైగా గ్రామాల్లో ఉచిత కంటి శస్త్ర చికిత్సల శిబిరాలు నిర్వహించి 500 మందికి కంటి ఆపరేషన్లు చేయించా. 2 వేల మందికిపైగా కంటి అద్దాలు అందించా. అంటారామె. ధర్మారం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికిరూ.3.50 లక్షలు వెచ్చించి జోరు, మోటార్‌పైపు లైను ఏర్పాటు చేయించారు. ❑

# రుచికి, ఆరోగ్యానికి మేలు..



**దోసకాయ పప్పు. దోసకాయ పచ్చడి, వింటేనే నోరూరుతుంది. అల్లం దట్టించి కూర చేసినా, ఇతర కూరగాయలతో కలిపి వండినా వహ్వా అనిపిస్తుంది. ఏడాది పొడవునా దొరికే దోస రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. ఇదెంత మేలు చేస్తుందో చూద్దాం..**


❖ దోసలో విటమిన్లు, ప్రొటీన్లు, పీచరు, మాంగనీస్, ఐరన్ క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియంలు ఉన్నందున మంచి పోషకాహారం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.

❖ ఇందులో క్యాల్షియం, విటమిన్-కె అధికంగా ఉన్నందున ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. అధిరశాతం నీరు ఉంటుంది. కనుక డీహైడ్రేషన్ సమస్య రాదు.

❖ యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లెవనాయిడ్స్ యాంటీక్యాన్సర్ గుణాలు ఉన్నందున క్యాన్సర్‌తో సహా అనేక రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మం మీద చేరిన మలినాలు, మృతకణాలు నశించి మెరుపు వస్తుంది.

❖ రక్తపోటును, బ్లడ్‌సుగర్‌ను నివారిస్తుంది. టాక్సిన్స్‌ను నివారిస్తుంది. పీచు పదార్థం అధి కంగా ఉన్నందున శరీరంలో చేరిన వ్యర్థాలు తొలగుతాయి. కళ్లకు చలవ చేస్తుంది. ❑

# వీకెండ్‌లో స్కిన్ కేర్ ముఖ్యం



**ట్యాన్ తగ్గాలంటే..**

❖ స్పూను కాఫీ పొడిలో స్పూను తేనె, స్పూను బంగాళదుంప రసం, స్పూను గంధం పొడివేసి చక్కగా కలిపితే డీ ట్యాన్ ప్యాక్ రెడీ. ఈ ప్యాక్‌ను ముఖం, చేతులు, మెడపైన పూతలా వేసి పది హేను నిమిషాలు అరనివ్వాలి. తరువాత తడి బట్టతో తుడిచేసి, నీటితో కడిగేయాలి.

❖వారానికి రెండు-మూడుసార్లు ఈ ప్యాక్ వేసుకుంటే నలుపుపోయి, చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. ప్యాక్ వేసుకునే సమయం లేనప్పుడు..టొమాటో రసాన్ని ముఖానికి రాసుకుంటే ట్యాన్ తగ్గుతుంది.

❖ నిమ్మరసంలో బంగాళదుంప రసం కలిపి ముఖానికి పెట్టుకున్నా ట్యాన్ పోతుంది.

❖ ఈ ప్యాక్‌లు వేసుకున్నప్పటికీ రాత్రి పడుకునేముందు చేతులు, కాళ్లకు నైట్‌క్రీమ్ రాసుకుంటే ట్యాన్ తొలగి చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.

**హెయిర్ కేర్ ...**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో కొద్దిగా నీళ్ల కలిపి, తలస్నానం చేసిన జుట్టుకు కుదళ్ల నుంచి చివర్ల వరకు పట్టాంచాలి. ఇలా చేయడం వల్ల తలస్నానం చేసిన తరువాత కూడా జుట్టుకు పట్టి ఉండే జిడ్డు వదులుతుంది. వారానికి ఒకసారి ఇలా చేయాలి. ❖ఉసిరి పొడిలో నిమ్మరసం వేసి పేస్టులా కలపాలి. ఈ పేస్టుని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి క్యాప్ పెట్టుకోవాలి. గంట తరువాత మైల్డ్ షాంపూతో తల స్నానం చేయాలి.

❖. ఈ ప్యాక్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉండి కురులను దృఢంగా మారుస్తుంది. జుట్టురాలడం కూడా తగ్గుతుంది. త్వరగా తెల్లబడదు. ❑



# అరటి కాయ పెరుగు పచ్చడి

**కావలసిన పదార్థాలు :** అరటికాయలు - మూడు, పెరుగు-ఒకటిన్నర కప్పు, చింతపండు- కొద్దిగ, పచ్చిమిర్చి-పది, కరివేపాకు-రెండు రెబ్బలు, ఉప్పు, నూనె-తగినంత, పోపుగింజలు - ఓ స్పూను

**తయారు చేసే విధానం :** ఒక్కో అరటికాయని మూడు ముక్క లుగా కోసం ఉడికించాలి. ఓ పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చ, పోపుగింజలు, చింతపండు వేయించి గ్రైండ్ చేసి పెరుగులో కలపాలి. ఆ తర్వా ఉప్పు జతచేయాలి. అరటికాయ ముక్కల తొక్కతీసి పెరుగులో వేసి గరిటతో బాగా కలపాలి. దీనికి జీలకర్ర, కరివేపాకు పోపు పెడితే అరటికాయ పెరుగుపచ్చడి సిద్ధం. ❑

# ఫ్రిజ్‌లో ప్రతీది పెట్టేస్తున్నారా !



రిఫ్రిజిరేటర్‌లో ప్రతిదీ.. తోసేయకండి. సీజన్‌తో పనిలేకుండా అన్ని రకాల ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో పెట్టేస్తుంటారు కొందరు. అయితే అన్నింటిని రిఫ్రిజిరేటర్‌లో పెట్టాల్సిన అవసరం లేదని చెబుతున్నారు నిపుణులు. ఐదురకాల ఆహారాలను రిఫ్రిజిరేటర్లో పెట్టాల్సిన అవసరం అసలు లేదు. అవేంటో చూండి.

**ఫ్రిజ్‌లో పెట్టకూడని పదార్థాలు...**



▸ టొమాటోలను ఫ్రిడ్జ్‌లోపెట్టడం వల్ల వాటిలోని సహజసిద్ధమైన రుచిపోతుంది. వాటిని బయట ఉంచితేనే తాజాగా రుచిగా ఉంటాయి.

▸ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. ▸ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. అరటి పండ్లు త్వరగా పండిపోతాయని రిఫ్రిజిరేటర్‌లో పెడుతుంటారు. ఇది మంచిదికాదు. అరటిపంట్లను గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితేనే మంచిది.



▸ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజి రేటర్‌లో పెట్టాల్సిన అవసరంలేదు. మీరు తులసి లేదా రోజ్మేరీని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే, అవి త్వరగా ఎండిపోతాయి. మీరు ఈ మూలికలను ఒక చిన్న గ్లాసులో కొద్దిగా గది ఉష్ణోగ్రత నీటిలో ఉంచవచ్చు. లేదా వంటగదిలో స్యూకాంతి నుంచి దూరంగా ఉంచవచ్చు.



▸ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. కాఫీను, కాఫీ పొడర్‌ను ఫ్రిజ్‌లో ఉంచకూడదు. ఒకవేళ ఉంచితే.. అది దాని చుట్టూ ఉన్న ఆహార పదార్థాల రుచిని తీసేసుకుంటుంది.

▸ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. పుచ్చకాయలను కట్ చేయకుంటే వాటిని బయటే ఉంచాలంటున్నారు నిపుణులు, వాటిని ముక్కలు చేసిన తర్వాతనే ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చని తెలిపారు. ▸ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. . బ్రెడ్ స్లైసులను రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే త్వరగా పాడైపోతాయి.



▸. పీచ్, ప్లమ్, బ్లాక్‌బెర్రీ, ఆవకాడోలు రిఫ్రిజిరేటర్‌లోకంటే బయటే ఉంచాలి. ❑

# దైవం మానుషరూపం



అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన భగవంతుడి బిడ్డలుగా, మానవ జన్మ ఉంటుంది. పశుపక్షా కాయలకూ. వృక్ష జాలాని కీ లేనిమాట, మనుషులకు దైవం ఇచ్చాడు. అలాగే జ్ఞానసంపదతో మసలుకుంటూ, మంచీచెడుల వివక్షలను గ్రహించే శక్తి కూడా మానవులకే సాధ్యం. పుట్టుక అనేది కర్మాను సారంగా సంభవిస్తుంది కనుక నరులుగా, జన్మించిన వారందరు ఒకేలా ఉండరు.

కులమతాలు, భోగ భాగ్యాలు, సిరిసం పదలు, ధనికపేద వర్గాలు, మనుషులు సృష్టించుకున్న మార్గా లేకాని భగవంతుడికి అందరూ సమానులే. ఎవరూ కావాలని, ఫలానా చోట, గొప్పవారిగా, అగ్రకులాలలో అందరి కంటే వచ్చేవి కావు. పూర్వజన్మ ఫలాలుగానే అవి లభిస్తాయి. అంగ వైకల్యం మానసిక దౌర్భల్యాలు, పేద రికం మానవులకు శాపాలుగా కాకుండా. సాటి మనుషుల కరుణదయ, సహాయసహకారాలు, మంచి గుణాలతో, వాటిని కనునురుగు కావించాలంటే, మనుషులతో మానవత్వం ఉంటేనే, దైవత్వం వారిలో చోటు చేసుకుని, మనిషే గోచరిస్తాడు. అన్ని జన్మలలో మానవజన్మ ఉత్తమం కనుక, తోటివారిని కూడా తమలాగే అనుకుని ఆదరాభిమానాలు, ప్రేమవంటి భావాలతో, సేవానిరతితో, మానవ జీవితం పునీతం కాగలదు. తానే అన్నిటా అధిపతిని అనుకుని, పక్కవారి పట్ల నిరాదరణ నిర్లక్ష్య ధోరణులతో, అహం కార స్వభావులైనవారికి దైవకృప లభించదు. వారెన్ని పూజలు చేసినా వ్యర్థమే. నరులను, పరాయిలుగా దూరంగా మసలే వారికి, పరమాత్ముడు కూడా దూరమే. దురదృష్టవ శాత్తు కలికాలంలో పరిస్థి తులన్నీ తారుమారయి మానవ మనుగడ అస్తవ్యస్తమై, మనుషుల మధ్య అగాధాలు పెరిగి కుటుంబ సౌఖ్యాల, సంఘ జీవనాలు స్వార్థంతో నిండిపోయి, ఒకరికి ఒకరు అకారణ వైరాలతో సంబంధ బాంధ్వ్యాలను విడనాడి, నిస్సార మైన నిత్యజీవితాలతో కాలం వెళ్ల దీస్తున్నారు. ఈ పరిణామాలు పరమాత్మకు రుచించవు. తన సంతానంగా, సుఖసంతోషాలతో సమిష్టిగా సమాజంలో వర్ధిల్లాలనుకునే భగవంతుడికి, ఈ విచ్ఛిన్న, విభిన్న, భయకర, మానవుల ధోరణులు, వారి నాశనాన్ని వారే కొనితెచ్చుకునే వారిలా కనిపిస్తారు. అందుకే అందరూ దుష్ట స్వభావాలకు స్వస్తి చెప్పి పరోపకారం ఇదం శరీరం అనుకుంటూ, స్వంత లాభాలు కొంతైనా మానుకుంటే, ప్రతీ మనిషీ దేవుడే అయి శాంతిగా ఆనందాన్ని అందుకుంటాడు. ❑

ఆధ్యాత్మికం

# చదువులో ఇబ్బంది పడుతుంటే ..

**బడి నుంచి పిల్లలు ఇంటికి రాగానే హోం వర్క్‌లు, పాఠాలు చదవడం వంటి బాధ్యతలు మొదలయ్యాయి. కొంత మంది పుస్తకం తీయమంటే ఏదో వంకతో తప్పించుకు తిరుగుతుంటారు. ఇలాంటి పిల్లల మనసులోని ఇబ్బందిని తెలుసుకొని పరిష్కరించక పోతే చదువులో వెనకబడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.**



కొంత మంది కొవిడ్ ప్రభావంతో పుస్తకాలు, పరీక్షలకు దూరమైన పిల్లలకు తిరిగి పాఠాలు చదవాలంటే కాస్తంత ఇబ్బంది ఉండటం సహజమే. అయితే వారి నిరాశక్తతను అమ్మానాన్న కనిపెట్టగలగాలి. వారిని పుస్తకాల వైపు మళ్లించే ప్రయత్నం చేయాలి. చదువుకోండి అని చెప్పి ఇంకేదో పని చేసుకోకుండా.. పిల్లలతోపాటు కూర్చోవాలి. పాఠాలను పైకి చదువుతూ, వారితో చెప్పించాలి. పెద్దవాళ్ల ఉత్సాహాన్ని చూసి చిన్నారులు పాఠ్యాంశాలపై ఆసక్తిని తెచ్చుకుంటారు. సమయానికి హోం వర్క్ పూర్తిచేస్తే చిన్న చిన్న కానుకలు అందించడం, లేదా ఓ గంట ఆటలకు అనుమతించడం వంటివన్నీ చిన్నారుల్లో చదువుకోవాలనే ఆలోచనను తెస్తాయి.

**తరగతిలో...** కొందరు పిల్లలకు తరగతిలోనే సమస్య ఉంటుంది. పాఠాలు అర్థం కాకపోవడం లేదా తోటివారి వేగంతో సమానంగా పాఠ్యాంశాలను అనుసరించ లేకపోవడం కారణాలు కావొచ్చు. పిల్లల్లో చదువుపట్ల అనాసక్తి పెరుగుతున్నప్పుడు వారి ఉపాధ్యాయులను కలిసి మాట్లాడాలి. పిల్లల ప్రవర్తన, వారు తరగతిలో ఏకాగ్రతగా ఉంటూన్నరా లేదా వంటివన్నీ తెలుసుకోవాలి. అప్పుడే సరైన కారణాన్ని కనిపెట్టి, పరిష్కారాన్ని అందించవచ్చు. చదవడం, రాయడంలో సమస్య ఉందని తెలిస్తే ఇంటివద్ద సాధన చేయించాలి. వారితోపాటు కలిసి పాఠాలు చదవడం, రాయడానికి ఆసక్తిని పెంచేలా చేయడం వంటివి పిల్లలను తిరిగి చదువువైపు అడుగులేసేలా చేస్తాయి.

**వేరే మార్గంలో...** హోంవర్క్ చేయాలంటే కొందరు చిన్నారులకు కాసేపైనా ఒకచోట కూర్చోవడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు కోపాన్ని ప్రదర్శించ కూడదు. చదువు మాన్పించేస్తా అంటూ బెదిరింపు మాటలతో బాధపెట్ట కూడదు. ముందు వారిలో ఏకాగ్రత పెరిగేలా చేయడానికి కృషి చేయాలి. తోటపని చేయించడం, కథలు చదివి వినిపించడం వంటివి అలవరచాలి. రోజూ తమతో కలిసి చిన్న చిన్న వ్యాయామాలు చేయాలంటూ తల్లిదండ్రులు పిల్లలతో వర్కవుట్లు చేయాంచాలి. ఆడుతూ పాడుతూ చేసేవ్యాయా మాలను అలవాటు చేయాలి. వారి ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలి. సరదాగా మొదలు పెట్టినా.. ఇవన్నీ వారిలో క్రమేపీ ఏకాగ్రతను పెంచుతాయి. అలా చదువుకోవడానికి ఆసక్తినీ తెచ్చుకుంటారు. ❑





ఆసియాక్రీడలు

# కొనసాగుతున్న భారత్ పతకాల వేట

## టేబుల్ టెన్నిస్‌లో ముఖర్జీ సిస్టర్స్‌కు కాంస్యం

## రోలర్ స్కేటింగ్‌లోనూ ఇండియా జట్లకు బ్రాంజ్ మెడల్

**బీజింగ్:** ఆసియా క్రీడలు 2023 పోటల్లో భారత్ పథకాల వేట కొనసాగుతుంది. చైనాలోని హాంగ్జూ వేదికగా జరుగుతన్న ఈటోర్నమెంట్‌లో ఇప్పటివరకు 13స్వర్ణాలు, 21వెండి ,21 కాంస్యలు సొంతం చేసుకుంది.

ఆదివారం ఒక్కరోజే భారత క్రీడాకారఉలు 15మెడల్స్ గెలుచుకోగా సోమవారం టేబుల్ టెన్నిల్ ఉమెన్స్ డబుల్స్ విభాగంలో భారత్‌కు బ్రాంజ్ మెడల్ లభించింది. సుతీర్థ ముఖర్జి, ఐహిక ముఖర్జీ సోమవారం నాటి మ్యాచ్‌లో గెలుపొంది.

ఆసియా క్రీడల్లో టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో భారత్‌కు తొలిపతకం అందించారు. తద్వారా ముఖర్జీ సిస్టర్స్ సరికొత్త చరిత్ర సృష్టించారు.

**రోలర్ స్కేటింగ్‌లో ..** భారత్ స్కేటింగ్ రిలే టీమ్ కాంస్య పతకం సాధించింది. ఉమెన్స్ స్పీడ్ స్పేటింగ్ 3000మీ.లో భారత ప్లేయర్లు కార్తిక జగదీశ్వరన్ , హీరాల్ సధూ, ఆరతి కస్తూరి బ్రాంచ్‌మెడల్ సొంతం చేసుకున్నారు. సమన్వయలో పానికి తావులేకుండా సమిష్టిగా రాణించి 4:34 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరుకుని పతకం ఖాయం చేసుకున్నారు. అలాగే స్కేటింగ్‌లో అబ్బాయిలు సైతం అదరగొట్టారు. మెన్స్ స్పీడ్ స్కేటింగ్ రిలే టీం ఈవెంట్‌లో కాంస్య కైవసం చేసుకున్నారు. అర్యన్‌ఎపాల్, ఆనంద్ కుమార్, సిద్ధాంత్, విక్రం కలిసి భారత్‌కు మరో పతకం అందించారు.

## సౌరాష్ట్రను దెబ్బకొట్టిన

# కావేరప్ప సౌరబ్ కుమార్



## రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు స్వల్ప ఆధిక్యం

## ఇరానీ ట్రోఫీ 2023

**న్యూఢిల్లీ:** ఇరానీ ట్రోఫీ 2023లో రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు స్వల్ప ఆధిక్యం దిశగాసాగుతుంది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌట్ కాగా..రెండో రోజు ఆట ముగిసే సమయానికి సౌరాష్ట్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. ప్రస్తుతం సౌరాష్ట్ర ..రెస్ట్ ఆఫ్ ఇండియా స్కోర్‌కు 96 పరుగులు వెనకబడింది.

**ఐదేసిన పార్థ్‌భట్ ..** ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రెస్ట్‌ఆఫ్ ఇండియా ..సాయి సుదర్శన్ (72), మయాంక్ ఆగర్వాల్ (32) హనుమ విహారి ( 33), శ్రీకర్ భరత్ (36), షమ్స్ ములానీ (32), సౌరభ్ కమార్ (39) ఓ మోస్తారు స్కోర్లతో పర్వాలేదనిపించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌటైంది.సౌరాష్ట్ర బౌలర్ పార్థ్ భట్ 5వికెట్లతో రెస్ట్ ఆఫ్ ఇండియాను దెబ్బకొట్టాడు. ధరేంద్ర జడేజా (3/,20) ,యువరాజ్ సింగ్ దోడియా (2/74)తో చేరో చేయి వేశారు.

అనంతరం తొలి ఇన్నింగ్ ప్రారంభించిన సౌరాష్ట్రను విధ్వత్ కావేరప్ప (3/28), సౌరభ్ కుమార్ (3/64) దెబ్బకొట్టారు. వీరిద్దరికీ షమ్స్ ములానీ (2/46), పుల్కిత్ నారంగ్ (1/56) తోడవ్వడంతో సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్‌లో 9వికేట్లు కోల్పోయి 212 పరుగులు చేసింది. హార్విక్ దేశాయి (0), చిరాగ్ జానీ (2), షెల్డన్ జాక్సన్ (13), జడేజా (11) విఫలం కాగా ..సమర్థ్ వ్యాప్ (29), చతేశ్వర్ పుజరా (29), ప్రేరక్ మస్కద్ (29), పార్థ్‌భట్ (20) ఓమోస్తారు స్కోర్లు చేశారు. సౌరాష్ట్ర ఇన్నింగ్స్‌లో ఆర్పిత్ వసవద (54) ఒక్కడే అర్థసెంచరీతో రాణించాడు. జడదేవ్ ఉనద్కత్ (17), దోడియా(0) క్రీజ్‌లో ఉన్నారు.




19వ ఆసియా గేమ్స్ (2022) క్రీడాకారులకు సోమవారం న్యూఢిల్లీలో నగదు బహుమతి అందజేస్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## వరల్డ్‌కప్‌లో అఫ్ఘాన్ టీం మెంటర్‌గా అజయ్ జడేజా



**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభం కానున్న వన్డే వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ టీం మెంటర్‌గా టీంఇండియా మాజీ కెప్టెన్ అజయ్ జడేజా వ్యవహరించనున్నాడు. ఈమేరకు ఆఫ్గనిస్తాన్ జట్టుజడేజాతో ఒప్పందం కుదుర్చుకుంది. 52ఏళ్ల జడేజా 1992-2000 మధ్యలో టీం ఇండియా తరపున 15టెస్టు మ్యాచ్‌లు, 196 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో అంతగా ప్రభావం చూపని ఈ గుజరాత్‌ఆల్‌రౌండర్,వన్డేల్లో అద్భుతంగా రాణించాడు. 15టెస్టుల్లో 4అర్ధసెంచరీల సాయంతో 576 పరుగులు చేసిన జడేజా ..196 వన్డేల్లో 6సెంచరీలు ,30 అర్థ సెంచరీల సాయంతో 5359 పరుగులు చేశాడు. లోయర్ అర్డర్ బ్యాటింగ్‌కు వచ్చే జడేజా ధాటిగా ఆడటంలోసిద్ధహస్తుడు. తమజమానాలో ఎంతటి బౌలింగ్‌లోనైనా ఆలవోకగా సిక్సర్లు బాదేవాడు. 1996వరల్డ్‌కప్‌లో పాక్‌తోజరిగిన క్వార్టర్ ఫైనల్‌లోజడేజా 25బంతుల్లో 45 పరుగులు చేసి, నాటిఅరివీర భయంకరుడైన ఫాస్ట్‌బౌలర్ వకార్‌యూనిస్‌కు ముచ్చెమటలు పట్టించారు.

# భారత్ చెస్ జట్ల గెలుపు

## ఇండోనేసియాపై మహిళలజట్టు, కజకిస్థాన్‌పై పురుషుల జట్టు విజయం

**బీజింగ్:** ఆసియా క్రీడల టీమ్ టెచ్ ఈవెంట్‌లో భారత పురుషుల, మహిళల జట్లు మూడో రౌండ్‌లో గెలుపొంగాయి. ఇరిగేశి అర్జున్, ప్రజ్ఞానంద, గుకేశ్, పెంటేల హరికృష్ణతో కూడిన భారత జట్టు 3-1తో కజకిస్తాన్‌ను ఓడించింది. మరోవైపు ..కోనేరు హంపి ,ద్రోణవల్లి హారిక ,వంతిక అగర్వాల్, వైశాలిలతో కూడిన భారత జట్టు 3.5-0.5తో ఇండోనేషియాపై గెలిచింది. మూడోరౌండ్‌తర్వాత భారత మహిళ జట్టు ఆరుపాయింట్లతో టాప్ ర్యాంక్‌లో ఐదుపాయింట్లతో భారత పురుషుల జట్టు రెండో ర్యాంక్‌లో ఉన్నాయి.



**భారత్ -కొరియా మ్యూచ్ డ్రా ..**

ఆసియా క్రీడల మహిళల హాకీ ఈవెంట్‌లో భారత్ జట్టు తొలిడ్రా నమోదు చేసుకుంది. దక్షిణకొరియాతో జరిగిన పూల్ ఏ మూడో లీగ్ మ్యూచ్‌ను భారత్ 1-1 గోల్‌తో డ్రా చేసుకుంది. కొరియా తరుపున చో హైజిన్ (12వ నిమిషంలో) భారత్ తరపున నవ్‌నీత్ కౌర్ (44వ నిమిషంలో (ఒక్కోగోల్ చేశారు. ప్రస్తుతం మూడు మ్యూచ్‌ల తర్వాత భారత్ ,కొరియా ఏడు పాయింట్లతో సమానంగా ఉన్నా..మెరుగైన గోల్స్ అంతరం కారణంగా భారత్ టాప్ ర్యాంకులో ,కొరియా రెండోర్యాంక్‌లో ఉంది. లీగ్ దశ తర్వాత టాప్ -2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. భారత్ తమ చివరి లీగ్ మ్యాచ్‌ను హాంకాంగ్‌తో మంగళవారం ఆడుతుంది.

## రోరల్ స్కేటింగ్‌లో మూడు బంగారు పతకాలు సాధించిన జాహ్నవి



**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం రోరల్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 35వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 1 వరకు రామ్‌నగర్‌లోని మాక్ రోరల్ స్కేటింగ్ గ్రౌండ్‌లో జరిగాయి. మాక్ రోరల్ గ్రౌండ్‌లో రింక్ ఈవెంట్స్ జరిగాయి. అద్వైత టౌన్ షిప్ లోరోడ్ ఈవెంట్స్ జరిగాయి. ఈ పోటీల్లో అనంతపురం తాడిపత్రి విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పోటీల్లో పాల్గొన్న 100 మందిలో 25 మందిస్టేట్‌కి సెలెక్ట్ అయ్యారు. 14 నుంచి 17 ఇజిఇ విభాగంలో జాహ్నవి 3 గోల్డ్ మోడల్స్ సాధించింది.. స్టేట్‌కి సెలెక్ట్ కావడంపై కోచ్‌లు నాగేంద్ర అంజి అనిల్, హేమంత్, హేమాద్రి, హర్షం వ్యక్తం చేశారు.

## బిలియనీర్ కుటుంబంలో విషాదం..

**జింబాబ్వే, అక్టోబరు 2:** జింబాబ్వేలో జరిగిన విమాన ప్రమాదం భారత్‌కు చెందిన మైనింగ్ దిగ్గజం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. నైరుతి జింబాబ్వేలోని వజ్రాల గని సమీపంలో వారి ప్రైవేట్ విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు వ్యక్తులలో ఒక భారతీయ బిలియనీర్, ఆయన కుమారుడు ఉన్నట్లు స్థానిక మీడియా నివేదికలు వెల్లడించాయి. బంగారం, బొగ్గుతో పాటు నికెల్, రాగిని వెలికితీసి శుద్ధి చేసే 'రియోజిమ్' అనే డైవర్సి ఫైడ్ మైనింగ్ కంపెనీ యజమాని హర్పాల్ రంధావా, ఆయన కొడుకుతో పాటు మరో నలుగురు మషావా, ఐహరారేలోని జ్వామహండే ప్రాంతంలో విమానం కూలిపోవడంతో మృతి చెందినట్లు జింబాబ్వేకు చెందిన ఓ వెబ్‌సైట్ వెల్లడించింది. రియోజిమ్ కంపెనీకి చెందిన 'సెస్నా 206' విమానం హరారే నుంచి మురోవా వజ్రాల గనికి వెళ్తుండగా ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. ఈ కంపెనీకి చెందిన మురోవా డైమండ్స్ గని సమీపంలోనే ఈ సింగిల్-ఇంజిన్ విమానం కూలిపోవడం విశేషం. జ్వామహండే ప్రాంతంలోని పీటర్‌ఫామ్‌లోకి దూసుకెళ్లేముందు విమానం సాంకేతిక లోపం తలెత్తినట్లుగా తెలుస్తోంది. గాల్లోనే విమానం పేలిపోయినట్లు భావిస్తున్నారు. ఈ ఘోర ప్రమాదంలో విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ ప్రాణాలు కోల్పోయారని కూడా నివేదిక పేర్కొంది. మృతుల్లో నలుగురు విదేశీయులు కాగా, మిగిలిన ఇద్దరు జింబాబ్వే దేశీయులు అని పోలీసులను ఉటంకిస్తూ ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక కథనం పేర్కొంది. మృతుల పేర్లను పోలీసులు ఇంకా విడుదల చేయలేదు.



# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, అక్టోబరు 2:** అమెరికా డాలర్ ధర పెరగడంతో బంగారం ధరలు రెండు నెలల కనిష్టానికి పడిపోయాయి. దాదాపు వారం రోజులుగా పసిడి ధరలు పడిపోతూనే ఉన్నాయి. 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.150మేర తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో రిటైల్ గోల్డ్ ధరలను గమనిస్తే, చెన్నైలో రూ.53,356, ముంబైలో రూ.53,200, ఢిల్లీలో రూ.53,350, కోల్‌కతాలో రూ.53,200,బెంగళూరులో రూ.53,200, కేరళలో 53,200 రూపాయలుగా, పుణెలో రూ.53,200, జైపూర్‌లో రూ.53,350, పాట్నాలో రూ.53,250, నాసిక్‌లో రూ.53,230, మైసూరులో రూ.53,200, గురుగావ్‌లో రూ.53,350, బళ్లారిలో రూ.53,200గా విక్రయించబడుతున్నాయి. ఇదే సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.160 మేర తగ్గింది. చెన్నైలో 58,430 రూపాయలు, ముంబైలో రూ.58,040, ఢిల్లీలో రూ.58,190, కోల్‌కతాలో రూ.58,040, బెంగళూరులోరూ.58,040, కేరళలో రూ.58,040, పుణెలో 58,040 రూపాయలు, జైపూర్‌లో రూ.58,190, పాట్నాలో రూ.58,090, నాసిక్‌లో రూ.58,070, మైసూరులో రూ.58,040, గురుగావ్‌లో రూ.58,350, బళ్లారిలో రూ.58,040గా ఉన్నాయి. ఇక విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, కడప, అనంతపురం, విశాఖపట్నం, హైదరాబాద్, నిజాంబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్‌లలో 22క్యారెట్ల బంగారం ధర రూ.53,200గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్‌ధర రూ.58,040గాఉన్నాయి. ఇక వెండి ధరలను గమనిస్తే కేజీకి రూ.500 తగ్గి ఎపి, తెలంగాణవ్యాప్తంగా రూ.75,700 వద్ద కొనసాగుతోంది.



# వాణిజ్యం

## బైజూస్ ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, అక్టోబరు 2:** దేశంలోని టెక్ ఉద్యోగులు లాక్‌డౌన్ సమయంలో భారీగా 3-4 రెట్లు వేతన పెంపులను అందుకున్నారు. ఎక్కువగా ఉద్యోగ అవకాశాలతో పాటు మూన్ లైటింగ్, ఫ్రీలాన్సింగ్ వంటి ఇతర మార్గాల్లో భారీగా ఆర్జించారు. ఆర్థిక అనిశ్చితుల కారణంగా ఫండింగ్ నిలిచిపోవడంతో స్టార్టప్‌లతో పాటు టెక్ కంపెనీలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. 2022 నుంచి ఇప్పటివరకు, దేశంలోని 95 స్టార్టప్‌లు దాదాపు 31,965 మంది ఉద్యోగులను తొలగించాయని మార్కెట్ డేటా వెల్లడించింది. ఇటీవల దేశీయ ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ సైతం సంస్థ పునర్నిర్మాణంలో భాగంగా 3-4 వేల మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తున్నట్లు వెల్లడైంది. లేఆఫ్స్ ద్వారా ఖర్చులను తగ్గించుకోవాలని, లాభాల బాటపట్టాలని అనేక స్టార్టప్ కంపెనీలు చూస్తున్నాయి. అలాగే ఫండింగ్ కొరత సమయంలో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని తమ వ్యాపారాలను దివాలా తీయకుండా తప్పించుకోవాలని, వాటిని దివాలా నుంచి కాపాడేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నాయని చెప్పడం అతిశయోక్తి అస్సలు కాదు. గత కొన్ని నెలలుగా భారతీయ స్టార్టప్ మార్కెట్లో తొలగింపుల సంఖ్య తగ్గినప్పటికీ, కొత్త ఉద్యోగాల ఆశలు కనిపించడం లేదు. 2023లో కూడా తొలగింపులు కొనసాగుతూనే ఉన్నాయి. 2023లో 49 స్టార్టప్‌లు దాదాపు 13వేల మంది ఉద్యోగులను తొలగించాయి. అనేక స్టార్టప్ కంపెనీలు ఉద్యోగుల తొలగింపులను చాలా నిశ్శబ్దంగా ఉంచుతున్నందున తొలగింపుల వాస్తవ లెక్కలు బయటకురావడంలేదు. ఈ క్రమంలో 2022-23లో అత్యధిక తొలగింపులను ఎదుర్కొంటున్న కంపెనీల జాబితాలో బైజూస్ అగ్రస్థానంలో ఉంది. మరింతకాలం ఈ తొలగింపులు కొనసాగుతాయా లేదా కొత్త ఉద్యోగుల ఆశలుచిగురిస్తాయా అనే విషయం రానున్న కాలంలో వచ్చే పెట్టుబడుల ప్రవాహంపై ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.




# అల్ట్రాటెక్ సిమెంట్ ఉత్పత్తి భేష్!

**ముంబై, అక్టోబరు 2:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికానికి సంబంధించి సిమెంట్ తయారీ సంస్థ అల్ట్రాటెక్ సిమెంట్ అమ్మకాలు 15.54 శాతం పెరిగి 2.66 కోట్ల టన్నులకు చేరుకున్నాయని వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ 2.3 కోట్ల టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేసినట్లు ఆదిత్య బిర్లా తెలిపింది. సమీక్షించిన త్రైమాసికంలో కంపెనీ దేశీయ అమ్మకాలు మాత్రమే 15.37 శాతం పెరిగి 2.56 కోట్ల టన్నులకు చేరుకున్నాయి. ఎగుమతులు 21.64 శాతం పెరిగి 11.8 లక్షల టన్నులుగా నమోదయ్యాయి. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తి కంపెనీగా ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ యేటా 13.78 కోట్ల టన్నుల గ్రే సిమెంట్ తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. సంస్థకు 23 ఇంటిగ్రేటెడ్ తయారీ యూనిట్లు, 29 గ్రైండింగ్ యూనిట్లు, ఒక క్లింకరైజేషన్ యూనిట్, ఎనిమిది బల్క్ ప్యాకేజింగ్ టెర్మినల్స్ ఉన్నాయి.




## 74 లక్షల వాట్సాప్ అకౌంట్లు బ్యాన్!

**వాషింగ్టన్, అక్టోబరు 2:** మెటా యాజమాన్యంలోని ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ భారత్‌లో ఒక్క నెలలో ఏకంగా 74 లక్షల అకౌంట్లు బ్యాన్ చేసింది. ఐటి నిబంధనలకు అనుగుణంగా ఆగస్టు నెలలో 74 లక్షల ఖాతాలను నిషేధించినట్లు వాట్సాప్ తాజాగా విడుదల చేసిన ఇండియా నెలవారీ నివేదిక పేర్కొంది. ఆగస్టు నెలలో మొత్తం 74లక్షల ఖాతాలను బ్యాన్ చేయగా వీటిలో 35 లక్షల అకౌంట్లపై యూజర్ల నుంచి ఫిర్యాదులు రాకముందే ముందస్తుగా చర్యలు తీసుకున్నారు. సంబంధిత అకౌంట్లపై యూజర్ల నుంచి అందిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యలతో పాటు ప్లాట్‌ఫామ్‌లో దుర్వినియగాన్ని అరికట్టడానికి వాట్సాప్ సొంతంగా తీసుకున్న నివారణ చర్యల వివరాలు




'యూజర్ల-సేఫ్టీ రిపోర్ట్'లో ఉన్నాయి. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 మధ్య మొత్తం 74,20,748 వాట్సాప్ ఖాతాలను బ్యాన్ చేశామని, వీటిలో 3,506,905 ఖాతాలపై యూజర్ల నుంచి ఫిర్యాదులు రాకపోయినా ముందుస్తుగా చర్యలు తీసుకున్నట్లు వాట్సాప్ తెలిపింది.వాట్సాప్ గత జూన్ నెలలోనూ 66 లక్షలకుపైగా అకౌంట్లను బ్యాన్ చేసింది. 2023 జూన్ 1 నుంచి 30వ తేదీ మధ్య మొత్తం 6,611,700 వాట్సాప్ అకౌంట్లను బ్యాన్ చేసింది. ఇందులో 2,434,200 అకౌంట్లను ఫిర్యాదులతో సంబంధం లేకుండా ముందస్తుగా నిషేధించింది.

# 'నేచురల్' గ్యాస్ ధరల తగ్గింపు

**ముంబై, అక్టోబరు 2:** సాంప్రదాయ పెట్రోడీజిల్ వినియోగం నుంచిగ్యాస్, ఎలక్ట్రిక్ ఆధారిత ఇంధన యూసేజ్‌కు మారాలని కేంద్రం భావిస్తోంది. ఇందుకు సంబంధించి పలు చర్యలు తీసుకుంటోంది. తాజాగా దేశీయంగా ఉత్పత్తి చేయబడిన హై-ప్రెజర్ హై టెంపరేచర్ నేచురల్ గ్యాస్ ధరలను తగ్గించింది. తన దేశీయ పైప్డ్ నేచురల్ గ్యాస్, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరలను తగ్గిస్తున్నట్లు మహానగర గ్యాస్ లిమిటెడ్ (ఎంజిఎల్) ప్రకటించింది. ఈ ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లో వచ్చినట్లు తెలిపింది. అయితే చమురు మంత్రిత్వ శాఖ సహజవాయు ధరలు సవరించిన వెంటనే ఎంజిఎల్ రేట్లు తగ్గించడం విశేషం. ఎంజిఎల్ సర్క్యులర్ ప్రకారం, ముంబై సహా చుట్టు పక్కల ప్రాంతాల్లో జిఎన్‌జి ధర కిలోకు రూ.3, డొమెస్టిక్ పిఎన్‌జి 2 రూపాయల చొప్పున తగ్గింది. కాగా సవరించిన సిఎన్‌జి ధరలు 76/కెజి, పిఎన్‌జి ధర 47/ఎస్‌సిఎం చొప్పున అక్టోబరు 1 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. తాజా తగ్గింపుతో ముంబైలో ప్రస్తుత పెట్రోల్ ధరలతో పోలిస్తే 50 శాతం, డీజిల్‌తోచూస్తే 20శాతం తక్కువకే సిఎన్‌జి లభిస్తోంది. వంటింట్లో వినియోగించే ఎల్‌పిజి కంటే పిఎన్‌జి చౌక ధరలో అందుబాటులో ఉన్నట్లు ఎంజిఎల్ తెలిపింది. పొదుపుకు తోడు భద్రత, విశ్వసనీయత, పర్యావరణ అనుకూలతలు మరో ప్లస్‌గా పేర్కొంది. కేంద్రం ధరల తగ్గింపును ఎంజిఎల్ స్వాగతించింది. సహజ వాయువ వినియోగాన్ని ఇది మరింత ప్రోత్సహిస్తుందని అంచనా వేసింది. త్వరలోనే ఈ తగ్గింపు ధరలు దేశం మొత్తానికి అందుబాటులోకి వస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.